




తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు

epaper.vaartha.com WWW.VAARTHA.COM

: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

25-2-2026 బుధవారం సంపుటి: 32 సంచిక: 25 పేజీలు: 12 వెల: 6.50










## మార్కాపురానికి జిల్లా కళ - వెలిగొండతో జలకళ

## హార్టికల్చర్‌తో రైతు జీవితాలు కళకళ






ఎన్నికల్లో మాటిచ్చినట్లు మార్కాపురం జిల్లా ఏర్పాటు చేసి... ప్రజల 5 దశాబ్దాల కలను నెరవేర్చాం.
ఈ ఏడాదే వెలిగొండ మొదటి ఫేజ్ పూర్తి చేసి కరువు ప్రాంతంలో జలకళ తెస్తాం.
హార్టికల్చర్ సాగుతో రైతుల జీవితాల్లో వెలుగులు నింపి జీవన ప్రమాణాలు పెంచుతాం.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి

### గౌ॥ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిచే

### నేడు రూ.456 కోట్లతో చేపడుతున్న వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కాలువ లైనింగ్ పనులకు శంకుస్థాపన కార్యక్రమం

**స్థలం :** గంటావానిపల్లె, పెద్దదోర్నాల మండలం | **సమయం :** ఉదయం 11 గంటలకు

**భారీ బహిరంగ సభ**

**స్థలం :** మార్కాపురంలోని శ్రీ సాయి బాలాజీ మోడల్ స్కూల్ ఎదురుగా

**తేదీ :** 25-02-2026 | **సమయం :** మధ్యాహ్నం 2 గంటలకు









## సాగునీరు సేద్యానికి జీవం... ఉద్యానవన పంట రైతుకు వరం

జారీచేసిన వారు: సంచాలకులు, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

25-02pg2exHMNWJQERP 2_25-02pg2exHMNWJQERP.qxd 25/Feb/26 12:30 AM Page 1





జార్ఖండ్ చత్రా జిల్లాలోని సిమారియా సమీపంలో కూలిపోయిన ఎయిర్ అంబులెన్స్ శిథిలాలను తొలగిస్తున్న సిబ్బంది

## గ్రూప్-1 వ్యవహారంలో సిఎస్‌పై హైకోర్టు ఆగ్రహం

**విజయవాడ,ఫిబ్రవరి24,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీపీఎస్సీ గ్రూప్-1 వ్యవహారంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. గతంలో ఇచ్చిన ఉత్తర్వులు ఎందుకు అమలు చేయలేదంటూ ప్రశ్నించింది. బుధవారం 10గంటల 30నిమిషాలకు న్యాయస్థానానికి హాజరు కావాలని ఆదేశించింది. గ్రూప్-1 మూల్యాంకనకు సంబంధించిన కేసుపై ఏపీ హైకోర్టు మంగళవారం విచారణ చేపట్టింది.ఈ వ్యవహారంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అలసత్వంపై అసహనం వ్యక్తం చేసింది.గ్రూప్-1 పరీక్షలకు సంబంధించి ప్రత్యేక సిట్ ఏర్పాటు చేసి విచారించాలని వ్యాఖ్యానించింది.ఎవరైతే ఆ నోటిఫికేషన్‌లో అర్హత సాధించి ఉద్యోగాల్లో చేరి విధులు నిర్వహిస్తున్నారో వారిని ప్రాధాన్యత లేని పోస్టులకు పంపాలని సీఎస్‌ను ఆదేశించింది.ఇప్పటి వరకు సీఎస్ ఆ ఆదేశాలను అమలు చేయకపోవడంపై హైకోర్టు ప్రశ్నించింది.ఇందుకు బదులు సీఎస్ స్వయంగా ఇవ్వాలని కోరింది

## ఇండియా - పోలండ్ పార్లమెంటరీ గ్రూప్‌లో ఏలూరు ఎంపి పి మహేష్

>> భారతదేశంతో ద్వైపాక్షి క సంబంధాలను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తారు. భారత ప్రయోజనాలకు అనుగుణంగా వాణిజ్యం,సంస్కృతి, సామాజిక, ఆర్థిక, రాజకీయ విషయాలపై చర్చలు చేపట్టి పరస్పర విశ్వాసాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తారు. గత ఏప్రిల్‌లో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడి, ఆ తర్వాత పాకిస్తాన్‌లోని ఉగ్రవాద స్థావరాలను లక్ష్యంగా చేసుకుని చేపట్టిన ఆపరేషన్ సిందూర్ తర్వాత ప్రపంచవ్యాప్త వ్యాప్తంగా పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని, భారతదేశ జాతీయ ప్రయోజనాలను, విధానాన్ని వ్యక్తీకరించడానికి అప్పట్లో 33 దేశాల రాజధానులకు ఏడు పార్లమెంటరీ ప్రతినిధుల బృందాలను పంపారు. రాజకీయ పార్టీల సైద్ధాంతిక విభేదాలకు అతీతంగా, పాకిస్తాన్ ప్రాయోజిత ఉగ్రవాదంపై భారతదేశం యొక్క వైఖరిని ఈ ప్రతినిధులు విజయవంతంగా తెలియజేశారు. ఈ చర్య మంచి ఫలితాలను ఇవ్వడంతో ప్రధాని నరేంద్ర మోదీ సూచనలతో 18వ లోక్‌సభ కాలానికి పూర్తి స్థాయిలో పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ బృందాలను ఏర్పాటు చేస్తూ లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సోమవారం కమిటీలను ప్రకటించారు. ఇందులో భాగంగా ఇండియా పోలండ్ పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్ సభ్యునిగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ను నామినేట్ చేశారు. అదే విధంగా క్యూబా బృందానికి మాగుంట శ్రీనివాసులురెడ్డి, మాల్దీవుల బృందానికి లావు కృష్ణ దేవరాయలు నాయకత్వం వహిస్తారు. లింగ సమానత్వం, మహిళా సాధికారతపై గత నవంబర్ లో నార్వే లో పర్యటించిన భారత ఎంపీల బృందంలో పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నార్వే పార్లమెంట్‌తో పాటు, వివిధ ప్రభుత్వ విభాగాలు, విద్యాసంస్థలు, వ్యాపార సంస్థలను సందర్శించి పరిశీలన చేసి వచ్చిన విషయం తెలిసిందే.

## దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులు 'ఫ్రీ'

>> మంత్రి మండలి సమావేశంలో పలు ప్రతిపాదనలపై సమగ్ర చర్చ అనంతరం విశాఖ, తిరుపతి, కాకినాడ, సత్యసాయి జిల్లా, చీరాల, రాజమహేంద్రవరంలో పర్యాటక ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మొత్తం 55 అజెండా అంశాలకు సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. పెట్టుబడుల ప్రోత్సాహక మండలిలో తీసుకున్న నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పునరుత్పాదక ఇంధన రంగానికి సంబంధించి సౌర, పవన, హైబ్రిడ్ ప్రాజెక్టులకు ఆమోదం లభించింది. అనంతపురం, కర్నూలు జిల్లాల్లో 160 మెగావాట్లు, 125 మెగావాట్లు ప్రాజెక్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపారు.
నెల్లూరు జిల్లా శ్రీనగరాజుపురంలో మహిళల కోసం కొత్త ప్రభుత్వ డిగ్రీ కళాశాల స్థాపనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధి శాఖల పునర్వ్యవస్థీకరణకు నిర్ణయం తీసుకున్నారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో నియోనాటాలజీ విభాగానికి 3 బోధనా పోస్టులు సృష్టించేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. విశాఖలో 2,387 కోట్ల రూపాయల పెట్టుబడితో సెమీకండక్టర్ అసెంబ్లీ టెస్ట్ ఫెసిలిటీ పరిశ్రమ ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం తెలిపింది. వివిధ సంస్థలకు భూకేటాయింపులకు నిర్ణయం తీసుకున్నారు. సైన్స్, టెక్నాలజీ ఇన్నోవేషన్" పేరుతో కొత్త శాఖ ఏర్పాటుకు నిర్ణయించారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ఆమోదం తెలిపారు. కొల్లేరు అభయారణ్యం సరిహద్దుల ఖరారుపై కేంద్రానికి పంపే ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. చర్చల్లో మంత్రులు బాగా ప్రిపేర్ అయి మాట్లాడాలి: రాజమహేంద్రవరం, శ్రీకాకుళం ఘటనలు ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుందన్న సీఎం చంద్రబాబు ఇలాంటివి ఎట్టిపరిస్థితుల్లోనూ పునరావృతం కాకుండని స్పష్టం చేసారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.వికలాంగుల ధ్రువపత్రాలు కలిగిన వారికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించే ప్రతిపాదనను మంత్రివర్గం ఆమోదించింది. అలాగే ఈ నెల 28న సామాజిక భద్రత పెన్షన్లు పంపిణీ చేయనున్నట్లు ప్రకటించారు. అదే రోజు అసెంబ్లీకి సెలవు ఇవ్వాలని కూడా నిర్ణయించారు. ప్రత్యర్థి పక్షం నిర్మాణాత్మకంగా వ్యవహరించకుండా రాజకీయాలకే పరిమితమవుతోందని సీఎం విమర్శించారు. అసెంబ్లీ చర్చలు అర్థవంతంగా ఉండాలని, ప్రజా సమస్యలపై చర్చించాల్సిన అవసరం ఉందని తెలిపారు.కేబినెట్ అజెండా అంశాలు ముగిశాక తాజా పరిణామాలపై మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. అసెంబ్లీ జరిగినన్ని రోజులు మధ్యాహ్నం 12 గంటల నుంచి 2 వరకూ ఒక్కో అంశంపై లఘు చర్చ చేపడదామని సీఎం సూచించారు. ఇందుకు తగ్గట్టుగా అంశాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. వ్యవసాయ రంగానికి ప్రభుత్వం చేస్తున్న కృషి అసెంబ్లీ వేదికగా ప్రజల్లోకి బాగా వెళ్లాలని చంద్రబాబు తెల్చి చెప్పారు. సందర్భాన్ని బట్టి తానూ, పవన్ కల్యాణ్ చర్చల్లో పాల్గొంటామని స్పష్టం చేశారు. శాఖల వారీ పద్దులపై జరిగే చర్చల్లో మంత్రులు బాగా ప్రిపేర్ అయి మాట్లాడాలని సీఎం తెలి పారు. మంత్రి సబ్జెక్ట్ మాట్లాడినప్పుడు అనుబంధంగా మాట్లాడేవారూ కంటెంట్ ప్రిపేర్ అయ్యేలా చూడాలని సూచించారు. మంత్రులు తమ శాఖల్లో జరుగుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి సమర్థవంతంగా తీసుకెళ్లాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ఏడాది పొడవునా ప్రజల్లో తిరిగి చేసే సేవలను అసెంబ్లీలో ఒకరోజు సమర్థంగా వివరించగలిగితే, అది ప్రతిఇంటికీ చేరినట్లే అవుతుందని ఆయన అన్నారు. ప్రభుత్వానికి రోజూ ఒక పరీక్షలాంటిదని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం కోసం బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

## పాక్సో కేసులో నిందితుడికి 20 యేళ్ల జైలుశిక్ష

**గుంటూరు ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ప్రతినిధి:** మైనర్ బాలికను మోసగించి అత్యాచారానికి పాల్పడిన కేసులో నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, జరిమానా విధిస్తూ గుంటూరు పోక్సో న్యాయస్థానం తీర్పు చెప్పింది. వివరాల్లోకి వెళితే 2021వ సంవత్సరంలో గుంటూరు జిల్లా తాడేపల్లి మండలం, పోలకంపాడు గ్రామానికి చెందిన బాధితురాలు బిటెక్ మొదటి సంవత్సరం చదువుతుంది. ఈ క్రమంలో ఆమెకు దగ్గర నివాసి, అదే పోలకంపాడు గ్రామానికి చెందిన ఆరోగ్యస్వామి అజయ్ అనే వ్యక్తి ప్రేమ పేరుతో వేధించడంతో పాటు బలవంతంగా ఆమె మెడలో తాళి కట్టాడు.అనంతరం ఆమెపై అత్యాచారానికి పాల్పడ్డాడు. జరిగిన విషయాన్ని ఆమె తన కుటుంబ సభ్యులకు తెలియజేయడంతో తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు గుంటూరు మహిళా పోలీస్‌స్టేషన్ లో బాలికపై లైంగిక దాడి, బాల్య వివాహానికి సంబంధించి కేసు నమొదయ్యింది. అప్పటి మహిళ పోలీస్ స్టేషన్ డిఎస్పీ రవికుమార్ కేసు దర్యాప్తు చేసి ఆధారాలను న్యాయస్థానానికి నివేదించారు. ప్రభుత్వ న్యాయవాది టి.దుర్గా ప్రసాద్ ప్రాసిక్యూషన్ తరపున వాదనలు వినిపించారు.కేసు పూర్వపరాలను పరిశీలించిన న్యాయమూర్తి మహమ్మద్ పర్వీన్ సుల్తానా బేగం నిందితుడిని దోషిగా తేల్చి శిక్షలు ఖరారు చేశారు. మహిళలు, చిన్నారుల రక్షణ,భద్రతకు గుంటూరు జిల్లా పోలీస్‌శాఖ విశేష కృషి చేస్తుందని ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి తమపై జరిగిన, జరుగుతున్న నేరాల గురించి పోలీసులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## 'సుప్రీం'లో షాక్

>> విధించింది. చట్టం ముందు లొంగిపోయిన తర్వాతే నిబంధనల ప్రకారం సాధారణ బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించింది. ఈ కేసు మూలాలు అంతర్జాతీయంగా విస్తరించాయని సుప్రీంకోర్టు గతంలోనే అనుమానం వ్యక్తం చేసింది. లిక్కర్ స్కామ్ ద్వారా అక్రమంగా ఆర్జించిన కోట్లాది రూపాయలను అవినాష్ రెడ్డి ద్వారా రాజ్ కెసిరెడ్డి విదేశాల్లో దాచారనే ఆరోపణలపై ధర్మాసనం దృష్టిసారించింది. స్కామ్ వెలుగులోకి వచ్చినప్పటి నుంచి అవినాష్ రెడ్డి శ్రీలంకలో తలదాచుకున్నట్లు దర్యాప్తులో తేలింది. సుప్రీంకోర్టులో బెయిల్ దక్కకపోవడంతో, ఇప్పుడు అవినాశ్ రెడ్డి లొంగిపోవడం మినహా మరో మార్గం లేదు. ఆయన లొంగిపోయిన తర్వాత జరిపే విచారణలో మరికొంత మంది రాజకీయ ప్రముఖుల పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది.

### వారం - వర్జ్యం

25-02-2026, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఫాల్గుణమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం, శతభిషం కార్తె
నవమి రా.2.41
రోహిణి మ.1.38
వర్జ్యం : సా.6.54-8.24
దు. ఉ.11.58-మ.12.45
రాహుకాలం - మ.12.00-1.30

### వార్తాఫలం

**మేషం:** గృహములోని ఖర్చులను తగ్గించు టకు చేసే యత్నములు అనుకూలించవు. మిత్రులను కలుస్తారు.శుభవార్తలు అందుకుంటారు.

**వృషభం:** మీతో విభేదించిన సోదర, సోదరీ వర్గీయుల నుండి, సన్నిహితుల నుండి వినూత్న రీతిలో రాజీ యత్నములు వస్తాయి.

**మిథునం:** సంతానము మీ అభిప్రాయములతో ఏకీభవించడం మానసిక ప్రశాంతతను కలిగిస్తుంది. వాహనయోగం.

**కర్కాటకం :** ఇతరులు మీకు ఇచ్చిన మాటను నిలుపుకోరు. అవకాశవాదులుగా ప్రవర్తిస్తారు.ఆత్మీయుల నుండి శుభవార్తలు.

**సింహం:** మీ కార్యక్రమములకు, సంతానము యొక్క అభివృద్ధికి ఆటంకములను కల్పించే యత్నములు జరుగుతాయి.

**కన్య :** ముఖ్యముగా మీ ప్రతిష్ఠను దెబ్బతీసే యత్నములు అధికము కావచ్చును. ఆర్థికంగా లాభదాయకంగా ఉంటుంది.

**తుల :** ప్రయోజనములు తాత్కాలికముగా మీ చేతికి అందకపోయినా ఉనికికి మాత్రం ముప్పు లేదు.నూతన విద్యావకాశాలు కలవు.

**వృశ్చికం:** శుభకార్యాలు పురోభివృద్ధి దిశలో ఉంటాయి. కోర్టు వివాదాలు వాయిదా పడుతాయి. శ్రేయోభిలాషులను కలుస్తారు.

**ధనుస్సు:** విద్యా వాణిజ్య రంగములో, ఆర్థిక విషయములలో ప్రోత్సాహకర వాతావరణము సమకూరుతుంది.

**మకరం:** విరాళములు, చందాలు, ఋణములు వీటి విషయములలో ఒత్తిడి రావచ్చు. కొనుగోళ్ళ విషయంలో జాగ్రత్త.

**కుంభం:** సమాచారము తెలుసుకుంటారు. వత్తిడి వలన కొన్ని విషయాలు మరుపునకు లోనవుతాయి. శుభవార్తలు అందుకుంటారు.

**మీనం :** ఇ-మెయిల్స్‌లను సకాలంలో చూసుకోవడం మరువకండి. ఉన్నత ఉద్యోగ అవకాశం లభిస్తుంది.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# మావోయిస్టులకు గట్టి దెబ్బ

>> సమస్యలపై పోరాటం చేస్తానని తెలపగా ప్రజల కోసం నిరంతరం పనిచేస్తానని, అయితే మా వోయిజం ఎప్పటికీ అంతరించదని రాజిరెడ్డి వెల్లడించారు. తెలంగాణాలో మావోయిస్టుల లొంగుబాట్లు కొనసాగుతూనేవున్నాయి. ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 31 మంది లొంగిపోగా తాజాగా నలుగురు అగ్రనేతలు లొంగిపోయారు. వీరిలో పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా ప్రచారం జరిగిన సెంట్రల్ మిలటరీ కమిషన్ అధినేత తిపిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, ఊరఫ్ రమేష్, ఊరఫ్ సంజీవ్, ఊరప్ చేతన్ వున్నారు. మావోయిస్టు ఉద్యమంలో నాలుగున్నర దశాబ్దాలుగా వున్న దేవ్ జీ స్వగ్రామం జగిత్యాల జిల్లా కోరుట్ల. విద్యార్థి దశలో రాడికల్ విద్యార్థి విభాగంలో చేరిన దేవ్ జీ 1982లో పీపుల్స్ వార్‌లో చేరారు. 1984లో గణ పతి సూచనల మేరకు రాజిరెడ్డితో కలిసి సాయుధ దళంలో పనిచేసేందుకు దండకారణ్యంలో వెళ్లారు. 1984 నుంచి 1987 వరకు ఛత్తీస్‌ఘడ్‌లోని సిరోంచా సాయుధ బలగం కమాండర్‌గా, 1987 నుంచి 1989 వరకు పెరిమిలి దళ కమాండర్‌గా పనిచేశాక గడ్చిరోలి డివిజనల్ కమిటీలో చేరారు . 1993 నుంచి 1995 వరకు అదే కమిటీ కార్యదర్శిగా పనిచేశారు. అనంతరం స్పెషల్ జోనలఖ కమిటీ సభ్యుడుగా పదోన్నతి ఇచ్చి బండారా డివిజన్‌కు ఇంఛార్జిగా నియమించారు. 2001లో పార్టీ సెంట్రల్ మిలటరీ కమిషన్ సభ్యుడుగా నియమితులవగా 2017 వరకు అందులో కొనసా గి అనంతరం పోలిట్ బ్యూరో సభ్యుడుగా పదోన్నతి పొందారు. మల్లోజుల వేణుగోపాల్ రావు లొంగిపోయాక కొంతకాలం అధికార ప్రతినిధిగా పని చేసి, అనంతరం మిలటరీ కమిషన్ అధిపతిగా ఎంపికయ్యారు. పార్టీ చీఫ్ నంబాల కేశవ రావు అలియాస్ బసవరాజ్ పోలీసు కాల్పుల్లో చనిపోయాక ఆ స్థానంలో దేవ్‌జీ ఎంపిక కావాల్సి వుండగా కేంద్ర కమిటీ సమావేశం జరగలేదు. దేవ్‌జీతో పాటు లొంగిపోయిన రాజిరెడ్డి అలియాస్ సంగ్రాం మంథని స్వగ్రామం. ఐదు దశాబ్దాలకు పైగా మావోయిస్టు పార్టీ ఉద్యమంలో వున్న రాజిరెడ్డి 1971లో ఆర్‌ఎస్‌యులో చేరారు. ఈ క్రమంలో 1976లో అరెస్టు చేయగా ఏడాది తరువాత విడుదలై బొగ్గుగనుల ప్రాంతంలో మావోయిస్టు పార్టీ ఆర్గనైజర్‌గా పనిచేశారు. 1981లో గడ్చిరోలి డివిజన్ కార్యద ర్శిగా, 1985లో అక్కడే పదోన్నతి పొందారు. 1987లో రాష్ట్ర కమిటీ సభ్యుడుగా పదోన్నతి ఇచ్చి అటవీ శాఖ కార్యదర్శిగా, దండకారణ్య కమిటీ కార్యదర్శిగా నియమించారు. 1990లో సెంట్రల్ కమిటీ సభ్యుడుగా దండకారణ్య కమిటీకి మార్గనిర్దేశకుడిగా నియమించారు. 2001లో సౌత్, వెస్ట్ రీజనల్ బ్యూరో అధిపతిగా, 2007లో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడుగా 2010 నుంచి 2016 వరకు ఛత్తీస్‌ఘడ్, ఒడిషా స్పెషల్ జోనల్ కమిటీ కార్యదర్శిగా 2022లో దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ అధిపతిగా నియమించారు. బడే చొక్కారావు అలియాస్ దామోదర్ ములుగు జిల్లా తాడ్వాయి స్వగ్రామం. ప్రస్తుతం పార్టీ రాష్ట్ర కమిటీ కార్యదర్శిగా వున్నారు. మూడున్నర దశాబ్దాలుగా పార్టీలో వున్న దామోదర్ 1991 నుంచి పార్టీలో చురుకైన కార్యకర్తగా వున్నారు. అనేక హోదాలో పనిచేశాక 2000లో ఏటూరు నాగారం డిప్యూటీ కమాండర్‌గా 2001లో కొత్తగూడెం, పాల్వంచ దళం కమాండర్‌గా, 2005లో ఏటూరు నాగారం, మహాదేవ్‌పూర్ ఏరియా కమిటీ కార్యదర్శిగా నియమించారు. ఆ తరువాత మరికొన్ని చోట్ల పని చేశాక 2019లో రాష్ట్ర కమిటీ ఇంఛార్జిగా నియమించారు. 2025లో పూర్తిస్థాయి బాధ్యతలను అప్పగించారు. నూనె నరసింహా రెడ్డి అలియాస్ గం గన్న పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ ఒకటవ బెటాలియన్ కమిటీ సభ్యుడుగా వున్నారు. గుంటూరు జిల్లాకు చెందిన గంగన్న 1994 నుంచి పార్టీ లో అనేక హోదాలో పనిచేశారు. 2025 నుంచి తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడుగా వున్నారు. కాగా లొంగిపోయిన నలుగురు అగ్ర నేతలకు పున రావాసం కింద వున్న రివార్డులను డిజిపి శివధర్ రెడ్డి అందించారు. సందర్భంగా దేవ్‌జీ మాట్లాడుతూ అనారోగ్య కారణాల వల్ల తాను లొంగిపోయానని, అజ్ఞాత జీవితం వదిలి జనజీవన స్రవ తిలోకి వచ్చానని తెలిపారు. తన తదుపరి లక్ష్యం రాజకీయాల్లో రావమమేనని ఆయన తెలిపారు. ఆయనతో పాటు లొంగిపోయిన రాజిరెడ్డి మాట్లాడుతూ మావోయిజం ఎప్పటికీ అంతరించదని పేర్కొన్నారు.

**మిగిలిన వారు కూడా లొంగిపోవాలి: డిజిపి శివధర్ రెడ్డి**

మావోయిస్టులకి సాయుధ పోరాటానికి కాలం చెల్లిందని డిజిపి శివధర్‌రెడ్డి తెలిపారు.ఆపార్టీకి ప్రస్తుతం నాయకుడు అంటూ ఎవరూ లేరని అన్నారు. ఈ సమావేశంలో శాంతి భద్రతల అదనపు డిజిపి మ హేష్ భగవత్, ఇంటెలిజెన్స్ అదనపు డిజి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి నేపాల్‌లో మకాం?

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** మావోయిస్టు పార్టీ అగ్రనేత ముప్పాళ్ల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి (76) ఆచూకీ పోలీసులకు లభ్య మయ్యింది. ఆయన కొంత కాలంగా అనా రోగ్యంతో బాధపడుతూ నేపాల్‌లో తలదాచుకున్నట్లు పోలీసులకు సమాచారం అందినట్లు తెలిసింది. గణపతి కోసం పోలీసులు చాలా కాలంగా గాలిస్తుండడం తెలిసిందే. అయితే ఆయన ఆచూకీఇప్పటివరకు లభించలేదు.మావోయిస్టు ఉద్యమం దేశ వ్యాప్తంగా వున్న సమయంలో ఆయన ఛత్తీస్‌ఘడ్‌లోని నక్సల్స్‌కోట అబూజ్ మడ్‌లో తలదాచుని వున్నట్లు పోలీసులకు సమాచారం వున్నా దీనిని ఎవరూ నిర్ధారించలేదు. అయితే మావోయిస్టుల ఏరివేతకు ఈ ఏడాది మార్చి నెలాఖరుకు డెడ్‌లైన్ విధించిన కేంద్రం ఆపరేషన్ కగార్ పేరిట వేల స ఖ్యలో పారా మిలటరీ బలగాలను రంగంలో దించి ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్రలలో గాలిస్తుండడం తెలిసిందే. ఈ గాలింపు ఏడాదిగా సాగుతుండగా ఈ క్రమంలో వెయ్యి మందికి పైగా నక్సలైట్లు మరణించగా ఐదు వేల మందికి పైగా లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో అగ్రనేతలు అనేక మ ంది వున్నారు. గణపతి ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తుండగా నేపాల్‌లో అక్కడి మావోయిస్టుల కోట వున్న ఒక రహస్య ప్రాంతంలో సురక్షితంగా వున్నట్లు పోలీసులు గుర్తించారు. దీనిపై నేపాల్ సర్కారుకు కేంద్రం లేఖ రాయడంతో పాటు ఆ యన ఎక్కడ తలదాచుకున్నారనే దానిపై వివరాలు అందించినట్లు తెలిసింది.



గువహతిలో రాజ్ భవన్ ముందు 'ఛత్ర హుంకార్' పేరుతో జరిగిన నిరసన కార్యక్రమంలో ఎన్ఎస్‌యుఐ విద్యార్థి నాయకులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

## కల్తీ కేటుగాడు అరెస్ట్

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,ఫిబ్రవరి24,ప్రభాతవార్త:** రాజమహేంద్రవరంలో కల్తీ పాలు సరఫరా చేసి ఐదుగురు మృతికి కారణమైన కల్తీ కేటుగాడిని మంగళవారం రాత్రి పోలీసుల అరెస్ట్ చేశారు రాజమహేంద్రంలోని చౌడేశ్వరి నగర్ స్వరూప నగర్ లో పలు కుటుంబాలకు కోరుకొండ మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన అడపా గణేష్ కల్తీ పాలు సరఫరా చే సాడు ఈ నేపథ్యంలో కల్తీ పాలు సేవించి ఇప్పటివరకు ఐదుగురు మృతి చెందగా మరో 15 మంది వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు ఈ ఘటనపై పూర్తి దర్యాప్తు చేసిన త్రీటౌన్ పోలీసులు కల్తీ ఘటనకు కా రకడుగా అడపా గణేష్ అని గుర్తించారు రాజమండ్రి త్రీటౌన్ సీఐ అప్పారావు నిందితుడిని అరెస్ట్ చేసి రాజమండ్రి కల్తీ కోర్టులో హాజరు పరిచారు.

## శ్రీకాకుళంలో డయేరియా..

>> రాత్రి కలెక్టర్, కమిషనర్ ఆ ప్రాంతంలో పర్యటించి పారిశుధ్యం అధ్వాన్నంగా ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో సిబ్బంది వెంటనే చెత్తను తొలగించారు. అలాగే ఆ ప్రాంతంలో ఓ వ్యక్తి తన ఇంటిలోనే వాటర్ ప్లాంట్‌ను నిర్వహిస్తున్నాడు. చెత్తా చెదారం కలిసిన నీటిని ఆ ఏరియాలో అందరికీ విక్రయిస్తున్నాడు. అతడి వద్ద కొనుగోలు చేసిన నీటిని తాగడం వల్లే అతిసారం ప్రబలిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**నివారణకు పూర్తి స్థాయి చర్యలు : ఎమ్మెల్యే గొండు శంకర్**

శ్రీకాకుళం నగరంలోని గోల్కొండ రేవు, దమ్మల వీధి తదితర ప్రాంతాల్లో ఒక్కసారిగా అతిసార (డయేరియా) వ్యాధి ప్రబలడం పట్ల స్థానిక ఎమ్మెల్యేగా నేను పరిస్థితులను క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాను. ఈ ఊహించని పరిణామంపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు అధికార యంత్రాంగానికి తక్షణ దిశానిర్దేశం చేశారు. మంత్రులిద్దరి మార్గదర్శకత్వంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, నగరపాలక సంస్థ కమిషనర్ కూర్మనాథ్‌తో నిరంతరం సమన్వయం చేసుకుంటూ అధికారులను అప్రమత్తం చేసి నివారణా చర్యలను వేగవంతం చేసినట్లు తెలిపారు.

**అతిసారంపై అప్రమత్తం... అందుబాటులో కంట్రోల్ రూమ్:**

నగరంలోని పలు వీధుల్లో అతిసారం ప్రబలిన నేపథ్యంలో జిల్లా యంత్రాంగం నిరంతర పర్యవేక్షణ కోసం ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసింది.

## దోషులకు కఠిన శిక్షలు పడాల్సిందే

>> తన బాధ్యత నిర్వహణలో పూర్తిగా విఫలమైందని తెలిపారు. ఈ వ్యవహారంలో తప్పు జరిగిందని ఒప్పుకుని బాధ్యులపై చర్య తీసుకుంటే సరిపోయేదని స్పష్టం చేశారు. అలాంటిది పాత టీటీడీ బోర్డును ఎందుకు వెనకేసుకొస్తున్నారంటూ పవన్ ప్రశ్నించారు.గత ప్రభుత్వాధినేత నియమించిన బోర్డు హయాంలోనే తప్పు జరిగిందని డిప్యూటీ సీఎం పవన్ తేల్చి చెప్పారు. తప్పు జరిగిందని ఒప్పుకుని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని చెబితే సరిపోయేదని వివరించారు. అసలు నెయ్యిలో కల్తీయే జరగలేదని వైఎస్సార్సీపీ నేతలు చెప్పడమేంటని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ప్రసాదాన్ని అపవిత్రం చేసేందుకు పథకం ప్రకారం కుట్ర జరిగిందని సిట్ ఇప్పటికే తేల్చిందని అన్నారు. నచ్చిన వారికి కాంట్రాక్టులు ఇచ్చుకునేందుకే గతంలో నిబంధనలను సడలించారని పేర్కొన్నారు. సుమారు 20 కోట్ల లడ్డూలు కల్తీ నెయ్యితో తయారయ్యాయని తేలిందని తెలియజేశారు. కల్తీ నెయ్యితో తయారైన లక్ష లడ్డూలు అయోధ్యకు పంపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందుకే అసెంబ్లీ వేదికగా నిజానిజాలు అందరికీ తెలియాలనే ఉద్దేశంతో ఈ లఘు చర్చను ఏర్పాటు చేశామని తెలిపారు.టీటీడీ పాత బోర్డును వెనకేసుకొస్తున్నారంటే మీకూ భాగం ఉన్నట్టేకదా? అని డిప్యూటీ సీఎం వైఎస్సార్సీపీకి చురకలంటించారు. అంతేకాకుండా కల్తీ నెయ్యి కేసులో దోషులు ఎవరైనా సరే నిష్పక్షపాతంగా శిక్ష పడాల్సిందేనని పవన్ వివరించారు. కల్తీనెయ్యిలో ఏ రసాయనాలు ఉన్నాయో ఆ పెరుమాళ్లకే తెలియాలని తెలియజేశారు.

**ఇది ధర్మానికి సంబంధించిన అంశం. క్షమించరాని మహాపాపం**

జంతు సంబంధ రసాయనాలు ఉన్నాయని ఎన్‌డీడీబీ ఇప్పటికే రిపోర్టు చెప్పిందని డిప్యూటీ సీఎం పవన్ పేర్కొన్నారు. ఆ నెయ్యి నెయ్యే కాదని సీబీఐ స్పష్టంగా రిపోర్టులో చెప్పిందని గుర్తు చేశారు. ఇది ధర్మానికి సంబంధించిన అంశమని పవన్ అన్నారు. అయితే వెంకటేశ్వరుడికి కాకుండా వేరే ఏ మతానికో ఇది జరిగి ఉంటే దేశం గగ్గోలు అయ్యేదని పవన్ తెలిపారు. సకల మతాలను గౌరవించడం ఈ దేశ సంస్కృతి అని కొనియాడారు. ఒకవేళ వేరే మతాలకు గానీ ఇలా జరిగితే వైఎస్సార్సీపీ వాళ్లు మొన్నటిలా పటాలు తీసుకుని వచ్చేవారు కాదని పవన్ కల్యాణ్ చెప్పారు. ప్రతి హిందువు ధర్మ రక్షణకు బాధ్యత తీసుకోవాలని పవన్ పిలుపునిచ్చారు. మిగతా మతాలను చూసి హిందువులు నేర్చుకోవాలని డిప్యూటీ సీఎం హితవు పలికారు.

# కల్తీ లడ్డూలు 20 కోట్లు

>> మా దృష్టికి వచ్చాక సిట్ వేయాలని ఆలోచించాంఅన్నారు.దానిపైనా ఛాలెంజ్ చేసి సుప్రీం కోర్టుకు వెళ్లారుఅన్నారుఇందులో రాజకీయ ప్రమేయం ఉండదకూదని సిట్ వేసి సీబీఐ ఆధ్వర్యంలో విచారణ చేయాలని కోర్టు చెప్పిందిఅన్నారు సుప్రీం కోర్టుకు కూడా వెళ్లింది వైసీపీ వాళ్లే. తప్పు చేసిన అధికారులపై యాక్షన్ తీసుకోవాలని సీబీఐ రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. టీటీడీలో కొన్ని కరెక్షన్ చేయాలని చెప్పారు...ఆ నివేదికను కూడా టీటీడీకి పంపాంఅన్నారు.ఏకసభ్య కమిషన్‌పై మళ్లీ సుబ్రహ్మణ్యస్వామితో పిటిషన్ వేయించారు...దాన్ని కోర్టు కొట్టేసింది. అన్నారు.
2022లోనే కల్తీ అని తెలినప్పుడే చర్యలు తీసుకుని ఉంటే బాగుండేదిఅన్నారు కానీ వాళ్ల చర్యలు తీసుకోలేదుఅన్నారు. మేం అధికారంలోకి వచ్చాక టీటీడీలో ప్రక్షాళన చర్యలు తీసుకున్నాంఅన్నారు.ఈవో నెయ్యి శాంపిల్స్ తీసుకుని పరీక్షలకు పంపారు. జులై 23, 2024లో ఎన్డీడీబీ రిపోర్టులో యానిమల్ ఫ్యాట్ ఉందని చెప్పారు.ఈ రిపోర్ట్ ఆధారంగానే నేను కల్తీ నెయ్యి విషయంపై మాట్లాడాను. కల్తీ జరిగిందని నివేదికలే చాలా క్లియరుగా చెప్పాయి. టెండర్ నిబంధనలను పూర్తిగా గాలికి వదిలేశారు. నాటి టీటీడీ బోర్డ్ ఛైర్మన్ పీఏ చిన్న అప్పన్న లంచం తీసుకుని దొరికిపోయారు. కల్తీ నెయ్యి తయారీకి ముఠాగా ఏర్పడ్డారు. అప్పటి టీటీడీ ఛైర్మన్ సుబ్బారెడ్డి పీఏ చిన్నప్పన్న 4.5 కోట్ల రూపాయల లంచం తీసుకున్నారని సీఎం చంద్రబాబు తన ప్రసంగంలో స్పష్టం చేసారు.నకిలీ సర్టిఫికెట్లను సమర్పించి టెండర్లు దక్కించుకుని కల్తీ నెయ్యిని సరఫరా చేశారు. కల్తీ నెయ్యికి తయారికి వివిధ రకాల రసాయనాలు వినియోగించినట్టు తేలింది.భగవంతుడి కోసం తయారు చేసే ప్రసాదాన్ని పూర్తి నాణ్యమైన పదార్థాలతోనే చేస్తాంఅలాంటిది శ్రీవారి ప్రసాదాన్ని కలుషితం చేసి ఘోర అపచారం చేశారుటీటీడీలోని సాంకేతిక నిపుణులకు కూడా ఖరీదైన ఫోన్లు ఎరవేసి కల్తీ నెయ్యికి గేట్లు తెరిచారు.. మోనో గ్లిసరైట్, ఎసిటిక్ యాసిడ్ లాంటి డ్రమ్ములను, లంచాల వివరాలతో కూడిన డైరీని కూడా సిట్ స్వాధీనం చేసుకుంది.ఈ కుట్రకు పాల్పడిన నిందితులపై సిట్ అభియోగాలు కూడా మోపింది. వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు.తప్పు చేసిన వ్యక్తులు ఇప్పుడు బుకాయించే ప్రయత్నం చేస్తున్నారు. నెయ్యి కల్తీని, అవినీతి వ్యవహారం సిట్ దర్యాప్తులో నిగ్గుతేలింది. ఏఆర్ డైరీ నుంచి ఈ కల్తీ నెయ్యి సరఫరా చేసినట్టు వెల్లడైంది రాజకీయ పునరావాసంగా టీటీడీని మార్చేశారు అన్నారు. 85 మంది సభ్యులతో టీటీడీ పాలక మండలి వేశారు.అన్నారు. హైకోర్టు తప్పు పట్టటంతో అప్పటి పాలకులు ఆ జీవోను వెనక్కు తీసుకుందిఅన్నారు.అలాగే పరకామణిలో చోరీ జరిగితే దానిని సెటిల్ చేసేందుకు ప్రయత్నం చేశారుఅన్నారు. రాజీ ప్రయత్నాలుతో పాటు ఆ చోరీని సమర్థించేలా చులకనగా మాట్లాడారు. తిరుమలలోని ఆచారాలను హిందువులంతా పాటిస్తారని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో 2005 నుంచే అప్పటి సీఎం రాజశేఖర రెడ్డి హయాం నుంచే హిందువులపై దాడి మొదలైందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఏడు కొండలను రెండు కొండలకు పరిమితం చేస్తూ అప్పటి పంచాయితీరాజ్ కార్యదర్శి శామ్యూల్ ఉత్తర్వులు ఇచ్చారు బ్రిటీష్ వాళ్లు కూడా తలపెట్టనటువంటి దురాలోచనలను వీరు చేశారు అన్నారు. ఏడుకొండలవాడా గోవిందా గోవిందా అని ప్రార్థిస్తూ సామాన్య భక్తులు తిరుమలకు వెళ్తారు అన్నారు. అలాంటి ఏడు కొండలను రెండు కొండలు చేస్తారా..? ఈ నిర్ణయంపై రెండేళ్ల పాటు దేశంలోని హిందువులంతా భగ్గుమన్నారు.ఈ అంశంపై నేను పోరాటం చేస్తే తిరిగి నాపైనే ఆరోపణలు చేశారు. ఫేక్ ప్రచారం చేశారు అన్నారు.. నేను చేసిన పోరాటంతో పాటు సమాజం అంతా తిరగబడితే వెనక్కు తగ్గారు అన్నారు.ఉడిపి పేజోవర్ మఠం విశ్వేశ్వర తీర్థ స్వామీజి డిమాండ్ మేరకు ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఏర్పాటు చేశారు అన్నారు.విశ్రాంత జస్టిస్ సిద్ధప్ప నేతృత్వంలో ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ ఓ నివేదిక ఇచ్చింది అన్నారు. తిరుమలతో పాటు తిరుమల విద్యా సంస్థల్లో అన్యమత ప్రచారం జరుగుతోందని, దుకాణాలు, ఉద్యోగాల్లో అన్యమతస్తులు ఉన్నారని ఆ కమిటీ వెల్లడించింది. తిరుమలలో మద్యం, మాంసం విక్రయాలు జరుగుతున్నాయని కూడా కమిటీ తేల్చింది అన్నా రు.స్పెసిఫైడ్ అథారిటీ అధ్యక్షుడిగా ఉన్న క్రైస్తవ మతస్తుడు రోశయ్యను తప్పించాలని కూడా ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీ నివేదిక ఇచ్చింది అన్నారు టీటీడీ ఆధ్వర్యంలో నడిచే పద్మావతీ యూనివర్సిటికి వైస్ ఛాన్సలర్ గా ఓ క్రిస్టియన్ ను వైఎస్ రాజశేఖర్ రెడ్డి నియమించారు అన్నారు.బలవంతపు మతమార్పిడులు జరుగుతుంటే దానికి వ్యతిరేకంగా గట్టిగా పోరాటాలు చేశాం అన్నారు. ఇప్పటి వరకూ హెరిటేజ్ నుంచి ఒక్క కేజీ నెయ్యిని కూడా ప్రభుత్వ శాఖలు కొనుగోలు చేయలేదు కానీ వాళ్ల పత్రికలో ఈ సంస్థపై వ్యతిరేక కథనాలు రాశారు ప్రభుత్వ సహకారం లేకుండా నీతి నిజాయతీతో హెరిటేజ్ నిలబడింది. భారతీ సిమెంట్స్ నుంచి ప్రభుత్వ హౌసింగ్ పథకాలు, ప్రాజెక్టుల్లో వినియోగించారు. హెరిటేజ్ ఎప్పుడూ తప్పుడు పనులు చేయదు. గత పాలకులు చేసిన తప్పుల్ని ఒప్పుకోవాలి. దేవాలయాల పవిత్రతను దెబ్బతీయవద్దని చెబుతున్నాను... తప్పుచేసిన వ్యక్తులే మిమ్మల్ని క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు హైందవ ధర్మం పై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలతో నేను ఏకీభవిస్తున్నాను.

MN 3 GNT_25-02Pg3exHMNWJQE-final.qxd 25/Feb/26 12:35 AM Page 1

సమీక్ష గత వారం పుస్తకాల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
గుంటూరు
: fb.com/vaartha Digital
Published from Guntur, Ongole, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
25-2-2026 బుధవారం సంపుటి: 32 సంచిక: 25 పేజీలు: 12 వెల: 6.50

గ్రూప్-1 వ్యవహారంలో సిఎస్‌పై హైకోర్టు ఆగ్రహం 2
లస్కర్ల వ్యవస్థను చక్కదిద్దుతాం: మంత్రి నిమ్మల 10

# కల్తీ లడ్డూలు 20 కోట్లు

## వెంకటేశ్వర స్వామికి తీరని అపచారం

### సుబ్బారెడ్డి పిఎ చిన్నప్పన్న చేతి వాటం రూ. 4.5 కోట్లు

### టిటిడిని రాజకీయ పునరావాసంగా మార్చారు..

గత ప్రభుత్వంలో జరిగిన లడ్డు కల్తీపై 'మహాపాపం' పేరిట అసెంబ్లీలో సిఎం చంద్రబాబు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్

ఆలయాలపై దాడులను ప్రశ్నిస్తే వేధించిన గత ప్రభుత్వం

కల్తీ నెయ్యి తయారీకి ముఠాగా ఏర్పడ్డారు: సిఎం చంద్రబాబు



**విజయవాడ,ఫిబ్రవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ హయాంలో 20 కోట్ల లడ్డూలను కల్తీ నెయ్యితో తయారు చేశారని సీఎం చంద్రబాబు తెలిపారు. అధికారులు, నిపుణులు అందరూ కలిసి కుట్రలు చేశారని అన్నారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై శాసన సభలో నిర్వహించిన స్వల్పకాలిక చర్చలో సీఎం మాట్లాడుతూ "మహాపాపం" పేరిట గత ప్రభుత్వం లడ్డూ కల్తీ జరిగిన తీరును పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఎవరికి ఏ బాధవచ్చినా వేంకటేశ్వర స్వామిని మొక్కుకుని ఆయనతో చెప్పుకుంటాం. 201924 మధ్య చాలా సార్లు వేంకటేశ్వర స్వామికి జరిగిన అపచారం పట్ల ఆవేదన చెందాం అన్నారు. ఈ ఘటనపై బాధపడ్డాం..ఎన్నో ఆందోళనలు కూడా చేశామని అన్నారు. వేంకటేశ్వరస్వామికి అన్యాయం జరగుతోంది, దేవాలయాలపై దాడులు జురుగునత్నాయని పోరాడితే కేసులు పెట్టి వేధించారని అన్నారు. అందులో నేనూ బాధితున్నేఅన్నారు. రామతీర్థంలో రాముడి తల నరికారని అక్కడికి వెళ్తే నాపైనా కేసుల పెట్టారని అన్నారు. నేను సీఎం అయ్యాక మొదటి సంతకం ప్రిన్సిపల్ సెక్రటరీ నియామకం కోసం..రెండోది టీటీడీ ఈవో నియామక దస్త్రంపై చేశానని అన్నారు. నాకు నెయ్యి అంశంపై ఎన్డీడీబీ రిపోర్టు నుంచి వచ్చినదాన్ని బట్టే ఎన్డీయే సమావేశంలో నేను చెప్పానని తెలిపారు. 45 ఏళ్లుగా నేను రాజకీయాల్లో ఉన్నాను. నేను ఎప్పుడూ వేంకటేశ్వరస్వామి మా ఇంటి దైవంగాచూస్తా. ఏ కష్టం, బాధ వచ్చినా ఆయన్ను తలుచుకుని ముందుకెళ్లడం తప్ప మరో మార్గం లేదన్నారు. ప్రతి రోజూ రెండు నిమిషాలు వేంకటేశ్వరస్వామిని తలచుకుని మంచి పని చేయడానికి ఆశీర్వాదం ఇవ్వండని కోరుకుంటాను, అదే నా శక్తి అని అన్నారు. నాపై 23 క్లైమోర్ మైన్స్ బ్లాస్ట్ చేస్తే వేంకటేశ్వరస్వామి కాపాడారు. ప్రతిపక్షంలో ఉన్నా.. అధికారంలో ఉన్నా క్యూలో వెళ్లే దర్శించుకున్నాఅన్నారు. ఆయన సేవలో ఉంటే రాష్ట్రానికి, మనకు మంచి జరుగుతందని అన్నారు. బ్రిటిష్ వాళ్ల పాలించే రోజుల్లో కూడా వేంకటేశ్వరస్వామి జోలికి వెళ్లలేదుఅన్నారు కానీ గత పాలనలో వారు ఏం చేశారో చూస్తేబాధ, ఆవేదన కలుగుతాయని అన్నారు. ఒక కుట్ర ప్రకారమే సిండికేట్ గా ఏర్పడి కల్తీ నెయ్యి కుట్ర చేశారుఅన్నారు 59.71 లక్షల కల్తీ నెయ్యి సరఫరా చేశారు. ఇందుకు రూ.234కోట్ల ఖర్చు చేశారు. ల్యాబ్‌ల కన్నుగప్పి టెండర్లు దక్కించుకున్నారఇ అన్నారు. 20.01కోట్ల లడ్డులు కల్తీ నెయ్యితో చేసి విక్రయించారని అన్నారు. ఈ అంశం

>>2

# దోషులకు కఠిన శిక్షలు పడాల్సిందే

## గత ప్రభుత్వాధినేత నియమించిన బోర్డు హయాంలోనే అంతా జరిగింది..

### ఆలయాల పరిరక్షణకు సనాతన బోర్డు ఉండాలి: డి.సిఎం పవన్



**విజయవాడ,ఫిబ్రవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** లడ్డూ కల్తీ నెయ్యి వ్యవహారంలో దోషులు ఎవరైనా సరే శిక్షపడాల్సిందేనని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తిరుమల కల్తీ నెయ్యి వ్యవహారంపై ఈ రోజు అసెంబ్లీలో లఘు చర్చ చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడిన పవన్ కల్యాణ్ దేవాలయాల పరిరక్షణకు సనాతన బోర్డు ఉండాలని తాను కొంతకాలంగా చెబుతున్నానని గుర్తు చేశారు. గత పాలకులు నెయ్యే లేకుండా రసాయనాల మిశ్రమాన్ని తిరుమలకు సరఫరా చేశారని అన్నారు. రసాయనాలతో లడ్డూ చేసి భక్తుల మనోభావాలను దెబ్బ తీశారని వెల్లడించారు. కల్తీ నెయ్యి తయారీలోనూ సృజనాత్మకత చూపించారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వాధినేతే ఈ కల్తీ చేశా డని నేను ఎక్కడా చెప్పలేదని పవన్ స్పష్టంచేశారు. కానీ అసలు లడ్డూలో కల్తీయే జరగలేదని వైఎస్సార్సీపీ నేతలు చెప్పడం ఏంటని ప్రశ్నించారు. అప్పటి టీటీడీ పాలక మండలి

>>2



## ఇండియా - పోలండ్ పార్లమెంటరీ గ్రూప్‌లో ఏలూరు ఎంపి పి మహేష్

### 64 దేశాలకు పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ బృందాలు ప్రకటించిన లోక్‌సభ స్పీకర్

**విజయవాడ, ఫిబ్రవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఇతర దేశాల పార్లమెంటు సభ్యులతో మెరు గైన సంబంధాలను ఏర్పరచుకునే లక్ష్యంతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా సోమవారం 64 దేశాలకు పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ బృందాల (Parliamentary Friendship Groups)ను ప్రకటించారు. ఇందులో భాగంగా ఇండియా పోలాండ్ పార్లమెంటరీ ఫ్రెండ్‌షిప్ గ్రూప్ సభ్యునిగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్‌ను ఎంపిక చేశారు. భారత పార్లమెంటు సభ్యులు ఇతర దేశాల పార్లమెంటు సభ్యుల మధ్య వ్యక్తిగత సత్సంబంధాలను ప్రోత్సహిస్తూ, ప్రపంచవ్యాప్తంగా వివిధ దేశాల మధ్య శాంతి, సామరస్యం, మధ్య వర్తిత్వం, సహకారాన్ని నెలకొల్పడానికి కృషి చేసేందుకుగాను ఈ బృందాలను ఏర్పాటు చేశారు. ఎంపీలు తాము నామినేట్ చేయ బడిన దేశ చట్టసభల సభ్యులతో నేరుగమాట్లాడుతూ, అవసరమైన సంద ర్భాలలో పర్యటనలు చేస్తూ,

>>2

# మావోయిస్టులకు గట్టి దెబ్బ

## అగ్రనేతలు దేవ్‌జీ, రాజిరెడ్డి, చొక్కారావు, నర్సింహా రెడ్డి లొంగుబాటు



మంగళవారం హైదరాబాద్‌లో డిజిపి ఎదుట లొంగిపోయిన దేవ్‌జీ, రాజిరెడ్డి, చొక్కారావు, నర్సింహా రెడ్డి తదితరులు

### గణపతి సహా లొంగు'బాట'లో మరికొందరు?

### ఆపరేషన్ కగార్‌లో కీలక పరిణామాలు

### దాదాపు ఉనికిని కోల్పోయిన మావోయిస్టు పార్టీ

### రాజకీయాల్లోకి వస్తా: దేవ్‌జీ.. మావోయిజం అంతరించదు: రాజిరెడ్డి

### మిగిలిన అతికొద్ది మంది కూడా లొంగిపోవాలి: తెలంగాణ డిజిపి శివధర్‌రెడ్డి

**హైదరాబాద్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ తగిలింది. పార్టీ అగ్రనేతలు తిపిరి తిరుపతి అలియాస్ దేవ్‌జీ, (62), మల్ల రాజిరెడ్డి అలియాస్ సంగ్రాం (76), బడె చొక్కారావు అలియాస్ దామోదర్ (47), నూనె నర్సింహరెడ్డి (62) అలియాస్ గంగన్నలు మంగళవారం డిజిపి శివధర్ రెడ్డి ఎదుట లొంగిపోయారు. వారంరోజులుగా వీరు లొంగిపోతున్నట్లు వస్తున్న వార్తలను నిజం చేస్తూ బంజా రాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ ఆడిటోరియంలో నలుగురి లొంగుబాటు కార్యక్రమాన్ని పోలీసుశాఖ ఘనంగా నిర్వహించింది. కాగా వారం రోజుల్లో మావోయిస్టు పార్టీకి చెందిన మరికొందరు అగ్రనేతలు లొంగిపోనున్నట్లు తెలిసింది. వీరిలో పార్టీ అగ్రనేత ముప్పాల లక్ష్మణ్ రావు అలియాస్ గ ణపతి కూడా వున్నారని ప్రచారం జరుగుతోంది. కాగా మావో యిస్టు పార్టీకి చెందిన నలుగురు అగ్రనేతల లొంగుబాటుపై డిజిపి శివధర్ రెడ్డి మాట్లా డుతూ నక్సలిజానికి కాలం చెల్లిందని, అజ్ఞాతంలో వున్న వారు వెంటనే లొంగిపోవడం మంచిదని, పార్టీ అగ్రనేత గణపతి కూడా లొంగిపోతే మంచిదని అన్నారు.లొంగిపోయిన సందర్భంగా దేవ్‌జీ మాట్లాడుతూ తాను రాజకీయాల్లో వస్తానని, ప్రజా

>>2

గణపతి నేపాల్‌లో మకాం? 2



## అవినాశ్ రెడ్డికి 'సుప్రీం'లో షాక్

### లిక్కర్ కుంభకోణం కేసు

**విజయవాడ.ఫిబ్రవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఏ 7 నిందితుడిగా ఉన్న ముప్పిడి అవినాశ్ రెడ్డికి సుప్రీంకోర్టులో భారీ షాక్ తగిలింది.. అరెస్టు నుంచి తప్పించుకునేందుకు ఆయన దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌ను ధర్మాసనం తోసిపుచ్చింది. చట్టం నుంచి తప్పించుకుని విదేశాల్లో తలదాచుకున్నా ప్రయోజనం లేదని, తక్షణమే విచారణకు సహకరించాలని కోర్టు స్పష్టం చేసింది. ఈరోజు జరిగిన విచారణలో భాగంగా సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక ఆదేశాలు జారీ చేసింది. ముప్పిడి అవినాశ్ రెడ్డికి ముందస్తు బెయిల్ ఇచ్చే ప్రసక్తే లేదని తేల్చిచెప్పడమే కాకుండా, ఈ నెల 26వ తేదీ లోపు సంబంధిత విచారణాధికారి ముందు స్వయంగా హాజరై లొంగిపోవాలని డెడ్ లైన్

>>2

పొక్సో కేసులో నిందితుడికి 20 యేళ్ల జైలుశిక్ష 2

## శ్రీకాకుళంలో డయేరియా..

### ఒకరు మృతి

### కలుషిత నీరే కారణం?

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** శ్రీకాకుళంలోని దమ్మలవీధి, గోల్కొండరేవు రోడ్డు, మంగువారితోట, కాకివీధి, తదితర ప్రాంతాల్లో సోమవారం ఒక్కరోజే 30కి పైగా డయేరియా కేసులు నమోదయ్యాయి. స్థానికంగా ఉన్న వైద్యులు వండాన శిమ్మన్న చాలా మందికి హుటాహుటిన ప్రథమ చికిత్స అందించారు. ఈ విషయం బయటకు పొక్కడంతో సోమవారం సాయంత్రం కలెక్టర్, కమిషనర్, ఇతర ఉన్నతాధికారులు అతిసారం ప్రబలిన ప్రాంతంలో పర్యటించారు. అక్కడ అస్థవ్యస్థంగా ఉన్న పారిశుధ్యాన్ని ఆగమేఘాల మీద చక్కదిద్దారు. ట్యాంకర్లతో మంచినీటిని రప్పించి వాటినే తాగాలని సూచించారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నించారు. నగరంలో కొన్ని ప్రాంతాల్లో అతిసారం ప్రబలిన నేపథ్యంలో మంగువారితోటకు చెందిన వ్యక్తి (42) అతిసారంతో రిమ్స్‌లో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం కన్నుమూశాడు. అతిసారం ప్రబలిన ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ అత్యంత అధ్వాన్నంగా ఉంది. ముఖ్యంగా గోల్కొండరేవు ప్రాంతంలో ప్రధాన రహదారిపైనే చెత్త నిత్యం కనిపిస్తూ ఉంటుంది. స్థానికులు చాలాసార్లు దీనిపై అధికారులకు విన్నవించినా ఫలితం లేకపోయింది. సోమవారం

>>2

# కష్టాలు వింటూ.. ఊరడిస్తూ!

### పులివెందుల క్యాంప్ కార్యాలయంలో అభిమానులు, కార్యకర్తలతో జగన్ మమేకం



మంగళవారం పులివెందులలో అభిమానులకు అభివాదం చేస్తున్న జగన్

**పులివెందుల ఫిబ్రవరి 24 ప్రభాత వార్త :** మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి తన సొంత నియోజకవర్గంలో మూడు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం పులివెందులకు చేరుకున్నారు. పులివెందుల చేరుకున్న ఆయన భాకరాపురం క్యాంపు కార్యాలయంలో తనను కలిసేందుకు వచ్చిన అభిమానులు, పార్టీ శ్రేణులు, అన్ని వర్గాల ప్రజలతో ఆప్యాయంగా పలకరిస్తూ మమేకం అయ్యారు. ప్రధానంగా కార్యకర్తల కష్టసుఖాలు అడుగుతూ కాలం ఎప్పుడూ ఒకేలా ఉండదు, మంచి రోజులు ముందున్నాయని, ఎవరికి ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని ధైర్యమిచ్చారు. టీడీపీ నేతల అరాచకాలతో ఇబ్బందులు పడిన బాధితుల వెతలు వింటూ నేనున్నానని మీకేం కాదని భరోసా ఇచ్చారు. ప్రధానంగా కార్యకర్తలు, నాయకులు ప్రతి ఒక్కరితో మాట్లాడుతూ కష్టాలు అడిగి తెలుసుకు న్నారు. కొన్నింటికి సంబం ధించి ఎంపీ వైయస్ అవినాష్‌రెడ్డితో మాట్లాడి పరిష్కారం చూపాలని సూచించారు. కూటమి ప్రభుత్వం చాలా దారుణంగా వ్యవహరిస్తోందని, అరాచక పాలన సాగిస్తోందని, అకారణంగా దాడులు చేస్తున్నారని పలువురు వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు వైయస్ జగన్ వద్ద వాపోయారు. దీనికి ఆయన స్పందిస్తూ ఎవరూ అధైర్యపడొద్దని భరోసా కల్పించారు. టీడీపీ అరాచకాలను పార్టీ శ్రేణులు ధైర్యంగా ఎదుర్కోవాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ పోరాట పంథాను ఎంచుకుని ముందుకు సాగాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ అధికారంలో ఉన్నప్పుడు కులం, మతం, పార్టీ అని చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ మంచి చేశామని వైయస్ జగన్ గుర్తు చేశారు. టీడీపీ కూటమి సర్కార్ ప్రజలకు మేలు చేయడం పక్కనపెట్టి వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలపై కక్ష సాధింపు చర్యలు చేపట్టడమే పనిగా పెట్టుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. క్యాంపు కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలు, సమస్యల పరిష్కారం కోసం వచ్చిన బాధితుల నుంచి వినతులను స్వీకరించారు. తెలిసిన ప్రతి ఒక్క కార్యకర్తను పేరు పేరునా పలకరించడమే కాకుండా కష్ట, సుఖాలు, ఇబ్బందుల గురించి అడిగి తెలుసుకున్నారు. వారిని ఆప్యాయంగా పలకరిస్తూ అక్కున చేర్చుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు ఉన్నా నేనున్నానని ఏదైనా సమస్యలున్నా పార్టీ అండగా ఉంటుందని వివరించారు. కొంతమంది యువత ఆయనను అభిమానంగా వచ్చి కలుసుకున్నారు.



మంగళవారం సిఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన మంత్రి మండలి సమావేశం

# దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులు 'ఫ్రీ'

### మంత్రులు స్పష్టమైన సమాచారంతో రండి

### కేబినెట్ భేటీలో 54 అంశాలపై చర్చ, ఆమోదం

### విశాఖ, తిరుపతి, కాకినాడ, చీరాల, రాజమండ్రి, సత్యసాయి జిల్లాల్లో పర్యాటక ప్రాజెక్టులు

### మార్చి సామాజిక పెన్షన్లు ఈ నెలఖరులోగా పంపిణి

**విజయవాడ,ఫిబ్రవరి 24,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అసెంబ్లీలో జరిగే చర్చల్లో మంత్రులు స్పష్టమైన సమాచారంతో పాల్గొనాలని ఏపీ సీఎం చంద్రబాబు ఆదేశించారు.ప్రత్యర్ధి పక్షం అసత్యాలు ప్రచారం చేస్తోందని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు..ఆయన అధ్యక్షతన జరిగిన మంత్రిమండలి సమావేశంలో 54దాకా అజెండా అంశాలపై చర్చించి ఆమోదించారు.ఈ సందర్భంగా ప్రత్యర్ధి రాజకీయ పార్టీ వ్యవహార సరళి,అసత్య ప్రచారాలను బలీయంగా తిప్పికొట్టాలన్నారు. సభకురాకున్నా మండలిలో ప్రత్యర్ధిపక్షానికి తగినరీతిలో బదులు ఇవ్వాలన్నారు.

>>2

వార్త

తమ పూర్వీకులందరూ సాధించిన ఘన విజయాలను గురించి గర్వపడని వారు, ముందు తరాల వారు తమని గుర్తించగల ఏ కార్యాన్నీ సాధించలేరు.

-మెకాలే

# 'మాఫియా'కు చావుదెబ్బ

చెదునడత కలవారికి స్థానం లేదు. కాస్త ఆలస్యంగానైనా మానవ సమాజంలో ఈ విషయం ధృవపడే సత్యం. కానీ ఉత్తర అమెరికాలోని 'మెక్సికో'లో మాదక ద్రవ్య వ్యాపారం. పేరుపడిన ఎల్‌మెంచో ఆదివారం మెక్సికో సైన్యం చేతిలో హతమయ్యాడు. అమెరికాకు, మెక్సికోకు అతను 'మోస్ట్ వాంటెడ్ క్రిమినల్' అతన్ని పట్టుకుంటే 136 కోట్ల నజరానా ఉంది. కానీ అతని ప్రియురాలి వద్ద ఉన్న అతన్ని మెక్సికో పోలీసులు మాటువేసి పట్టుకున్నారు. ప్రముఖ డ్రగ్స్ ముఠానేత నెమెసియో ఒసెగువెరా సర్వెంటెస్ ఎలియాస్ ఎల్‌మెంచోను చుట్టుముట్టారు. ఈ సందర్భంలో మెక్సికో అనుచరులు దాడులకు దిగి, 25 మంది నేషనల్ గార్డ్ సభ్యులను హత్యచేశారు. మెంచోను అతని స్వరాష్ట్రం హలిస్కోతోని తపాల్పాలో మెక్సికో సైన్యం ఆదివారం నాడు భారీ ఆపరేషన్ చేపట్టి అదుపులోకి తీసుకుంది. ఆ సమయంలో అతడి అనుచరులు కాల్పులు జరుపగా సైన్యం ఎదురు కాల్పులకు దిగింది. దాదాపు 62 మంది డ్రగ్స్ ముఠా సభ్యులు హతమయ్యారు. అతను అంతర్జాతీయ నేరస్తుడైనా, పలు డ్రగ్స్ కేసుల్లో నిందితుడైనా మెక్సికోలోని పలు పట్టణాల్లో అతని అనుచరులు చేపట్టిన హింసాత్మకదాడులు కారణంగా మెక్సికో అట్టుడికిపోయింది. ఇలాంటి నేరస్తునికి కూడా ఇంత పెద్ద విస్తృత అనుచర వర్గం ఉందంటే విశేషమే. ఎల్‌మెంచోను పట్టుకోవడంలో మెక్సికో సైన్యానికి తాము కూడా నిఘా సహాయ హస్తమందించినందునే మెక్సికో ఆపరేషన్ సాధ్యమైందని అమెరికా గర్వంగా ప్రకటించింది. ఒక నేరస్తునికి అందున మాదక ద్రవ్య వ్యాపారికి ఇంత పెద్ద ఎత్తున నెట్‌వర్క్ ఉంటుందని నమ్మలేం. వ్యాపారానికి నెట్‌వర్క్ సహజమే. కానీ అతని హత్యను జీర్ణించుకోలేక తిరుగబడే భక్తులుంటారా! అనే భావన కలుగుతోంది. అతడి అనుచరులు వాహనాలను తగలబెట్టి విధ్వంసకాండకు శ్రీకారం చుట్టారు. ఆపై అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని భారత్‌తో సహా పలు దేశాలు మెక్సికోలో ఉన్న తమ పౌరులకు అడ్వైజరీ జారీ చేసి అప్రమత్తం చేశారు. ప్రపంచంలో ఎక్కడ జీవిస్తున్నా తమ దేశ పౌరులు ఇతర ప్రాంతాల్లో ఇబ్బంది పడుతున్నట్లుగా ఉంటే వారిని కుశలాలడిగి భద్రత కల్పించడం బాధ్యతగా తీసుకునే లక్షణం భారతదేశానిది. అందుకే ఎక్కడెక్కడ జీవనోపాధిలో ఉన్నా భారతదేశస్థులను అప్రమత్తం చేసారు. ఎల్‌మెంచ్ హతమయ్యాక మెక్సికోలో జరిగిన విధ్వంసకాండ ఇంతా అంతా కాదు. అంటే అతని మాదకద్రవ్య సామ్రాజ్యం ఆ ప్రాంతంలో ఎంతగా వేళ్లూనుకుందో తెలుసుకోవచ్చు. ఏ దేశంలో, ఏ రాష్ట్రంలో ఇలాంటి ముఠాలున్నా వాటిని మట్టుబెట్టడం ఎంతో ముఖ్యం. కరుడుగట్టిన నేరగాడిగా తయారయ్యేందుకు ఎల్‌మెంచోకు ఎన్ని కారణాలున్నా అతనో నేర సామ్రాజ్యానికి అధిపతిగా ఉంది. మాదకద్రవ్య వ్యాపారంలో ప్రపంచాన్ని శాసిస్తున్నాడు. అదే అతను చేసిన తప్పిదం. మెక్సికో, వెనెజులా వంటిదేశాల్లో ఎంతగా మాదకద్రవ్య సంస్కృతి పెరిగిపోయిందో ఆ మధ్య అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కూడా ప్రపంచానికి చాటి చెప్పారు. 'న్యూ జనరేషన్‌కు కార్టెల్' అనే క్రిమినల్ సంస్థకు మెంచో 'డాన్'. అలాంటి వారిని ఇంతకాలం ప్రజల్లో ఉంచడమే మెక్సికో చేసిన తప్పిదమయి ఉండొచ్చు. లేదా అక్కడి పాలకులకన్నా మెంచో బలవంతుడై ఉండాలి. ఏమయినా తోటకూరనాడే మెంచో తోక కట్ చేసి ఉంటే తొండ ముదిరి ఊసరవెల్లి అయిందన్న చందాన అలా తన నేర సామ్రాజ్యాన్ని విస్తరించుకుని ఉండేవాడు కాదు. 1980లో ఎల్‌మెంచో కాలిఫోర్నియాలో హెరాయిన్ సరఫరా చేస్తూ పోలీసులకు దొరికాడు. కొంతకాలం జైలుశిక్ష కూడా అనుభవించాడు. తిరిగి మెక్సికోకి వచ్చాక కొన్నాళ్లు పోలీసుగా పనిచేశాడు. ఆపై అన్ని మెళకువలు తెలుసుకున్నాకదాన్ని వదిలిపెట్టి 2009లో తన డ్రగ్ మాఫియాకు ప్రాణం పోసాడు. అనూహ్యంగా ఆ ముఠా 2015లో 20 మంది పోలీసుల్ని తలలు నరికి చంపేసింది. అప్పట్నించిమెంచో మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ జాబితాలోకి చేరిపోయాడు. ఎల్‌మెంచో వద్దనున్న ఆయుధ సంపత్తి అలాంటిలాంటిది కాదు. సాయుధ వాహనాలు, రాకెట్ లాంఛర్లు, భారీ ఎత్తున ఆయుధాలను కూడా మెక్సికో సైన్యం స్వాధీన పరుచుకొంది. అతని ముఠాలో ఉన్న వాళ్లంతా కిరాయి హంతకులుగా పేరుపడిన వారే. తనకు ఎదురు తిరిగిన ప్రభుత్వాధికారుల్ని నిర్దాక్షిణ్యంగా చంపేవాడు. ఈ ముఠా మెక్సికో సైన్యానికి సవాల్‌గా మారింది. సైన్యానికి చెందిన హెలికాప్టర్లపైనా దాడి చేసి కూల్చివేసిన ఉదంతాలున్నాయి. విచిత్రమేమిటంటే మాఫియా డాన్ మెంచోను హతం చేసింది తామంటే తామని అమెరికా, మెక్సికో దేశాలు వాదించుకుంటున్నాయి. అతడి నేర సామ్రాజ్యాన్ని పెంచిపోషించిన వారెవరో అందరికీ తెలుసు. గత ఫిబ్రవరిలో అమెరికా మెంచో సంస్థను విదేశీ ఉగ్రవాద సంస్థగా ప్రకటించింది. భారత కరెన్సీలో అతనిపై రూ. 136 కోట్ల రివార్డు కూడా ఉంది. అమెరికాలో డ్రగ్స్ సరఫరాలో శిక్ష అనుభవించిన మెంచోను మెక్సికోలో పోలీసు ఉద్యోగం ఇవ్వడమే వారి ఆలోచనారహిత విధానానికి కారణం. అదే అతడిని డాన్‌ను చేసింది.మెక్సికో ఆపరేషన్‌లో మెంచోతోపాటు అతని అనుచరులు మరో ఆరుగురు కూడా మరణించారు. మెంచో ప్రధానంగా ఫెంటానిల్, మెథా ఫెటమైన్,కొకైన్‌లను అక్రమ రవాణా చేస్తుంటాడు. అదీ అమెరికాకు కావడంతో ఆ దేశం కూడా ఇతన్ని నార్కో టెర్రరిస్టుగా ప్రకటించి పట్టుకోవాలని ఎన్నోసార్లు ప్రయత్నించింది. చివరకు మెంచోకు చావు తప్పలేదు. అందుకే నేర స్వభావం ఉన్న వారికి ఏ రూపంలోనూ సహకరించకూడదన్న హితవు ఇందులోనే ఉంది.

ఎక్కువ,తక్కువలు, కులమత భేదాలు ఉండటం మానవజాతికి అవమానకరం.



మహాత్మాగాంధీ

స్వానుభవంతో తెలుసుకొనేంత వరకు చాలా సత్యాల అర్థం మనకు తెలిసిరాదు.



జాన్ స్టువర్ట్ మిల్

# జనాభా సరే.. ఆర్థిక అభివృద్ధి సాధించామా?

**ఇప్పుడు జనాభా నియంత్రణ నుంచిజనాభా నినాదానికి మార్చుకుంటున్నారు. మతానికి బలం చేకూర్చేందుకు పిల్లలు అవసరమైతే కనాలనే చెబుతున్నారు. మరి ఆర్థిక బలం సంగతేంటి? జనాభా తగ్గితే అభివృద్ధికి మూలం అన్నారు. ఇప్పుడేమో జనాభా పెరగాలంటున్నారు. ఇప్పటివరకు ఆర్థిక బలమూలేదు, అభివృద్ధి లేదు. కేవలం మతోన్మాద బలమే సాధించినట్లా? ఇతర ముస్లిం, క్రైస్తవ దేశాల్లో సంతానోత్పత్తితో సమానంగా అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లే చర్యలు పాటించినాయి. ఎంత పెద్ద కుటుంబమైనా, ఎంత మంది పిల్లలు ఉన్నా ఆర్థికభరోసాను బాధ్యతగా తీసుకున్నాయే తప్పఎలాంటి కట్టడిచర్యలు తీసుకోలేదు. మరిమనదేశంలో జరుగుతున్నదేంటి? పిల్లలను కనాలని చెబుతున్న కేంద్రప్రభుత్వం ఆర్థిక బాగోగులకోసం ఏంచేస్తుంది.**



పట్ట హరిప్రసాద్

ఇటీవల ఆర్ఎస్ఎస్ శతాబ్ది వేడుకల్లో ఆ సంస్థ అధినేత మోహన్ భగవత్ మరో కొత్త నినాదాన్ని అందించారు. అదే ప్రతొక్కరూ ముగ్గురు పిల్లలు కనాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. దేశంలో కొన్ని నివేదికలు కూడా జనాభా విషయంలో ఇద్దరి కంటే ఎక్కువ మంది అవసరమని స్పష్టం చేశాయి. దీని ఆధారంగా దేశాన్ని దృష్టిలో ఉంచుకొని చెబుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం దేశంలో సరిపడే జనాభా ఉండాలి, లేకుంటే దేశంలోని కాలానుగుణంగా సమస్యలను ఎదుర్కోలేం, అందుకే ప్రతొక్కరూ ముగ్గురు మాత్రమే ఎక్కువ ఉండకూడదనేది అందరూ అంగీకరించాల్సిందేనని తెలిపారు. హిందూ సమాజాన్ని ఐక్యం చేసి సాధికారత కల్పించాలన్నారు. హిందూ కుటుం బాలు ముగ్గురు పిల్లలను కనాలి,అలాగే చొరబాటుదారులు, మతం మారినోళ్లను గుర్తించాలి, ఉద్యోగాల్లో ఉంటే వారిని బహిష్కరించాలి. ఇదే హిందూ సమాజానికి కీలక మందు. తగ్గుతున్న హిందూ జనాభాను చూస్తే ఆందోళనకరంగా ఉందని మోహన్ భగవత్ అన్నారు. ఇప్పటికే హిందూ కుటుంబాలు సగటు కంటే తక్కువగా సంతానోత్పత్తి ఉన్న సమాజాలు భవిష్యత్తులో నిర్వీర్యమవుతాయని, ప్రస్తుతం ముందున్న పరిష్కారం కొత్త జనరేషన్ కు ముగ్గురు పిల్లల అవగాహన కల్పించాల్సిందే, సృష్టిని ముందుకు తీసుకెళ్లడమే మన లక్ష్యం. పౌర సమాజమంతా ఒకే దేశం, ఒకే జన్మభూమిపై పట్టు బిగించాలి. కాలాను గుణంగా సనాతన ఆలోచనలను ముందుకు తీసుకెళ్లాలని దేశానికి ఆయన పిలుపునిచ్చారు. మన దేశ సాంప్రదాయం మహిళలకు గౌరవప్రదమైన స్థానం ఇస్తుంది, యావత్తు ప్రపంచంలోని సమస్యలకు పరిష్కార మార్గాలు మన దేశ నాగరికతలో ఉన్నాయి. అందుకోసం బలహీన వర్గాలకు మద్దతుగా నిలిచి సామాజిక సామరస్యాన్ని పెంపొందించాలని, పరోక్షంగా అమెరికా, చైనాలో కొన్ని శక్తులుదేశానికి వ్యతిరేకంగా పనిచేస్తున్నాయని విమర్శించారు. కెరీర్ అంటే కేవలం ఎక్కువ సంపాదించడం లేదా వినియోగించడం కాదు. ఇతరులను పంచుకోవడం, సేవ చేయడమనేది పిల్లలకు నేర్పించాలి. ముఖ్యంగా దేశానికి అన్నిటికంటే ఉన్నత విలువలు ఉన్న కుటుంబాలను అందించాలి. సమాజానికి వ్యక్తి కాదు, కుటుంబమే ప్రాథమిక యూనిట్ అని, సామాజిక ప్రవర్తన దానిలోనే రూపుదిద్దుకుంటుందని భగవత్ అన్నారు. 1990లో దేశ జనాభా విపరీతంగా పెరిగిపోతున్న నేపథ్యంలో యావత్ దేశం ఆందోళనలో పడింది. అప్పట్లో జనాభా నియంత్రణ కోసం అందుబాటులో ఉన్న అవకాశాలన్నీ ఉపయోగించేశారు. ముగ్గురు వద్దు, ఇద్దరు ముద్దు అనే నినాదాన్ని ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా ఉద్యమంలా ప్రచారాలు చేశాయి. ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే పథకాలు రావని, అనర్హతగా పరిగణించి కట్టడి చర్యలు తీసుకున్నారు. స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు కూడా ఇద్దరు పిల్లల నిబంధన గ్రామ, పట్టణ అమలు చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్‌తో పాటు గుజరాత్, మహారాష్ట్ర, ఉత్తరాఖండ్, ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ నిబంధనలతో చట్టాలు చేసి అమలు చేస్తున్నారు. జనాభా పెరగడం వల్ల వచ్చే అనర్థాలను కళ్లకు గట్టినట్లు చెప్తూ ప్రచారం చేసేవారు. అయితే కాలం మారే కొద్దీ ఇద్దరు బిడ్డల నినాదం మరింత బలంగా మారి ఆర్థికఅవకాశాలకు తలొగ్గి ఒక్కరికే పరిమితమైన కుటుంబాలు పెరిగాయి. అధిక సంతానం వల్ల వారిని పోషించడంలో భారం, చదువు వ్యయం భరించలేమన్న భయం బాగా ఫలించింది.



కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. సరికొత్త నినాదం అమల్లోకి వచ్చింది. ఎక్కువ మందిని పిల్లలు ఉంటేనే జాతి నిర్వీర్యాన్ని అడ్డుకోగలమని ముందున్న లక్ష్యంగా మారింది. ఒకప్పుడు స్థానిక సంస్థలు, సర్పంచ్ ఎన్నికల్లోనూ ముగ్గురు పిల్లలు ఉంటే పోటీకి అనర్హులుగా ప్రకటించారు. సమాజంలో ఇద్దరు పిల్లలు నినాదాన్ని బలేపేతం చేసేందుకే ఆ నిబంధనను అనుచరించారు. తాజాగా మరిన పరిస్థితుల దృష్ట్యా నిబంధను కూడా ఎత్తివేసే పరిస్థితి వచ్చింది. రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ నిబంధన ఎత్తివేయడంపై చర్చనీయంగా మారింది. మొన్నటి వరకు పాత నిబంధననే అమలులో ఉంచారు. కొత్త చట్టాన్ని రూపొందించినప్పుడు ప్రభుత్వాలు మార్చుకోలేదు. పలు రాజకీయ పక్షాలతో పాటు ప్రముఖులు నిబంధన ఎత్తివేయాలని కోరడంతో ఇద్దరు పిల్లల నిబంధనకు చెక్ పడింది. తెలంగాణలో ఆమోదానికి రాలేదు కానీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం చంద్రబాబు పంచాయతీ రాజ్ చట్టాన్ని సవరించి ఇద్దరి కంటే ఎక్కువ మంది ఉన్నా పోటీ చేసుకునేలా వెసులుబాటు కల్పించింది. మోహన్ భగవంత్ సంఘ్ సభలో ప్రకటించిన నినాదంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇది ఇప్పుడిప్పుడే చెబుతున్నది కాదు ఎంతో కాలం నుంచి జనాభా విషయంలో అప్రమత్తంగా ఉండాలని, జనాభా పెరగాలని, చెప్పుకుంటూ వస్తున్నారు. అయితే అది ఒక వర్గానికి అనుసరించినదే. ఎన్నికల సమయంలో చంద్రబాబు కూడా ఇదేవిషయాన్ని నొక్కి చెప్పారు. అయితే ఒక బ్రహ్మచారి కుటుంబ విలువలు, భావనల కోసం చెప్పడం హాస్యాస్పదంగా ఉందనేది పలువురి ప్రముఖుల మాట. అన్ని మతాలను విమర్శించకుండా పిల్లలను కనాలని చెప్పడం వెనుక స్వార్థపూరితమైన లక్ష్యంకనబడుతోంది.ఎక్కువ మంది పిల్లలతో జిందగీని సాగించే వాళ్లకు తెలుస్తుంది నొప్పేంటోనని, సనాతన ధర్మాన్ని అడ్డు పెట్టుకొని స్వార్థ భావనలు ప్రచారం చేసిన వారికి కుటుంబ బతుకులంటే తెలియని బ్రహ్మచారులు, సాధువులు, మును లకు ఎలా తెలుస్తుంది?. ముందుగా ముగ్గురు పిల్లలను వర్గంలో ఎంతమంది కంటున్నారు, వాళ్లకు బతుకు భరోసా ఎలా ఉందో, జనాభా పెరగాలన్నే లక్ష్యానికి ఎంతమంది కట్టుబడి ఉన్నారో అనేది ఆచరణలో చూపించాలి. జనాభా రేటు తగ్గడమనేది నిరంతరంగా జరుగుతున్న ప్రక్రియనే. అయితే హిందూ సమాజం తగ్గుతోందనడం సరైనదికాదు. ఓట్ల కోసమే బలం మాటున భావనను ప్రదర్శిస్తున్నారనేది కనబడుతోంది. దేశంలో ముస్లిం, ఇతర మతాలు రాకముందు ఉన్న మతమేంటి? దానితో మనకు ఒరిగిందేమిటి? జనాభా పేరుతో హిందువులు తగ్గుతున్నారనేదే ముఖ్యమైన అంశం.ప్రస్తుతం హిందువుల మనుగడ పుట్టే పిల్లలపై ఆధారపడి ఉందనేది తెలుస్తుంది. మరోవర్గం ముస్లింలను అడ్డుకొనే శక్తి కోసమే పిల్లలు కనాలనేది కనబడుతోంది. హిందూ సమాజం నిర్వీర్యం అయితే ఏంజరుగుతుంది. ఇతర దేశాల్లోనూ మన దేశ సంతతివాళ్లు ఉన్నారు. మరి అక్కడ దేశ సంస్కృతులు పాటించకుండా ఉండలేరేమో కాదా? మన దేశంలో హిందు మాటున ఉన్న హింసాత్మక వ్యక్తుల మనుగడ కోసం నినాదాలను తీసుకొస్తున్నారు. దేశ ఆర్థిక బలం కోసం, మానవాభివృద్ధి పేరుతో సంతానోత్పత్తిని తగ్గించే చర్యలు కొనసాగుతున్నప్పుడూ జనాభాలో తగ్గుముఖంపడుతూనే వస్తోంది. అప్పటికి ఆర్థికబలమే నిజమైన నినాదం. మూలాలు అంటూ హిందు సమాజానికి పిలుపునిచ్చి ముందుకు తీసుకెళ్లారు. మరో పక్క ముస్లిం వర్గంలో మాత్రం పిల్లలు భవిష్యత్తు దేవుళ్లగా పరిగణించి ముందుకెళ్తున్నా వాళ్లనూ జనాభా సమతూకంలో ఉండాలని కట్టడి చర్యలకు గురి చేశారు. అయినా వాళ్ల పరోక్షంగా పిల్లల భవిష్యత్తేనే కొనసాగించారు.ఇప్పుడు జనాభా నియంత్రణ నుంచిజనాభా నినాదానికి మార్చుకుంటున్నారు. మతానికి బలం చేకూర్చేందుకు పిల్లలు అవసరమైతే కనాలనే చెబుతున్నారు.మరి ఆర్థిక బలం సంగతేంటి?జనాభా తగ్గితే అభివృద్ధికి మూలం అన్నారు. ఇప్పుడేమో జనాభా పెరగాలంటున్నారు. ఇప్పటి వరకు ఆర్థిక బలమూలేదు, అభివృద్ధి లేదు. కేవలం మతోన్మాద బలమే సాధించినట్లా? ఇతర ముస్లిం, క్రైస్తవ దేశాల్లో సంతానోత్పత్తితో సమానంగా అభివృద్ధిని ముందుకుతీసుకెళ్లే చర్యలు పాటించినాయి.ఎంత పెద్ద కుటుంబమైనా, ఎంత మంది పిల్లలు ఉన్నా ఆర్థికభరోసాను బాధ్యతగా తీసుకున్నాయే తప్పఎలాంటి కట్టడిచర్యలు తీసుకోలేదు. మరిమనదేశంలో జరుగుతున్నదేంటి? పిల్లలను కనాలని చెబుతున్నకేంద్ర ప్రభుత్వం ఆర్థిక బాగోగుల కోసం ఏం చేస్తుంది. ●

# ఆరోగ్యాన్ని హరిస్తున్న కల్తీపాలు

ఈ. శ్రీనివాస్ రావు

పాలు ఆరోగ్యానికి పోషకాహారం. చిన్న, పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ పాలు తాగుతుంటారు. టీ, కాఫీ, వంటల్లో ఇలా నిత్యం పాలను వాడుతూనే ఉంటాం. ఎముకల బలం కోసం చిన్నపిల్లలకు ఆ పాలను మరగించి ఇస్తాం. కానీ అదేపాలు ఈరోజు విషంగా మారుతున్నాయంటే పరిస్థితి ఎంత భయానకంగా ఉందో అర్థం చేసుకోవాలి. తెలుగు రాష్ట్రాల్లో కల్తీ పాలదందా ఒక చీకటి పరిశ్రమగా విస్తరించింది. డిమాండ్ పెరిగిన చోట దందా పుట్టడం కొత్తేమీ కాదు. కానీ ఆహారంలో, ముఖ్యంగా పాలలో కల్తీ చేయడం మానవత్వాన్ని మించి లాభం చూసే దురాశకు ఉదాహరణ. చిక్కదనం కోసం పామాయిల్, ఉప్పు, మాల్టో డెక్సిన్,వెన్నశాతం పెరిగిందని చూపించేందుకు యూరియా నిల్వకాలం పెంచేందుకు బోరిక్ యాసిడ్, హైడ్రోజన్ పెరాక్సైడ్, క్లోరిన్, అమ్మోనియం సల్ఫేట్ ఇలా రసాయనాల మిశ్రమంతో కెమికల్ కాక్‌టెయిల్ తయారు చేసి పాల పేరుతో విక్రయిస్తున్నారు. 100 లీటర్ల పాలలో100 లీటర్ల నీరు కలిపి, తెల్లటి నురగ కోసం యూరియా వేయడం వంటి వార్తలు వినిపిస్తున్నాయి. ఇవి వదంతులు కావొచ్చు, వాస్తవాలు కావొచ్చు. కానీ ఇలాంటి సంఘటనలు వెలుగులోకి రావడం కూడా పరిస్థితి తీవ్రతను సూచిస్తోంది. ఇలాంటి కల్తీ పాలు తాగడం వల్ల వచ్చే ఆరోగ్యప్రమాదాలు భయానకమైనవి. మూత్రపిండాల పనితీరు దెబ్బతినడం, జీర్ణాశయ సమస్యలు, అతిసారం, అల్సర్లు, కొలెస్ట్రాల్ పెరుగుదల, దీర్ఘకాలంలో క్యాన్సర్ ముప్పు. ఇవి కేవలం వైద్యపుస్తకాలలో ఉండే పదాలు కాదు మన ఇళ్లలోకి చొరబడే వాస్తవాలు. పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల దెబ్బతినే ప్రమాదం మరింత ఆందోళనకరం. కల్తీపాల ఉత్పత్తుల్లో ఈకోలై, సాల్మనెల్లా వంటి ప్రమాదకర బ్యాక్టీరియా, రోటా వైరస్ వంటి సూక్ష్మజీవులు పెరుగుతాయి. ఒక్కగ్లాసు పాలు ఆరోగ్యం ఇవ్వాల్సింది పోయి ఆసుపత్రి బెడ్‌కు చేర్చే పరిస్థితి రావడం దురదృష్టకరం. ఇక్కడ ప్రధాన ప్రశ్న నియంత్రణ వ్యవస్థ ఎక్కడ విఫలమవుతోంది? ఫుడ్ సేఫ్టీ



విభాగాలు, స్థానిక అధికారులు, పోలీసులు కల్తీ దందాపై ఉక్కుపాదం మోపాలని ప్రజలు కోరుతున్నారు. అప్పుడప్పుడు దాడులు, అరెస్టులు, ట్యాంకుల స్వాధీనం వంటి వార్తలు వస్తున్నాయి. కానీ అవి తాత్కాలిక చర్యలుగానే మిగిలిపోతున్నాయా? కల్తీ మాఫియా కొత్త పేర్లు, కొత్త బ్రాండ్లు, కొత్త మార్గాలతో మళ్లీ పుట్టుకొస్తోంది. కేవలం జరిమానాలు సరిపోవు, కఠిన శిక్షలు, లైసెన్సుల రద్దు, నిరంతర తనిఖీలు, ప్రజలకు పారదర్శక సమాచారంఇవన్నీ సమాంతరంగా జరగాలి. ప్రజల బాధ్యత కూడా అంతే ముఖ్యమైనది. తక్కువ ధరకు ఎక్కువ లాభం అనేది అనుమానానికి కారణం కావాలి. వాసన, రుచి, మరిగించినప్పుడు ఏర్పడే పొర, నేలపై చుక్క వేసినప్పుడు కదలిక – ఇవి ప్రాథమిక పరీక్షలు మాత్రమే.కానీ శాస్త్రీయంగా పరీక్షించిన, నమ్మకమైన వనరుల నుంచి పాలు కొనడం ఉత్తమం.స్థానిక రైతుల నుంచి నేరుగా సరఫరా అయ్యే పాలు, విశ్వసనీయ డెయిరీలు, ప్రభుత్వ గుర్తింపు పొందిన బ్రాండ్లను మాత్రమే ఎంచుకోవడం అవసరం. అనుమానం ఉన్నపుడు ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం ఇవ్వడం ప్రతి పౌరుడి కర్తవ్యం. కల్తీ పాలు కేవలం ఆర్థిక నేరం కాదు, ఇది నైతిక పతనం. సమాజం విశ్వాసాన్ని, ఆరోగ్యాన్ని, భవిష్యత్తును కొల్లగొట్టే దురాగతం. పాలపై నమ్మకం కోల్పోతే అది కేవలం ఒక ఉత్పత్తిపై కాదు ఆహార వ్యవస్థపై, మార్కెట్‌పై, నియంత్రణ వ్యవస్థపై ప్రజల విశ్వాసం దెబ్బతింటుంది. అందుకే ఈ సమస్యను సీరియస్‌గా తీసుకోవాలి. ప్రభుత్వం కఠిన చట్టాలతో ముందుకు రావాలి. గ్రామస్థాయిలో పరీక్షా కేంద్రాలు, మొబైల్ టెస్టింగ్ యూనిట్లు, హాట్‌లైన్ నంబర్లు, ఫిర్యాదులపై తక్షణ స్పందన ఇవి అమలు కావాలి. పాలు సరఫరా గొలుసును డిజిటల్‌గా ట్రాక్ చేయడం, ఉత్పత్తి నుంచి వినియోగదారుని దాకా పారదర్శక వ్యవస్థ తీసుకురావడం అవసరం. రైతులకు న్యాయమైన ధరలు అందిస్తే మధ్య వర్తుల దందా తగ్గుతుంది. పాలు పోషకాహారం కావాలి. విషం కాదు. ప్రతి ఇంటి గ్లాసులో ఆరోగ్యం నిండాలి – రసాయనాలు కాదు. కల్తీ పాల మాఫియాపై సమాజం, ప్రభుత్వం, వినియోగదారులు కలిసికట్టుగా పోరాడాలి. లేదంటే మన నిర్లక్ష్యం ప్రతి గ్లాసును మృత్యు సందేశంగా మార్చే ప్రమాదం ఉంది. జాగ్రత్తగా ఉండటం మాత్రమే కాదు – చైతన్యంగా స్పందించడం సమాజ ధర్మం. ●

# ప్రజావాక్కు



## చట్టం అందరికీ సమానమే!

చట్టం అందరికీ సమానమేనని రాజ్యాంగం చెపుతోంది. కానీ ఆచరణలో మాత్రం డబ్బున్నవాడికి ఒకరకంగాను, డబ్బుల్లేనివాడికి ఒకరకంగా జరుగుతుందని ప్రత్యక్షంగా కనిపిస్తుంది. ఇల్లూ వాకిలి లేని ఒక పేదవాడు ప్రభుత్వ స్థలంలో ఒక చిన్నగుడిసె వేసుకుంటే, మరుక్షణమే బుల్‌డ్రోజర్‌తో కూల్చివేసేఅధికారులు,దొంగబాబాలు కోట్లాది రూపాయలవిలువచేసే ప్రభుత్వభూములుఆక్రమించి ఆశ్రమాల పేరుతో మోసం చేస్తుంటే అధికారులు ఎందుకు గమ్మున ఉంటున్నారు? చెరొక న్యాయమని ఇక్కడనే కనిపిస్తుంది. ఇంకా ఎన్నాళ్లు ఇలా అధికారులు నాటకాలు ఆడతారు?బాబాలు స్వామీలు గడ్డాలు పెంచుకొని, కాషాయగుడ్డలువేసుకొని,ముఖంపై బూడిదపూసుకున్న వారిని ప్రశ్నిస్తే శాపంపెడతారని, అధికారులకు భయమా?

- నార్నె వెంకటసుబ్బయ్య, ప్రకాశం జిల్లా

## ప్రయాణ సమయంలో నిషేధ వస్తువులు

ఏపి రాష్ట్రంలో ఇటీవల ప్రైవేట్ ట్రావెల్ బస్సులు అనుసరిస్తున్న అనధికార వస్తువుల రవాణా విషయంలో జిల్లా రవాణా అధికారులు వాటిని తనిఖీలో చూసివారిపై కేసులురాసి అపరాధరుసుం లక్షల్లో వసూలుచేశారు. రవాణా నియమాలలో అది చట్ట విరుద్ధం కావున రుసుము చెల్లించారు. ఇదివారికి కట్టడి చేసేందుకు ప్రభుత్వ చర్య. గానీ కొన్నినెలల ముందు ట్రావెల్‌బస్ కాలినదుర్ఘటనలో కొన్ని వస్తువులు ఉన్నట్టు వార్తలు వచ్చాయి. ఘోర ప్రమాదం, మరణాలకు ఏదైనా వస్తువు ఇతర ఇబ్బందివల్ల యాంత్రికంగా అగ్నిని తద్వారా మనిషిప్రాణాన్ని తీస్తుంది. కావున ఈ నివేదికలు రాష్ట్రకమిషనర్,వారి మంత్రిత్వశాఖలకు నివేదిస్తే దానిపై తదుపరి ప్రత్యేక ఆదేశాలు పూర్తి కట్టడికి పరిష్కారం లభించగలదు.

- బొల్లోజు మేఘనాదం, విశాఖపట్నం

## గురుకులాలలో క్రమశిక్షణ

గురుకులాలలో ఇటీవల కాలంలో ప్రవేశపరీక్ష నిర్వహించడం జరిగింది. వచ్చే విద్యా సంవత్సరం నుండి విద్యార్థుల క్రమశిక్షణ, నైతిక విలువలు,క్రీడలు, ఆరోగ్యం,ఔటింగ్ సెలవులు వంటి విషయాల బాధ్యతలను ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్‌లకు, ఫిజికల్ డైరెక్టర్ (పి.డి)లకు సైనిక్ స్కూల్‌లో రిటైర్ మిలిటరీ సిబ్బందికీ అప్పగించాలి.

- రాపాక రవీందర్, జనగాం

## పోస్టల్ శాఖ వింత నిబంధనలు

పోస్టల్ సేవింగ్స్,రిక్కరింగ్ వంటిఖాతాలేమైనా రద్దు చేసుకోవాలంటే మదుపరులను పోస్టల్ శాఖవారు కాలం చెల్లిన నిబంధనలతో ఇబ్బంది పెడుతున్నారు. ఖాతాదారులు తమ ఖాతా తెరిచేవేళ జీవితభాగస్వామినైనా పిల్లలైనా నామినీగా తెలుపుతారు. ఒకవేళ ఖాతా తెరిచిన వ్యక్తి మధ్యలో చనిపోతే ఆ డిపాజిట్ సొమ్ము నామినీకి చెల్లించాలి. సందేహం వస్తే మిగతా వారసుల నుండి అంగీకార పత్రంతీసుకోవాలి. వీటిల్లో అక్రమాలకు ఆస్కారంవుండదు. ఏమైనా తేడా వస్తే బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి. కానిచనిపోయిన వ్యక్తి నామినీకి డిపాజిట్ సొమ్ము చెల్లించకుండా, పోస్టల్ అధికారులు నామినీకి తెలిసిన ఇద్దరు వ్యక్తులు ఆధార్, పాన్ జిరాక్స్ కాపీలతో సంబంధిత పోస్టాఫీసుకి వచ్చి సంతకం చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పనులుమానుకొని ఆఫీసులచుట్టూ తిరగాలంటేఎంతో ఇబ్బంది.

- తిరుమలశెట్టి సాంబశివరావు, గుంటూరు

## సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త

నేటి భారతంలో తక్కువ డబ్బులతో అధిక డబ్బులు సంపాదించొచ్చు అనే ఆశతో ఆస్తులు పోగొట్టుకుంటున్న నిరు పేదవాళ్లు ఎందరో. అయినా మనగురించి, మనకు డబ్బుల అవసరం గురించి వాడికేందుకు అని ఆలోచించడు పేదవాడు ఎందుకో మరి. బెట్టింగ్‌ల పేరిట ఈ కేవైసీ అప్డేట్‌ల పేరిట రైతుల, పేదవాళ్ళ రక్తం నెత్తుటి చుక్కను మింగుతున్న సైబర్ నేరగాళ్లు ఎందరో. అందుకే సోదర ఎవరు మనకు డబ్బులు ఊరికే ఇవ్వరు అనేది ఆలోచించాలి. సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్త వహిద్దం. పదిమందికి అవగాహన కల్పిద్దాం.

- మోటె శివకుమార్, హైదరాబాద్

## ఛార్జింగ్ పాయింట్లను నెలకొల్పాలి

భారతదేశం స్వచ్ఛమైన, సుస్థిరమైన, స్వయం సమృద్ధి కలిగిన రవాణా వ్యవస్థ వైపు తన ప్రయాణాన్ని అత్యంత దృఢంగా కొనసాగిస్తోంది.పర్యావరణ పరిరక్షణతో పాటు ఇంధన దిగుమతుల భారాన్ని తగ్గించుకోవాలనే లక్ష్యంతో ఎలక్ట్రిక్ వాహనాల రంగాన్ని ప్రభుత్వం పెద్దపీటవేస్తోంది. అయితే,ఈరంగం ఆశించిన స్థాయిలో వృద్ధి చెందడానికి ప్రధాన అడ్డంకిగా ఉన్న ఛార్జింగ్ పాయింట్ల కొరతను ఇప్పుడు యుద్ధ ప్రాతిపదికన పరిష్కరిస్తున్నారు. ఛార్జింగ్ మౌలికసదుపాయాలు మెరుగుపడుతుండటంతో, సామాన్య ప్రజల్లో కూడా ఎలక్ట్రిక్ వాహనాలపై నమ్మకం గణనీయంగా పెరిగింది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

మన వి ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# భవిష్యత్తు తరగతి గదుల్లోనా, బడ్జెట్ అంకెల్లోనా?

తిప్పర్తి శ్రీనివాస్

దేశ భవిష్యత్తు తరగతి గదులలోనే రూపుదిద్దుకుంటుంది అన్నది కేవలం భావోద్వేగ నినాదం కాదు, నిర్ధారిత సత్యం. కానీ ఆ సత్యాన్ని మన పాలక వ్యవస్థలు ఎంత వరకు గుర్తిస్తున్నాయో ప్రతి ఏటా ప్రవేశపెట్టే బడ్జెట్‌నే అద్దంలా చూపిస్తుంది. 2026-27 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మొత్తం 53.47 లక్షల కోట్ల రూపాయలు. అయితే ఈ మహత్తర బడ్జెట్‌లో విద్యారంగానికి కేటాయించిన మొత్తం కేవలం 1,39,289 కోట్ల రూపాయలు మాత్రమే. శాతాల పరంగా ఇది దాదాపు 2.6 శాతం మాత్రమే. ఈ సంఖ్యలు చూస్తే దేశాభివృద్ధిలో విద్యకు ఇస్తున్న ప్రాధాన్యత ఎంత పరిమితమో స్పష్టంగా అర్థమవుతుంది. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ప్రతి ప్రభుత్వం విద్యను జాతి నిర్మాణానికి పునాదిగా అభివర్ణిస్తూ వచ్చింది. కానీ ఆ మాటలకు ఆర్థిక ప్రాధాన్యత ఇచ్చే విషయంలో మాత్రం ప్రభుత్వాలు వరుసగా విఫలమవుతున్నాయి. ముఖ్యంగా 1964-66 మధ్యకాలంలో పని చేసిన కొఠారి కమిషన్ దేశ విద్యావ్యవస్థను సమగ్రంగా అధ్యయనం చేసి, జాతీయ ఆదాయంలో కనీసం 6 శాతం విద్యకు కేటాయించాలి అని స్పష్టంగా సిఫారసు చేసింది. ఆ సిఫారసుకు దాదాపు అరవై ఏళ్లు గడిచినా, ఇప్పటికీ 3 శాతం దాటని కేటాయింపులు కొనసాగుతుండటం దేశ పాలనా వైఫల్యానికి నిదర్శనం. విద్యారంగానికి తగిన నిధులు కేటాయించకపోవడం వల్ల అనేక మౌలిక సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ప్రభుత్వ పాఠశాలల్లో సరిపడా తరగతి గదులు లేకపోవడం, ఉపాధ్యాయుల కొరత, ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, డిజిటల్ వసతుల లేమి వంటి సమస్యలు విద్యా నాణ్యతను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. అనేక గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా తాగునీరు, మరుగుదొడ్లు లేని పాఠశాలలు ఉండటంమనకు సిగ్గు కలిగించే వాస్తవం. ఉన్నత విద్య రంగంలో పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. విశ్వవిద్యాలయాలు నిధుల కొరతతో పరిశోధన కార్యక్రమాలను కుదించుకుంటున్నాయి. అధ్యాపక నియామకాలు నిలిచిపోవడం, ప్రయోగశాలల అభివృద్ధి జరగకపోవడం వల్ల అంతర్జాతీయ స్థాయిలో పోటీపడే స్థితి మన విద్యాసంస్థలకు లేకుండాపోతోంది.



ఫలితంగా ప్రతిభావంతులైన యువత చదువు, ఉద్యోగాల కోసం విదేశాల వైపు వెళ్లడం పెరుగుతోంది. ఇది కేవలం వ్యక్తిగత నష్టమే కాదు, దేశ మేధోసంపత్తి కోల్పోయే పరిస్థితి. ప్రభుత్వం తరచూ నూతన విద్యా విధానం – 2020 గురించి గొప్పగా ప్రచారం చేస్తోంది. కానీ విధానాలు అమలు కావాలంటే మాటలు సరిపోవు, నిధులు కావాలి. బహుభాషా విద్య, ఉపాధ్యాయుల శిక్షణ, నూతన పాఠ్యాంశాలు, డిజిటల్ బోధన, పరిశోధన ప్రోత్సాహం ఇవన్నీ అమలు చేయాలంటే భారీ పెట్టుబడులు అవసరం. కానీ 2.6 శాతం బడ్జెట్ కేటాయింపుతో ఈ లక్ష్యాలన్నీ సాధిస్తామని చెప్పడం ప్రజలను మభ్యపెట్టడమే అవుతుంది. ఇంకా విచారకరమైన విషయం ఏమిటంటే, విద్యను ఖర్చుగా చూడటం తప్ప పెట్టుబడిగా చూడని దృష్టికోణం ఇప్పటికీ పాలకుల్లో కొనసాగుతోంది. రహదారులు, వంతెనలు, భవనాలు అవసరమే. కానీ వాటిని నిర్మించి నిర్వహించేది చదువుకున్న, నైపుణ్యం కలిగిన పౌరులే అన్న సత్యాన్ని విస్మరించలేం. విద్యలో పెట్టుబడి పెట్టడమే దీర్ఘకాలిక ఆర్థిక అభివృద్ధికి, సామాజిక సమానత్వానికి పునాది. విద్యకు తగిన ప్రాధాన్యత ఇవ్వకపోతే సామాజిక అసమానతలు మరింత పెరుగుతాయి. పేద, వెనుకబడిన వర్గాలకు నాణ్యమైన విద్య అందని పరిస్థితి కొనసాగితే నిరుద్యోగం, అసంతృప్తి, సామాజిక అశాంతి పెరిగే ప్రమాదం ఉంది. ఇవన్నీ ప్రజాస్వామ్యానికి, దేశ ఐక్యతకు ప్రమాదకర పరిణామాలను తెస్తాయి. అందువల్ల కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. దేశ అభివృద్ధికి విద్య ముఖ్యమైన పునాది. పేదరిక నిర్మూలనకు విద్య ఒక శక్తివంతమైన సాధనం. శాస్త్ర, సాంకేతిక, పరిశోధన రంగాల అభివృద్ధి.సమాన విద్యావకాశాలు అందరికీ కల్పించడం, విద్యా ప్రమాణాలు మెరుగుపరచడానికి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి 6శాతం నిధులు అవసరమని కొఠారి కమిషన్ భావించింది. కమిషన్ సూచించిన 6శాతం లక్ష్యం అసాధ్యమైనది కాదు.రాజకీయ సంకల్పం ఉంటే అది సాధ్యమే. విద్యారంగానికి ప్రాధాన్యత ఇచ్చే బడ్జెట్‌నే నిజమైన అభివృద్ధి బడ్జెట్‌గా పరిగణించాలి. లేకపోతే వికసిత భారత్ వంటి నినాదాలు కేవలం ప్రచార వాక్యాలుగానే మిగిలిపోతాయి. దేశభవిష్యత్తును అంధకారంలోకి నెట్టకుండా ఉండాలంటే, విద్యారంగానికి జరుగుతున్న ఈ అన్యాయాన్ని వెంటనే సరిచేయాలి. బడ్జెట్ పుస్తకాలలో మాత్రమే కాదు, తరగతి గదుల్లోనూ మార్పుకనిపించాలి. ●

# గుంటూరు వార్త

## మైనర్ బీటెక్ విద్యార్థినీ అత్యాచారం కేసులో
# ముద్దాయికి 20సంవత్సరాలు జైలు శిక్ష

**గుంటూరు లీగల్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** బీటెక్ చదువుతున్న మైనర్ బాలికను బలవంతంగా పెళ్లి చేసుకుని, అత్యాచారం చేసిన కేసులో నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష, 49,000 జరిమాన విధిస్తూ గుంటూరు పోక్సో కోర్టు న్యాయమూర్తి షమ్మీ పర్వీన్ సుల్తానా బేగం మంగళవారం సంచలనాత్మక తీర్పు వెలువరించారు. ప్రాసిక్యూషన్ కథనం ప్రకారం విజయవాడలో బీటెక్ చదువుతున్న మైనర్ బాలికను తాడేపల్లి మండలం, పోలకంపాడు గ్రామానికి చెందిన ఆరోగ్యస్వామి అజయ్ కుమార్ అనే యువకుడు ప్రేమ పేరుతో వేధిస్తుండేవాడు. పలుమార్లు బాలిక తల్లిదండ్రులు హెచ్చరించినా, అతని పద్ధతి మార్చుకోలేదు. 2021 మార్చి 24వ తేదీన కాలేజీకి వెళ్తున్న బాలికను దుర్గ గుడికి తీసుకెళ్లి బలవంతంగా తాళి కట్టాడు. ఆ సమయంలో అజయ్ కుమార్ తండ్రి కూడా అక్కడే ఉన్నాడు. అనంతరం అజయ్ బాలికను ఓ నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారం చేశాడు. బాలిక తీరును ప్రశ్నించిన తల్లిదండ్రులకు విషయం తెలియడంతో దిశ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అజయ్ ను పోలీసులు అరెస్టు చేయగా, నాలుగు నెలల పాటు రిమాండ్ లోనే ఉన్నాడు. కేసు విచారణ అనంతరం అజయ్ పై నేరం రుజువు కావడంతో 20 ఏళ్ల జైలు శిక్షతోపాటు 49,000 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి సుల్తానా బేగం తీర్పు చెప్పారు. ప్రత్యేక కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ తీగల దుర్గాప్రసాద్ ఈ కేసులో ప్రాసిక్యూషన్ నిర్వహించారు. ..

**బాధితురాలికి పరిహారం .......**

ఈ కేసులో బాధితురాలిపై తీవ్రమైన లైంగిక దాడి జరిగి, ఫలితంగా ఆమె గర్భవతి అయిందని న్యాయమూర్తి సుల్తానా బేగం తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. ఆమెతో పాటు ఆమె తల్లిదండ్రులకు కలిగిన మానసిక వేదన, శారీరక హానిని డబ్బుతో అంచనా వేయడం సాధ్యం కాదని, సమాజంలో ఆమె ఎదుర్కొనే కష్టాలు ఊహించలేనివిగా పేర్కొంది. బాధితురాలి పునరావాసం, ఆర్థిక సహాయం, సామాజిక, శారీరక, మానసిక బాధల నుంచి బయటపడటానికి న్యాయం అందించాలన్న ఉద్దేశంతో, పోక్సో చట్టం ప్రకారం కోర్టు ఐదు లక్షల రూపాయలు పరిహారంగా అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, న్యాయమూర్తి సుల్తానా బేగం ఆదేశించారు.

## జిఎంసి నుంచి అనుమతి పొందిన ప్లాన్ ప్రకారమే
# నిర్మాణాలు జరగాలి

### నగర కమిషనర్ మయూర్ అశోక్

**గుంటూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త) :** గుంటూరు నగరపాలక సంస్థ టౌన్ ప్లాన్ విభాగం నుంచి అనుమతి పొందిన ప్లాన్ ప్రకారమే భవన నిర్మాణాలు జరగాలని నగర కమిషనర్ కే మయూర్ అశోక్ స్పష్టం చేశారు. ప్లాన్ నిబంధనలకు విరుద్ధంగా భవన నిర్మాణాలు చేపట్టిన, ప్లాన్ లేకుండా భవనాలు నిర్మించిన సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



నగరంలో నిర్మించిన బహుళ అంతస్తులకు సంబంధించి ఆక్యుపెన్సి సర్టిఫికెట్ రిలీజ్ కై చేసుకున్న దరఖాస్తులను మంగళవారం టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులతో కలిసి కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డుల వారీగా జి ఎం సి నుంచి తీసుకున్న ప్లాన్ ప్రకారం నిర్మాణాలు జరిగేలా సచివాలయం ప్లానింగ్ కార్యదర్శులు, టిపివోలు పర్యవేక్షణ నిర్వహించాలన్నారు. అదేవిధంగా ఆయా వార్డులలో ప్లాన్ తీసుకోకుండా అనాధికారికా నిర్మాణాలు జరగకుండా చూడాలని ఆదేశాలు జారీ చేశారు. ఆక్యుపెన్సి, మార్ట్ గేజ్ రిలీజ్ కు సంబంధించి ఫైళ్లు తన దగ్గరికి పంపించే ముందే సిటీ ప్లానర్ తరవుగా క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలని సూచించారు. కొన్ని ప్రాంతాలలో గ్రీనరీకి పెద్దగా స్థలాన్ని కేటాయించడం లేదని, సట్ బ్యాక్ లలో జనరేటర్లు, ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నారని వాటిని తొలగించిన అనంతరమే తదుపరి అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని కమిషనర్ స్పష్టం చేశారు. శ్యామల నగర్ లో ఒక బహుళ అంతస్తు ముందు డ్రైన్ శుభ్రం చేయడానికి గ్రిల్ ఏర్పాటు చేసిన విధానం బాగుందని, అన్ని అపార్ట్మెంట్ల ముందు ఇదేవిధంగా ఏర్పాటు చేసేలా సూచించాలన్నారు. కుందుల రోడ్డు విస్తరణ పనులకు సంబంధించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఆ రోడ్లో రైతు బజార్ ఏర్పాటుకు కార్పొరేషన్ కు చెందిన స్థలం కేటాయింపు వివరాలు, కాకుమను వారి తోటలోని కార్మిక శాఖ స్థలం కు సంబంధించిన వివరాలను తెలుసుకొని వాటిని నేరుగా వెళ్లి పరిశీలించారు. కుందుల రోడ్లో రైతు బజార్ మార్కెట్ ప్రాంతంలో క్లస్టర్ కంపోస్టు యూనిట్ ఏర్పాటు చేయాలని ప్రజారోగ్య విభాగం అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిఎంసి సిటీ ప్లానర్ రాంబాబు, డిసిపి సూరజ్ కుమార్, ఏసీపి రహమాన్, ఈఈ విష్ణు, ఎస్ ఎస్ లు ప్రసాదు, సాంబయ్య, మార్కెటింగ్‌శాఖ ఏడి సత్యనారాయణ చౌదరి, గుంటూరు టౌన్ జిఎంసి సర్వేయర్లు లక్ష్మినారాయణ, సుభాని, కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్, అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గుంటూరు పశ్చిమలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆదేశాలతో మహిళా గ్రీవెన్స్



**గుంటూరు, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి గారి ఆదేశాల మేరకు మహిళల కోసం ప్రత్యేకంగా మహిళా గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించబడింది. నియోజకవర్గ మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై తమ సమస్యలను వినిపించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళా అధ్యక్షురాలు ముత్తినేని శివలీల, చెంబేటి మణికుమారీ, షేక్ కరీమూన్, లక్ష్మీ ప్రసన్నలు మహిళా కమిటీ సభ్యులు పాల్గొని మహిళల నుండి అర్జీలు స్వీకరించారు. కుటుంబ, సంక్షేమ, పింఛన్లు, గృహ సమస్యలు, ఉపాధి, ఆరోగ్య మరియు స్థానిక మౌలిక వసతుల వంటి పలు అంశాలపై మహిళలు తమ వినతిపత్రాలను సమర్పించారు. మహిళల సమస్యలను శ్రద్ధగా విన్న నాయకులు, ప్రతి అర్జీని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ద్వారా సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి త్వరితగతిన పరిష్కారం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## ఇంటర్ పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేసిన గుంటూరు జిల్లా కలెక్టర్



**గుంటూరు విద్య, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షలను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మంగళవారం గుంటూరు ప్రభుత్వ మహిళ జూనియర్ కళాశాలలో తనిఖీ చేశారు. విద్యార్థులు పరీక్షలు రాస్తున్న తీరును గమనించారు. పరీక్షా కేంద్రంలో కనీస అవసరాలైన తాగునీరు, వైద్య శిబిరాలు ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్షల సమయంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా, విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు చేరుకొనుటకు బస్ సౌకర్యం తదితర అంశాలను అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు, పరీక్షల సమయంలో చుట్టుప్రక్కల జెరాక్స్ మెషిన్ దుకాణాలు మూసివేయడం అంశాలను గురించి వాకబు చేశారు. పరీక్షల సమయంలో అనవసరపు వదంతులకు పాల్పడే వారిపై దృష్టి సారించాలని ఆదేశించారు. సామాజిక మాధ్యమాలపై నిఘా పెట్టడం జరిగిందని చెప్పారు. కంట్రోల్ రూమ్ ను తనిఖీ చేశారు. ప్రాంతీయ పర్యవేక్షక అధికారి జి.సునీత మాట్లాడుతూ రెగ్యులర్ ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 24వ తేదీ వరకు జరుగుతాయని తెలిపారు. ప్రతి రోజు ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ఉంటాయని చెప్పారు. జిల్లాలో 87 కేంద్రాల్లో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహిస్తున్నామని, తెలిపారు. మంగళవారం జరిగిన ఇంటర్ పరీక్షలకు జనరల్ కోర్సులకు సంబంధించి 31 197 మంది హాజరు కావాల్సి ఉండగా 307 48 హాజరయ్యారని 4:49 మంది గైర్హాజరయ్యారని తెలిపారు ఒకేషనల్ కోర్సులకు సంబంధించి 1090 మంది హాజరు కావాల్సి ఉండగా 1029 మంది హాజరయ్యారని 61 మంది గౌరవ్ హాజరయ్యారని ఆర్ ఐ ఓ జి సునీత తెలిపారు.

## రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ సమావేశం



**గుంటూరు ఫిబ్రవరి 24 ప్రభాత వార్త ప్రతినిధి :** మంగళవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా రాజకీయపార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. సమా వేశంలో అమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి డా.సేవా కుమార్, బహుజన సమాజ్ పార్టీ ప్రతినిధి చిరతనగండ్ల వాసు, భారతీయ జనతా పార్టీ ప్రతినిధి వైవీ సుబ్బారావు, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి కే కే గుప్తా, తెలుగుదేశం పార్టీ ప్రతినిధి ఎన్ ఓంకార్, జనసేన పార్టీ ప్రతినిధి సీహెచ్ త్రినాధ్ పాల్గొన్నారు. ఈ సంధర్భంగా కలెక్టర్ ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ , డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీస్, క్లైయిమ్స్ పరిష్కారం నియోజకవర్గాల వారీగా వివరాలను తెలిపారు. ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ను వేగవంతం చేయాలని, రానున్న మూడు రోజుల్లో ప్రోగ్రెస్ ను మరింతగా పెంచేలా ఈఆర్వోలు పర్యవేక్షించాలన్నారు. డెమోగ్రాఫికల్ సిమిలర్ ఎంట్రీస్ నిర్దేశిత మార్గదర్శకాలు పాటిస్తూ నూరుశాతం పూర్తి చేయాలన్నారు. బూత్ లెవల్ అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులకు, ప్రజలకు ఓటరు జాబితాలకు సంబంధించిన వివరాలు అందించేలా శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.

## వైభవంగా నృసింహుని హనుమంత వాహన సేవ



**మంగళగిరి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానంలో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మూడో రోజైన మంగళవారం రాత్రి స్వామివారు హనుమంత వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. తొలుత అర్చక స్వాములు స్వామివారి ఉత్సవ మూర్తులను వాహనంపై అధిష్టింప చేసి రంగు రంగు పూలమాలు, విద్యుత్ దీపాలతో శోభాయమానంగా అలంకరించారు. ఆ విద్యుత్ కాంతుల మధ్య పెండ్లి కుమారుడైన నరసింహుడు దేదీప్యమనంగా వెలుగొందుతూ భక్తులకు దర్శనం ఇచ్చారు. దేవస్థానం ప్రధాన అర్చకులు మాల్యవంతం శ్రీనివాస దీక్షితులు, అర్చక బృందం పూజలు నిర్వహించారు. ఉత్సవ విశిష్టతను శ్రీనివాస దీక్షితులు వివరించారు. భక్తి తత్వాన్ని ప్రపంచానికి అందించిన భక్తాగ్రేశ్వరుడు హనుమంతుడని, అందుకే స్వామివారు హనుమంతుని వాహనంగా ఎంచుకున్నారన్నారు. హనుమంతుని భుజస్కంధములపై శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారు అధిరోహించిన ఉత్సవాన్ని భక్తులు తిలకించిన, సేవించిన వారికి సద్బుద్ధిని, అభయాన్ని ప్రసాదిస్తారన్నారు. గ్రామోత్సవం తొలుత దేవస్థానం నాలుగు మాడవీధులలో నిర్వహించి, అనంతరం మెయిన్ బజార్ మీదుగా మిద్దె సెంటర్ కు సాగింది. విచిత్ర వేషధారణలు, బాణాసంచా పేలుళ్లు, మేళతాళాలు, కనక తప్పట్లు మధ్య ఉత్సవం నిర్వహించారు. ఆయా సెంటర్లలో భక్తులు పెద్ద సంఖ్యల హాజరై స్వామివార్లను దర్శించుకుని, టెంకాయలు కొట్టి, కర్పూర నీరాజనాలు సమర్పించారు. ఉత్సవానికి పేదపాలెం కు చెందిన వాసిరెడ్డి మల్లేశ్వరరావు కైంకర్యపరులుగా వ్యవహరించారు. దేవస్థాన సహాయ కమిషనర్ అండ్ కార్యనిర్వాహణాధికారి కోగంటి సునీల్ కుమార్, ధర్మకర్తల మండలి పర్యవేక్షించారు.

## కన్నుల పండువగా స్వామి వారి
# రథోత్సవం

**కొల్లిపర,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** మండల కేంద్రం కొల్లిపర శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్ధనస్వామి దేవాలయంలో వార్షిక బ్రహ్మోత్సవములలో భాగ ంగా మంగళవారం స్వామివార్లకు ఆలయ ప్రధాన అర్చకులు పరాశరం జగన్నాధాచార్యులు ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం హంస వాహనంపై అమ్మవార్ల గ్రామోత్సవం జరిగింది. గ్రామంలో ఊరేగింపు నిర్వహించటంతో భక్తులు హారతులు



ఇచ్చి తమ భక్తి భావాన్ని చాటుకున్నారు . కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. భక్తులు ఈ కార్యక్రమాలు చూసేందుకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. తరువాత భక్తులకు తీర్థప్రసాదాలు అందజేయటం జరిగింది. భజన సమాజం వారు ఆలయంలో రాత్రి పొద్దుపోయే వరకు భజనలు చేసారు. ఆలయం విద్యుత్‌ధీపాలతో దగదగ మెరిసింది. రాత్రికి మహిళలు చెక్కభజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు పరాశరం రామాచార్యులు, కలువకొల్లు వీరభద్రయ్య, భక్తులు పాల్గొన్నారు.



## భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థతోనే
# 'రేపల్లె'కు పర్యావరణ పరిరక్షణ

### నెరవేరని ప్రజల చిరకాల వాంఛ

**రేపల్లె-ప్రభాతవార్త**

బాపట్ల జిల్లాలోని రేపల్లె ద్వితీయ శ్రేణి పురపాలక సంఘంలో భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ ప్రజల చిరకాల వాంఛగా మిగిలింది. పట్టణ జనాభా, నివాసాలు పెరుగుతున్నా డ్రెయినేజీ వ్యవస్థ తీరు అధికారులకు సైతం సవాలుగానే మారింది. రహదారులపైకి మురుగునీరు ప్రవహిస్తున్నదని భరించలేని దుర్వాసనతో పాటు విజృంభిస్తున్న దోమలు కంటికి కునుకులేకుండా చేస్తున్నాయని ప్రజలు గగ్గోలుపెడుతున్నారు. దోమలు, ఈగల ప్రభావానికి తోడు పారిశుధ్య సమస్యలు తలెత్తుతున్నందున ప్రజారోగ్యానికి రక్షణ ప్రశ్నార్థకంగా మారుతుందంటే వైద్యశాలల అవసరం పెరగడం కారణంగా కనిపిస్తోంది. 1965 సంవత్సరంలో



10.97 చదరపు కి.మీ విస్తీర్ణంలో ఏర్పడిన రేపల్లె పురపాలక సంఘం ద్వితీయ శ్రేణి స్థాయి కలిగివుంది. రేపల్లె పట్టణంలో నివసిస్తున్న జనాభా 62 వేల మంది పైచిలుకే ఉన్నారు. తాగునీటి సరఫరా, రహదారులు, డ్రెయినేజీ, పారిశుధ్యం, వీధి దీపాలు, ఉద్యానవనాలు, పౌర సేవలను పురపాలక సంఘం పర్యవేక్షిస్తోంది. మున్సిపల్ ఛైర్మన్, మున్సిపల్ కమిషనర్‌ల నేతృత్వంలో పురపాలక సంఘ పరిపాలన కొనసాగుతోంది. మున్సిపల్ షాపులు, భవనాల అద్దెలు, ఆశీలు, జనన మరణ ధృవీకరణ పత్రాల రుసుములు, జరిమానాలు, ప్రభుత్వగ్రాంట్లు, ఆస్తి, నీటి, వాణిజ్య ప్రకటనల పన్నులు, ఉద్యోగులు, వ్యాపారుల వృత్తి పన్ను రూపంలో పురపాలక సంఘానికి ఆదాయ వనరులు సమకూరుతున్నాయి. తెనాలి-రేపల్లె బ్రాంచ్ రైలుమార్గంలో చిట్టచివరి రైల్వే స్టేషన్ అయినటువంటి రేపల్లెలో ఆర్టీసీ డిపో కూడా ఉంది. రైలు, రహదారి రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉన్న కారణంగా రేపల్లె పట్టణంలో బాపట్ల, కృష్ణా జిల్లాల్లోని ప్రజల రాకపోకలతో పాటు పట్టణంలో వాణిజ్య కార్యకలాపాలు పెరిగాయి. ఇలాంటప్పుడు రేపల్లె పట్టణం పరిశుభ్రంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత పురపాలక సంఘంపై ఏర్పడింది. పైగా నియోజకవర్గ కేంద్రమైన రేపల్లె నుంచి రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రాతినిథ్యం వహిస్తున్నారు. ఉద్యానవనాలు, రహదారుల అభివృద్ధికి మంత్రి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. ఏనాటి నుంచో రేపల్లె పట్టణాన్ని పీడిస్తున్న మురుగునీటి పారుదల సమస్యకు శాశ్వత పరిష్కారమార్గం లభించడంలేదని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

వర్షాకాలంలో అయితే వర్షపు నీరు, మురుగు కాల్వల్లోని నీరు కలిసిపోయి అనారోగ్య పరిస్థితులు ఏర్పడి ఉక్కిరిబిక్కిరి చేసే సంఘటనలు చోటుచేసుకోవడం ప్రజలకు అనుభవమే. ప్రస్తుతం పట్టణంలోని మురుగునీరు నేతాజీ నగర్ వద్ద ఉన్న ఒద మైనర్ డ్రెయిన్‌లోకి చేరుతోంది. అలాగే ఉప్పూడి వంతెన వద్ద ఉన్న కాల్వలోకి చేరుతోంది. ఈ కాల్వల్లో కూడా గుర్రపుడెక్క అల్లుకుపోవడంతో మురుగునీరు ముందుకు కదలని పరిస్థితి ఏర్పడింది. పట్టణంలోని మురుగునీరు భట్టి ప్రోలు మెయిన్ డ్రెయిన్‌లోకి చేరుకోవాల్సి ఉంటుంది. సరైన కాల్వల వ్యవస్థ లేని కారణంగా పట్టణంలోని మురుగునీరంతా సాఫీగా ముందుకు



సాగని పరిస్థితి నెలకొంది. చాలాచోట్ల మురుగునీరు భూమిలోకి ఇంకిపోయే పరిస్థితులు ఉన్నాయి. భూగర్భ జలాలు విషతుల్యంగా మారుతున్నాయి. ఫలితంగా భూగర్భ జలాలకు ముప్పు ఏర్పడుతోంది. రహదారులపైకి మురుగునీరు ప్రవహిస్తుంటే ప్రజల ఫిర్యాదు మేరకు మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతోంది. పట్టణ జనాభా, నివాసాలు పెరుగుతున్న నేపథ్యంలో భూగర్భ డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటుపై అధికార యంత్రాంగం దృష్టి కేంద్రీకరించాల్సిన ఆవశ్యకతను ప్రజలు గుర్తు చేస్తున్నారు. పైపుల సహాయంతో మురుగునీటిని భూమి అడుగు భాగంలోకి తరలించి శుద్ధి చేసి పర్యావరణాన్ని పరిరక్షించడంతోపాటు ప్రజల ఆరోగ్యాన్ని రక్షించేందుకు భూగర్భ డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటే సరైన మార్గం. దోమలు, ఈగలను నిరోధించి పారిశుధ్యాన్ని మెరుగుపర్చవచ్చు. నివాసాల నుండి వెలువడే మురుగునీరు రహదారులపైకి ప్రవహించకుండా నిరోధించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అవకాశం ఏర్పడుతుంది. నేరుగా మలినాలు నీటి వనరులలోకి చేరకుండా భూగర్భ మురుగునీటి పారుదల వ్యవస్థ దోహదపడగలదు. పైపు మార్గాలు, మ్యాన్ హోల్స్, పంపింగ్ స్టేషన్ల సహాయంతో పనిచేసే మురుగునీటి పారుదల వ్యవస్థ ద్వారా మురుగునీటిని ప్లాంట్లకు తరలించే మార్గం ఏర్పడుతుంది. ఈ వ్యవస్థను మౌలిక సదుపాయంగా పాలకులు, అధికారులు గుర్తించాలని పురపాలక ప్రజలు కోరుతున్నారు.

## జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలను ప్రారంభించిన పల్నాడు జిల్లా కలెక్టర్

**నరసరావుపేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాలతో శాప్ లీగ్స్ లో బాగంగా మంగళవారం జిల్లా స్థాయి సైక్లింగ్



పోటీలు ఇస్సాపాలెం జొన్నలగడ్డ బైపాస్ రోడ్ నందు నిర్వహించారు. ఈ సైక్లింగ్ పోటీలను పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ అవకాశాన్ని జిల్లాలో ఉన్న క్రీడాకారులందరూ సద్వినియోగించికోవాలి, సైక్లింగ్ ఒక ఆరోగ్యకరమైన క్రీడాఅని, సైకిల్ తొక్కడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. శరీరం చురుకుగా ఉంటూ, మానసిక ఒత్తిడిని తగ్గించి ఉత్సాహం పెంపొందిస్తుందని తెలియజేశారు. అలాగే మిగతా క్రీడా విభాగాలలో పల్నాడు జిల్లాలోని క్రీడాకారులందరు శాప్ లీగ్స్ ని వినియోగించుకోవాలని కోరారు. జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అండర్ 18 కేటగిరిలో జిల్లా స్థాయి సైక్లింగ్ పోటీలకు సుమారు 60 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు ఈ నెల 28 మరియు మార్చి 1 వ తేదిలలో జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ, ఎన్టీఆర్ జిల్లాలో జరుగే రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి. నరసింహ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ యన్. సురేష్, పల్నాడు జిల్లా మహిళా విభాగం స్కూల్ గేమ్స్ సెక్రటరీ వి. పద్మావతి, క్రీడా శిక్షకులు, జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# లింగంగుంట్లలో కార్డన్ అండ్ సెర్చ్



**పెదకూరపాడు,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** మండలంలోని లింగంగుంట్ల గ్రామంలో మంగళవారం పోలీసులు భారీ స్థాయిలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. గ్రామంలోని ప్రతి ఇంటిని, సందులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ తనిఖీల్లో సరైన పత్రాలు లేని 22 వాహనాలను గుర్తించి సీజ్ చేశారు. సోదాల్లో కొన్ని కొడవళ్లు, గడ్డపారలు వంటి మారణాయుధాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి హనుమంతరావు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలు శాంతియుతంగా ఉండాలని తగాధలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు ఎవరైనా సంచరిస్తే 100 ఒక సమాచారం అందించాలని సూచించారు. తగాదాలు లేని శాంతియుత గ్రామంగా లింగంగుంట్లను చూడాలని అందుకు అన్ని వర్గాల నాయకులు సహకరించి గ్రామం శాంతియుతంగా ఉండేలా ప్రజలందరూ కలిసికట్టుగా ఉండేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐలు సురేశ్, శ్రీనివాసరావు, ఎస్సై గిరిబాబు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అసెంబ్లీ సమావేశాలకు భద్రతా ఏర్పాట్లు పరిశీలన

**గుంటూరు క్రైమ్, ఫిబ్రవరి24,ప్రభాతవార్త:** వెలగపూడిలోని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ భవనంలో వరుసగా 10వ రోజు నిర్వహించబడుతున్న బడ్జెట్ సమావేశాల సందర్భంగా గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మంగళవారం



క్షేత్ర స్థాయిలో బందోబస్తు ఏర్పాట్లను సమీక్షించారు. అసెంబ్లీ భవనం పరిసర ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లు, ప్రవేశ నియంత్రణ విధానాలు, వాహనాల తనిఖీలు, సీసీటీవీ పర్యవేక్షణ బీడీ టీమ్ తనిఖీ లు తదితర అంశాలను ఎస్పీ స్వయంగా పరిశీలించారు. అసెంబ్లీ ఆవరణలోకి ప్రవేశించే వారికి చెల్లుబాటు అయ్యే గుర్తింపు కార్డులు, అధికార అనుమతులు తప్పనిసరిగా ఉండాలని, అనుమతి లేని వ్యక్తులను ఎట్టి పరిస్థితుల్లోనూ లోపలికి అనుమతించరాదని ప్రవేశ ద్వారాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు, సిబ్బందికి ఐ.ఎస్. డబ్ల్యూ వారితో సమన్వయ తో డ్యూటీ లు నిర్వహించాలన్నారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో అనుమతించిన వాహనాలను మాత్రమే నిర్ణీత సమయాల్లో ప్రవేశపెట్టాలని, పార్కింగ్ ఏర్పాట్లు క్రమబద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ మళ్లింపులు ముందస్తుగా తెలియజేసి, సమన్వయంతో విధులు నిర్వహించాలన్నారు. సమావేశాల సమయంలో శాంతి భద్రతలు కట్టుదిట్టంగా కొనసాగిస్తూ, ఎలాంటి అప్రమత్తత లోపం చోటు చేసుకోకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా లోటస్ పాయింట్, ఉండవల్లి కేవ్స్ అప్పారావు చెక్ పోస్ట్ వెంకటపాలెం చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి నార్త్ డిఎస్పీ ఆధ్వర్యంలో పర్యవేక్షణలో గట్టిగా నిఘ ఏర్పాటు చేశారు. ప్రతి అనుమానస్పద వ్యక్తులను తనిఖీ చేసి అసెంబ్లీ వైపు శాంతి భద్రతుల సమస్య రాకుండా అప్రమత్తం ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు జిల్లా అదనపు ఎస్పీ (లి వీ) ఏటివి రవికుమార్, తుళ్లూరు డిఎస్పీ మురళీకృష్ణ, ఎస్బి డీఎస్పీ, శ్రీనివాసులు, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# రూ.69.25లక్షల విలువైన సొత్తు రికవరీ

## -చింతలపూడి ఛోరీ కేసును చేధించిన పొన్నూరురూరల్ పోలీసులు -కేసును చేధించిన పోలీసులకు ఎస్పీ ప్రశంసాపత్రాలు అందజేత

పొన్నూరు, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త: మండల పరిధిలోని చింతలపూడిలో జరిగిన ఛోరీ కేసును చేధించడంలో పొన్నూరు రూరల్ పోలీసులు చూపిన చొవరను జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ కొనియాడారు. గుంటూరు ఎస్పీ కార్యాలయంలో మంగళవారం జరిగిన విలేకర్ల సమావేశంలో ఛోరీకి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ నెల 16వ తేదీన పొన్నూరు మండలం, చింతలపూడి గ్రామంలో ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ తల్లి ధూళిపాళ్ళ ప్రమీలాదేవి ఇంట్లో ఛోరీ జరిగింది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ప్రమీలాదేవి ఇంట్లోకి చొరబడిన దొంగలు



ఇంటిలోని ఇనుప బీరువాను పగులకొట్టి, బీరువాలోని 42సవర్ల బంగారు ఆభరణాలు, 10.5కిలోల వెండి వస్తువులు, లక్ష రూపాయల నగదు మొత్తం విలువ సుమారు రూ.69.25లక్షలు దోపిడీ చేసి పరారయ్యారు. పొన్నూరు రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని పరారైన నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, తెనాలి డిఎస్పీ జనార్ధనరావు ఆదేశాల మేరకు పొన్నూరు రూరల్ సిఐ పి.కృష్ణయ్య, రూరల్ ఎస్సై వాగాల శ్రీహరి బృందాలుగా విడిపోయి దొంగల ఆచూకి కోసం విశేషంగా కృషి చేశారు. కేవలం ఏడు రోజుల్లోనే దోపిడికి పాల్పడిన ఐదుగురు నిందితులను ఆరెస్టు చేశారు.నిందితుల ఆచూకి కోసం కీలక పాత్ర పోషించిన చేతి వేలిముద్రలు,సీడీఆర్ ఎనాలిసిస్, టవర్ లొకేషన్, పలు ప్రాంతాల్లో సీసీ కెమెరాలను పరిశీలన, తదితర సాంకేతిక సాధనాలను వినియోగించారు. సిఐ కృష్ణయ్య నేరం జరిగిన ఇంటి పరిసర ప్రాంతాల్లో ఉన్న సీసీ కెమెరాలను పరిశీలించారు. వేలిముద్రల నిపుణులు ఇచ్చిన సమాచారం మేరకు ఒక కారులో అనుమానాస్పందంగా తిరుగుతున్న ఐదుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని సంఘటనా స్థలంలో లభించిన భౌతిక ఆధారాలు, సాంకేతిక బృందం అందించిన సాంకేతిక ఆధారాలను బట్టి కేసును విచారణ చేశారు. ఏలూరు జిల్లా, పడపాడు గ్రామానికి చెందిన సత్తెనపల్లి రాకేష్, ప్రకాశం జిల్లా, కొత్తపట్నం మండలం, ఈతముక్కల గ్రామానికి చెందిన కొక్కిలిగడ్డ ఆశీర్వాదం, తూర్పుగోదావరి జిల్లా, ఏలూరు కంద్రిపాడు కాలనీకి చెందిన జల్లి దెయన్‌కుమార్, ఏలూరు జిల్లా, మొండికోడు గ్రామానికి చెందిన నక్కా దుర్గాప్రసాద్, ఏలూరు మండలం, తాడిపర్రు గ్రామానికి చెందిన వైకాపా సర్పంచి గుడిపూడి రఘు, ఏలూరు జిల్లా, పెదపాడు గ్రామానికి చెందిన సత్తెనపల్లి లక్ష్మి, ఏలూరు జిల్లా, చాటపర్రు గ్రామానికి చెందిన దగ్గుమల్లి చినబాబు, ఏలూరు జిల్లా, చాటపర్రు గ్రామానికి చెందిన పమ్మి కృపాశామ్యూల్‌లు ఉన్నారు. వీరు రాత్రి పూట తాళాలు వేసి ఉన్న ఇంటి తలుపులు పగులకొట్టి ఇండ్లో వున్న విలువైన వస్తువులను దొంగిలించి వాటిని అమ్మగా వచ్చిన డబ్బుని చెడు వ్యసనాలకు




ఖర్చుపెడుతూ ఉంటారని విచారణలో తేలినట్లు చెప్పారు. వీరిలో ఇద్దరు ముద్దాయిలు పరారీలో ఉన్నట్లు చెప్పారు. మొదటి ముద్దాయి పాత నేరస్తుడు సత్తెనపల్లి రాకేష్‌పై జిల్లాలో ఇప్పటి వరకు మొత్తం 34దొంగతనం కేసులు ఉన్నట్లు చెప్పారు. ఇతనిపై జిల్లా నిఘా ఎక్కువగా ఉంచినట్లు చెప్పారు. ప్రకాశం జిల్లాలో అతనికి విక్కీ అనే వ్యక్తి ద్వారా పరిచయం అయిన ఎ2ముద్దాయి ఆశీర్వాదం ద్వారా కొత్త ప్రాంతాల్లో దొంగతనాలు చేస్తే పట్టుకోరు అనే ఉద్దేశంతో కొత్తపట్నం మండలం ఈతముక్కల గ్రామస్తుడైన ఆశీర్వాదం చూపించిన తాళం వేసిన ఇళ్లను రెక్కి నిర్వహించి దొంగతనాలు చేయడం ప్రారంభించారు. ఈ క్రమంలోనే ఈ నెల 16వ తేదీన చింతలపూడి గ్రామంలో ధూళిపాళ్ళ ప్రమీలాదేవి ఇల్లు తాళం వేసి ఉండగా పగటి సమయంలో రాకేష్, ఆశిష్, ఆశీర్వాదంలు వచ్చి రెక్కి నిర్వహించి అర్ధరాత్రి 1.30గంటల నుండి 2.30గంటల మధ్య బీరాలలో దొంగతనం చేసిన ఇండికా కారులో వచ్చి దొంగతనం చేశారు. ప్రజలు కూడా ఛోరీల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. విలువైన వస్తువులను భద్రపరచుకోవాలని సూచించారు. కేసును చేధించడంలో ప్రతిభ కనబరచిన తెనాలి డిఎస్పీ జనార్ధనరావు, రూరల్ సిఐ పి.కృష్ణయ్య, రూరల్, చేబ్రోలు ఎస్సైలు వాగాల శ్రీహరి, వీరనారాయణ, ఎఎస్సై శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్ నరేష్, కానిస్టేబుళ్ళు రవి.శివయ్య, సుధీర్, గోవిందరాజు, హోంగార్డు రాజేష్‌ల బృందాన్ని ఎస్పీ అభినందించారు. వీరికి ప్రశంసాపత్రాలను అందజేశారు.

# ప్రమాదభరితంగా విద్యుత్తు స్థంభం

## -పట్టించుకోని విద్యుత్‌శాఖాధికారులు - శలపాడు ఏడవ వార్డులో దుస్థితి

చేబ్రోలు(పొన్నూరు), ఫిబ్రవరి 24,ప్రభాతవార్త: నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తాం....విద్యుత్‌లో అనేక సంస్కరణలు తెచ్చాం.....అని చెప్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు చేతల్లో మాత్రం ఎక్కడా చూపించడం లేదనే విమర్శలు సర్వత్రా వినిపిస్తున్నాయి. ప్రమాదం జరిగాక, నష్టం సంభవించాక అధికారులు స్పందిస్తున్నారే తప్ప....ప్రమాదం జరగకుండా చూడాలనే ఆలోచన అధికారుల్లో ఉండడం లేదని ప్రజానీకం వాపోతున్నారు. విద్యుత్‌శాఖాధికారుల నిర్లక్ష్యానికి ఉదాహరణే ఈ సంఘటన. చేబ్రోలు మండలం, శలపాడు ఏడవ వార్డులో విద్యుత్ స్థంభం పూర్తిగా తుప్పుతిని కేవలం వైర్ల సహాయంతో మాత్రమే నిలుచొని ఉంది. ఈ స్థంభం ఎప్పుడైనా కూలిపోయే అవకాశం ఉంది. స్థంభం కూలిపోతే పెను ప్రమాదం జరుగుతుందనే భయాందోళనలో ప్రజానీకం ఉన్నారు. ఇప్పటికైనా స్పందించి ప్రమాదం జరగకుండా విరిగిపోయేందుకు సిద్దంగా ఉన్న విద్యుత్ స్థంభాన్ని తొలగించి కొత్త పోల్‌ను ఏర్పాటు చేయాలని శలపాడు ప్రజానీకం కోరుతున్నారు. ఇప్పటికైనా విద్యుత్‌శాఖాధికారులు స్పందిస్తారేమో చూద్దాం...!



# ఆర్‌విఆర్‌జెసి ఇంజనీరింగ్ కళాశాలలో ఏఐ విప్లవం సాంకేతిక భవిష్యత్తు పై సదస్సు

గుంటూరు విద్య,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : భవిష్యత్ ప్రపంచాన్ని కృత్రిమ మేధస్సు (ఏఐ) పూర్తిగా మార్చబోతోందని, విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేసుకోవడం అత్యంత అవసరమని అమెరికాకు చెందిన స్పెల్‌బీ సంస్థ సహ వ్యవస్థాపకులు శ్రీ రాజా కర్నం పేర్కొన్నారు. స్థానిక చౌడవరంలోని



ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల ఐ.ఎస్.టి.ఈ. స్టూడెంట్ చాప్టర్ ఆధ్వర్యంలో నాలెడ్జ్ , కమ్యూనికేషన్ అండ్ ఫ్యూచర్ ఆఫ్ టెక్నాలజీ ఏ.ఐ రెవల్యూషన్ " అనే అంశంపై నిర్వహించిన సదస్సు కు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజా కర్నం అభివృద్ధి చెందిన దేశాల్లో వివిధ రంగాల్లో అమలు చేస్తున్న ఆధునిక సాంకేతికతలు, కృత్రిమ మేధస్సు ప్రభావం గురించి విద్యార్థులకు వివరించారు. భవిష్యత్తులో టెక్నాలజీ రంగంలో ముందంజలో నిలవాలంటే నూతన ఆవిష్కరణలను అర్థం చేసుకుని, అంతర్జాతీయ స్థాయి నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఇండస్ట్రీ 4.0 యుగానికి ఏఐ నూతన దిశను చూపుతోందని, దీనికి అనుగుణంగా విద్యార్థులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవరచుకోవడం అవసరమని తెలిపారు. ఏ.ఐ, డేటా అనలిటిక్స్, ఆటోమేషన్ వంటి రంగాల్లో విస్తృత అవకాశాలు ఉన్నాయని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యార్థులు కొత్త టెక్నాలజీలను నేర్చుకోవడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయి నిపుణులతో నిర్వహించే ఇటువంటి సదస్సులు విద్యార్థులకు ప్రపంచవ్యాప్త విజ్ఞానాన్ని అందించే వేదికలుగా నిలుస్తాయని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్, అకడమిక్ ఆర్ అండ్ డీ డైరెక్టర్ డా. కె. రవీంద్ర, డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాసరావు, కళాశాల ఐ.ఎస్.టి.ఈ. చాప్టర్ కన్వీనర్ డా.ఎమ్. విజయ, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# భారతీయ జనతా మహిళా మోర్చా ఆధ్వర్యంలో భారీ నిరసన

గుంటూరు విద్య ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: భారతీయ జనతా మహిళా మోర్చా అధ్యక్షురాలు రాధా మాధవి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా ప్రపంచ దేశాల ఏ ఐ సమ్మిట్లో కాంగ్రెస్ పార్టీ యువజన విభాగానికి చెందిన వ్యక్తుల తీరుకి నిరసనగా భారీ నిరసన కార్యక్రమం పట్నం బజార్ లోని మహాత్మగాంధీ గారి విగ్రహం వద్ద నిరసన చేయడం జరిగింది. ఈ కార్యక్రమం కి ముఖ్య అతిథిగా వచ్చిన జిల్లా అధ్యక్షులు తిరుపతి రావు మాట్లాడుతూ కాంగ్రెస్ చర్యలు దేశ ప్రతిష్ట ని నాశనం చేసేలా ఉన్నాయ్ కాంగ్రెస్ పార్టీ ని దేశం నుండి తరిమి కొట్టాలి అన్నారు. రాధామాధవి మాట్లాడుతూ అంతర్జాతీయా ప్రతినిధుల ముందు దేశ పరువు తీసిన కాంగ్రెస్ నాయకులు ని కఠినంగా శిక్షించాలి అని డిమాండ్ చేశారు. మహిళా మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగ మల్లేశ్వరి మాట్లాడుతూ కాంగ్రెస్ తన ప్రవర్తన ని మార్చుకుని దేశ ప్రజలకి క్షమాపణ చెప్పక పోతే ఉద్యమం ని తీవ్రం చేస్తాం కాంగ్రెస్ వాళ్ళని బయట తిరగనివ్వం అని హెచ్చరించారు. మహిళామోర్చా అధ్యక్షురాలు డాక్టర్ రాధా మాధవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మిర్చియార్డ్ డైరెక్టర్ శ్రావణకుమారి మహిళా మచ్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నడ్డి నాగమల్లేశ్వరి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి హరి పావని, కాసు శ్రీదేవి, డాక్టర్ స్రవంతి శ్రీను నాయక్ తుంగ యశ్వంత్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు



# తెలుగు యువత అధ్యక్షులు జన్నత్ హుస్సేన్ నియామకంపై విష ప్రచారం ఆపాలి

## - గుంటూరు పశ్చిమ మైనారిటీ నేతల ఘాటు హెచ్చరిక

గుంటూరు, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త : గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుయువత అధ్యక్షుడిగా షేక్ జన్నత్ హుస్సేన్ నియామకంపై కొందరు ఉద్దేశపూర్వకంగా చేస్తున్న విషప్రచారాన్ని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ముస్లిం మైనారిటీ నాయకులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ షేక్ జన్నత్ హుస్సేన్ 2014 సంవత్సరం నుండి పార్టీ పట్ల అంకితభావంతో క్రియాశీలకంగా పనిచేస్తూ వస్తున్నారని తెలిపారు. 2019 ఎన్నికల అనంతరం ఏర్పడిన కొన్ని ప్రత్యేక రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఆయన వైసీపీలో చేరాల్సి వచ్చిందని, ఆ సమయంలో జరిగిన పరిణామాలకు బలమైన కారణాలు ఉన్నాయని వివరించారు.తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి జరిగిన సమయంలో జన్నత్ హుస్సేన్ జగన్ పార్టీ లో లేరని స్పష్టం చేశారు. అదేవిధంగా, రౌడీషీట్ ఓపెన్ చేస్తామని బెదిరింపులు చేయడంతో బలవంతంగా వైసీపీలో చేర్చుకున్నారని ఆరోపించారు. అయితే ఎన్నికలకు సంవత్సరం ముందే ఆయన ఆ పార్టీని వీడి బయటకు వచ్చారని పేర్కొన్నారు.తరువాత అధికారికంగా పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే గళ్ళా మాధవి సమక్షంలో



తెలుగుదేశం పార్టీలో తిరిగి చేరారని వారు వెల్లడించారు. పార్టీకి నిబద్ధతతో పనిచేస్తున్న నాయకుడిపై అసత్య ప్రచారాలు చేయడం తగదని, ప్రజలు పుకార్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.ఇలాంటి దుష్ప్రచారాలకు పాల్పడే వారు, చేయించే వారు భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించక తప్పదని మైనారిటీ నాయకులు ఘాటుగా హెచ్చరించారు.ఈ సమావేశంలో పఠాన్ అస్మా, షేక్ నాగూర్, అబ్దుల్ రహీం, చిన్న మస్తాన్ వలి,షేక్ ఇమ్రాన్, షేక్ హుస్సేన్, సుభాని (బీడింగ్) పలువురు మైనారిటీ నాయకులు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నెల్లూరి హాస్పటల్లో అగ్నిమాపక శాఖ మాక్ డ్రిల్

నరసరావుపేట క్రైమ్,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : పట్టణంలోని నెల్లూరి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో మంగళవారం అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ ను నిర్వహించారు. కార్యక్రమంలో హాస్పటల్ చైర్మన్ డాక్టర్ నెల్లూరి రమేష్, డాక్టర్ బెల్లం అనూష లు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ వైద్యశాలలో తమ సిబ్బందితోపాటు రోగులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించడం సంతోషమన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత తీసుకోవాల్సిన చర్యల కన్నా అసలు ప్రమాదమే సంభవించకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంతో అవసరమని డాక్టర్ నెల్లూరు రమేష్ తెలియజేశారు.అగ్నిమాపక శాఖ అధికారి ఎం. శ్రీనివాసరావు తో పాటు వారి సిబ్బంది వెంకటేశ్వర్లు, ఎస్ సాంబశివరావు, సైదారావు, ప్రశాంత్ రెడ్డి పాల్గొని మాక్ డ్రి ల్ నిర్వహించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ పబ్లిక్ ప్రాంతాలతో పాటు వైద్యశాలలు, విద్యాసంస్థలలో, పరిశ్రమలలో అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. హాస్పిటల్స్ లో అగ్ని ప్రమాదాలు



జరగకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. ప్రమాదం జరిగిన సమయాలలో ఎటువంటి పద్ధతులు అమలు చేయాలో తెలియజేశారు. ప్రాణ నష్టం,ఆస్తి నష్టం సంభవించకుండా, ప్రమాద తీవ్రతను తగ్గించే మెలుకువలపై అవగాహన కల్పించారు.

# జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖలో అవుట్ సోర్సింగ్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :: జిల్లా మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ కు సంబంధించి అవుట్‌సోర్సింగ్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు జిల్లా అధికారి ఉమాదేవి తెలిపారు. పిడుగురాళ్లలోని చిల్డ్రన్ హోమ్ లో శిశు సంరక్ష కేంద్రంలోని రెండు పోస్టులకు అవకాశం ఉందన్నారు. అర్హత కలిగిన మహిళ అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు. మార్చి రెండో తేదీ సాయంత్రం లోపు వెబ్సైట్ నుండి దరఖాస్తు పొంది వాటిని పూర్తి చేసి సర్టిఫికెట్లతో కార్యాలయంలో అందజేయాలన్నారు. అదేవిధంగా సోషల్ వర్కర్ కు సంబంధించి ఒక పోస్టుకు దరఖాస్తులు చేసుకోవచ్చున్నారు. తప్పనిసరిగా సోషల్ వర్క్ కు సంబంధించి డిగ్రీ,పీజీ కోర్సులు చదివి ఉండాలన్నారు. అదేవిధంగా స్వచ్ఛంద సంస్థలలో పనిచేసిన అనుభవం అవసరం ఉందన్నారు. వివరాలను దరఖాస్తుల్లో పూర్తి చేసి సకాలంలో కార్యాలయంలో అందజేయాలని జిల్లా అధికారి ఉమాదేవి కోరారు.

# ఆలయ నిర్మాణానికి రూ.1,01,116 నగదు అందజేత

నరసరావుపేట టౌన్,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :: మండలంలోని ఇస్సప్పాలెం గ్రామంలోని మహంకాళి అమ్మవారి నూతన ఆలయ నిర్మాణం కొరకు దాతలు విరాళం అందజేశారు. వివరాలను ఆలయ ఈవో నల్లబోతు మాధవి దేవి తెలియజేశారు. మంగళవారం పెద్ద రెడ్డిపాలెం గ్రామానికి చెందిన అలపర్తి వెంకటేశ్వర్లు, అన్నపూర్ణమ్మ దంపతుల కుమారుడు వెంకట్రావు రూపాదేవి దంపతులు మరియు మనవడు, మనవరాలు జస్వంత్, ఉన్నతి లు రూ.1,01,116 లు అందజేశారు.నగదును ఆలయ ఈఓ నలబోతు. మాధవిదేవికి దాతలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బండ్లమూరి చంద్రశేఖర్, ఆలయ అర్చకులు పలువురు పాల్గొన్నారు.



# పాల కల్తీ రాయుళ్లను కూటమి పెంచిపోషిస్తుంది : ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు మోలాలి

నకరికల్లు,ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : పసిపిల్లలు తాగే పాలను సైతం కల్తీ చేస్తున్న కేటుగాళ్ళనీ కూటమి ప్రభుత్వం పెంచి పోషిస్తుందని ఎంఐఎం పార్టీ పట్టణ అధ్యక్షులు మోలాలి మంగళవారం ఒక ప్రకటనలో ఆరోపించారు. రాజమండ్రి కల్తీపాల వ్యవహారంలో విస్తూపోయే నిజాలు బయటకు వస్తున్నాయని 100 లీటర్ల పాలలో 100 లీటర్ల నీళ్ళు కలిపి తెల్లటి నురగా రావడం కోసం పాలల్లో వాడే విష గుళికలతో పాటు యూరియానీ వాడుతున్నారని ఇంత జరుగుతున్నా ఫుడ్ సేఫ్టీ అధికారులు ఏంచేస్తున్నారని ప్రశ్నించారు. నిత్యావసరమైన పాలను సైతం కల్తీ చేసి ఐదు గురి ప్రాణాలు తీసి మరో 8 మంది ప్రాణపాయస్థిలో ఉండేలా చేసిన కల్తీ పాల మాఫియాపై ఇప్పటి వరకు చర్యలు తీసుకోకపోవడం చూస్తుంటే ప్రభుత్వ అండదండలతోనే కల్తీ వ్యాపారం జరుగుతుందా అనే అనుమనం ప్రజల్లో వ్యక్తం అవుతుందన్నారు

# 2వ రోజుకు చేరిన అంగన్వాడీల రిలే నిరాహారాదీక్షలు

తెనాలి టౌన్, ఫిబ్రవరి24,(ప్రభాతవార్త): అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్, సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో అంగన్వాడీల రిలే నిరాహారదీక్షలు రెండోరోజుకు చేరుకున్నాయి.స్థానిక వీఎస్ఆర్ కాలేజీ



ఎదురుగా ఉన్న వినాయకుడి విగ్రహము వద్దనిరహిస్తున్న ఈ రిలే నిరాహారదీక్షలో,తెనాలి ప్రాజెక్టు కమిటీ ప్రెసిడెంట్ పి.విజయలక్ష్మి అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీఐటీయూ జిల్లా వైస్ ప్రెసిడెంట్ కే.బాబూప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ,గౌరవవేతనం పేరుతో మొత్తం సర్వీస్ కాలం అంగన్వాడీలచే వెట్టిచాకిరీ చేయించుకొనుటకు పాలకులు సిద్దంగా ఉన్నారని, భారత రాజ్యాంగం ఆర్టికల్ 23ప్రకారం వెట్టిచాకిరిని నిషేధించారన్నారు.గత 25 యేళ్ళుగా సర్వీసులో వున్న వాళ్ల ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ 1957 నిర్ణయించిన కనీస వేతనాలు ఇప్పటికీ అమలు చేయుటలేదని,చేయాలని ఆలోచనలో ఉన్నట్లు కూడా లేదని విమర్శించారు.యెన్ని ప్రభుత్వాలు మారినా, నాయకులు మారినా,వీరి పరిస్థితి మారలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, వారికి అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు.పలు సందర్భాల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులను కూడా పాలకులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. పోరాటం మాత్రమే అంగన్వాడీల ముందున్న కర్తవ్యమని,ఐక్యంగా నిలబడి పోరాడాలని పిలుపునిచ్చారు.ఇతర సంఘాల మద్దతు కూడగట్టి ముందుకు సాగాలని సూచించారు. సీఐటీయూ మీకు ఎప్పుడు అండగా వుంటుందని హామీ ఇచ్చారు. అంగన్వాడీ జిల్లా ప్రధాన కార్యదర్శి,ఏవిఎన్.కుమారి మాట్లాడుతూ,మొబైల్ ఫోన్ లు కొత్తవి ఇచ్చినంత మాత్రాన,మొత్తం సమస్యలు పరిష్కారం చేసినట్లు కాదని,గతప్రభుత్వం ఇచ్చిన వేతనహామీ గురించి మాట్లాడ కపోవడము సరికాదన్నారు.తమ తొమ్మిది డిమాండ్ల పరిష్కారం అయ్యే వరకూ పోరాటం కొనసాగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో సిఐటియు తెనాలి డివిజన్ కార్యదర్శి షేక్.హుస్సేన్ వలి,కే.మధులత,ఈ.సుమతి,వై. పున్నమ్మ,సిహెచ్. అరుణ జ్యోతి,వి.శీతామహాలక్ష్మి,బి.లలిత కుమారి,కృష్ణవేణి,ఆర్. సలోమి, వి.లక్ష్మి,జె.ప్రమీల ప్రశాంతి,చింతమ్మ, వెంకాయమ్మ,ఆర్.గృహలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నేత్రపర్వంగా శ్రీఆదిలక్ష్మీ నారాయణుల కళ్యాణం

గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త : స్థానిక అరుండల్‌పేటలోని శ్రీఅష్టలక్ష్మి సమేత శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం వారి 31వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో 2వ రోజు ఆలయ ప్రధానార్చకులు మర్రిపాటి ప్రసాద్ వారి బృందం ఆధ్వర్యంలో శ్రీఆది లక్ష్మి నారాయణుల కళ్యాణం వైభవంగా జరిగింది.ఉదయం నిత్యపూజలు,శ్రీచక్ర మేరుకు విశేష అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మర్రిపాటి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతిరోజు ఉదయం కళ్యాణాలు,సాయంత్రం సామూహిక కుంకుమ పూజలు జరుగుతాయని తెలుపుతూ అందరూ ఆహ్వానితులే నని ప్రతిఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకొని కళ్యాణాల్లో,కుంకుమపూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కోరారు.



# పద్మశ్రీ ఈమని శంకరశాస్త్రీ పురస్కార ప్రధానోత్సవ వేడుకలు

గుంటూరు కల్చరల్,ఫిబ్రవరి 24,ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్ లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఉదయం శ్రీ పద్మావతి




కళ్యాణ వేదికపై,సాయంత్రం 6గంటల నుండి అన్నమయ్య కళావేదికపై రామరాజు ఫౌండేషన్,రామరాజు ఇన్‌ఫ్రా డెవలపర్స్ అధినేత డాక్టర్ రామరాజు శ్రీనివాస్ దంపతుల ఆధ్వర్యంలో ప్రతి ఏడాది నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమం వీణాఝరి 4వ సంవత్సరం శ్రీపద్మావతి కళావేదికగా,సాయంత్రం అన్నమయ్య కళావేదికగా కార్యక్రమాలను నిర్వహించారు.ఉదయం కార్యక్రమాలను ఆలయ పాలకమండలి,సంస్థ అధినేత డాక్టర్ రామరాజు శ్రీనివాస్ దంపతులు కళాకారులు జ్యోతిప్రకాశంతో ప్రారంభించారు.8గంటల నుండి సాయంత్రం 4గంటల వరకు రాష్ట్ర,రాష్ట్రేతర కళాకారులు 8మంది మొదటిగా ఆర్.లక్ష్మీశ్రీనివాస్,అయ్యగారి సత్యప్రసాద్ దంపతులు,డివిఆర్ సీత,చిట్టా కార్తిక్,వి.లక్ష్మీగీత,కె.ఎస్.గోవిందరాజన్,శ్రీమతి కనకదుర్గ,వి.హరిప్రియ లు శ్రావ్యంగా పలు వాగ్గేయకారుల కీర్తనలను వీణలపై పలికించి సంగీతాభిమానులను అలరించారు.వీరికి మృదంగంపై బీరక నరేష్ బాబు,వి.బాలసుబ్రహ్మణ్యం,బి.శ్రీరావ్,ఘంటంపై ఎం.హరిబాబు,ఎన్.ఫణిభూషణ్,కె.అనిల్‌కుమార్ లు చక్కటి వాయిద్య సహకారాన్ని అందించి కచేరీలను రంజింపచేశారు.సాయంత్రం అన్నమయ్య కళావేదికపై పద్మశ్రీ ఈమని శంకరశాస్త్రి పురస్కార గ్రహీత ప్రముఖ వీణ విద్వాంసురాలు పారుపల్లి సుజన వీణ కచేరి జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో రామరాజు ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ రామరాజు శ్రీనివాసావు,ముఖ్యఅతిథులు విశ్రాంత ఐఏఎస్ కె.లక్ష్మీనారాయణ,ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ ఓలేటి పార్వతీశం,గౌరవాతిథులు ప్రముఖ సంగీత సాహితీవేత్త డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు,చైర్మన్ విభూశ ఫౌండేషన్ డాక్టర్ వంశీ రామరాజు,ఆలయ పాలకమండలి వారు పాల్గొని జ్యోతి ప్రకాశనంతో ప్రారంభించారు.అతిథులు సంస్థ వారు పారుపల్లి సుజనను పద్మశ్రీ ఈమని శంకరశాస్త్రి పురస్కార ప్రధానం చేసి ఘనంగా సత్కరించారు.అతిథులు మాట్లాడుతూ ఇటువంటి బృహత్తర కార్యక్రమానిన నిర్వహిస్తున్న రామరాజు శ్రీనివాసరావు దంపతులను కొనియాడారు.

# ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలు కళాశాల లలో ప్రవేశాలకు నోటిఫికేషన్

గుంటూరు విద్య ఫిబ్రవరి 24 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలు, జూనియర్ కాలేజీలు, నాగార్జునసాగర్ లోని డిగ్రీ కాలేజీలో విద్యార్థుల ప్రవేశం కొరకు 2025 26 సంవత్సరానికి రాష్ట్రవ్యాప్తంగా 50 ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశానికి 80 మంది చొప్పున, 6,7,8 తరగతులలో మిగిలిన సీట్లకు, ఏపీ ఆర్ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ ప్రవేశానికి, ఏపీ ఆర్ డిగ్రీ కళాశాల, నాగార్జునసాగర్ లో డిగ్రీ మొదటి సంవత్సరం చేరటానికి ఏప్రిల్ 24,2026 న ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాషా మరియు గురుకుల పాఠశాలల జిల్లా కన్వీనర్ ఎం రజిని ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా గుంటూరు



జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో పోస్టర్ ను ఆవిష్కరించారు. దరఖాస్తుదారులు మార్చి 31 సాయంత్రం ఐదు గంటల వరకు [illegible] వెబ్సైట్ ద్వారా పూర్తి వివరాలు తెలుసుకుని, దరఖాస్తు చేసుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మైనారిటీ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ శ్రీ పి సాంబశివరావు, మైనారిటీ బాలికల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి ఏ. బాలశ్రీ మరియు తాడికొండ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ డి. మధుసూదన రావు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే అరవిందబాబు

**నరసరావుపేట టౌన్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం మరియు డీఆర్ఆర్ ఇండోర్ స్టేడియంలో ప్రారంభమైన రాష్ట్ర స్థాయి లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ లో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు పాల్గొన్నారు. ఈ క్రీడా పోటీలను స్పీకర్ అయ్యన్న పాత్రుడు అధికారికంగా ప్రారంభించారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల కోసం మొత్తం 14



క్రీడా విభాగాల్లో మూడు రోజులపాటు పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ క్రీడా ఉత్సవంలో ఎమ్మెల్యే అరవింద బాబు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చదలవాడ మాట్లాడుతూ, ప్రజాప్రతినిధులు ప్రజాసేవతో పాటు ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టాలని, క్రీడలు శారీరక దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని అన్నారు. ఇటువంటి కార్యక్రమాలు ప్రజాప్రతినిధుల మధ్య స్నేహభావం, ఐక్యతను పెంపొందిస్తాయని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో ఈ తరహా క్రీడా కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పేర్కొన్నారు.

## విద్యార్థిపై దాడి ఘటనపై కేసు నమోదు



**నరసరావుపేట క్రైమ్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** స్థానిక ప్రకాష్ నగర్ లోని ఒక ప్రైవేటు స్కూల్లో సోమవారం పదో తరగతి చదువుతున్న షేక్. బషీర అనే విద్యార్థినిపై స్కూల్ ప్రిన్సిపాల్ అకారణంగా కొట్టారన్న ఘటనపై నరసరావుపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు అయ్యినట్లు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ సిఐ ఫిరోజ్ తెలిపారు. కేసుకు సంబంధించిన వివరాలను మంగళవారం విలేకరులకు తెలిపారు. బషీర చెల్లెలు,తమ్ముళ్లు అదే స్కూల్లో చదువుతున్నారని తెలిపారు. ఫీజు బకాయి ఉన్నందున ఆ అమ్మాయిని కొడుతున్నారని ఫీజులు కట్టలేక పోతే ప్రభుత్వ స్కూల్లో చదువుకోవచ్చుగా ఇక్కడ ఎందుకు అని మానసికంగా హింసించారని ఆరోపించారు.విద్యార్థినీ సోమవారం హాస్పిటల్ చేరి, గతంలో శిలార్ అనే టీచర్, సిబ్బంది కూడా కొట్టారని చెబుతూ స్టేట్మెంట్ ను రికార్డ్ చేసి తమకు పంపారన్నారు. వారి ఫిర్యాదు మేరకు తాము స్కూల్ ప్రిన్సిపాల్ , సిబ్బందిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం కేసు విచారణలో ఉందని, విచారణ అనంతరం బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సీఐ ఫిరోజ్ వివరించారు.

## విద్యుత్తు ఉద్యోగి కుటుంబానికి రూ.3 లక్షల సాయం

మాచర్ల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: మాచర్ల డివిజన్ విద్యుత్తు శాఖలో ఔట్‌సోర్సింగ్ ఆఫీస్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న షేక్ హుస్సేన్ ఈ నెల ఔట్‌సోర్సింగ్ ద్వారా ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మాచర్ల డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు నూతలపాటి సింగయ్య,



18న హఠాన్మరణం పొందారు. గత 13 సంవత్సరాలుగా సేవలందించిన ఆయనకు ఇద్దరు చిన్నపిల్లలు ఉన్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్తు శాఖలో పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగులు, షిఫ్ట్ ఆపరేటర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, మీటర్ రీడర్లు, కాంట్రాక్టర్లు కలిసి రూ.3 లక్షలు ఆర్థిక సాయాన్ని సేకరించారు. ఈ మొత్తాన్ని పల్నాడు జిల్లా విద్యుత్తు శాఖ సూపరింటెండెంట్ ఇంజినీరు డాక్టర్ ప్రత్తిపాటి విజయకుమార్ చేతుల మీదుగా కుటుంబానికి అందజేశారు. కుటుంబ సభ్యులకు డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు ఎ.రామయ్య, గురజాల డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు పూనూరి ఆనందరావు, అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ చంద్రశేఖర్, మాచర్ల రూరల్, డివిజన్ ఆఫీసు అసిస్టెంట్ ఇంజినీరు చేపూరి కోటేశ్వరరావు, లైన్ ఇన్‌స్పెక్టర్లు రామేశ్వరనాయక్, మంత్రునాయక్, జానీ, లైన్‌మెన్ రామకృష్ణ, జూనియర్ అసిస్టెంట్ నరహరి, ఆపరేటర్లు సైదయ్య, సైదారావు, కొండలు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఫైర్ మాక్‌డ్రిల్

**మాచర్ల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక సేవల శాఖ ఆధ్వర్యంలో మాచర్ల అగ్ని మాపక కేంద్రం విద్యార్థులు ఆసక్తిగా పాల్గొని ప్రశ్నలు అడిగారు. సిబ్బంది సమాధానాలు చెప్పారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ పాఠశాల




అధికారులు పట్టణంలోని గౌతమ్ పాఠశాలలో అగ్ని ప్రమాద భద్రతపై విస్తృతస్థాయి ఫైర్ మాక్ డ్రిల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ప్రమాద అవగాహన, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలనే దానిపై శిక్షణ ఇచ్చారు. మాక్ డ్రిల్ సందర్భంగా అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు గందరగోళానికి గురికాకుండా ప్రశాంతంగా భవనం బయటకు వెళ్లే విధానం, అత్యవసర మార్గాల ప్రాముఖ్యత, అగ్ని నిరోధక పరికరాల సక్రమ వినియోగం వంటి అంశాలపై సిబ్బంది ప్రత్యక్ష ప్రదర్శన ద్వారా వివరించారు. స్థాయిలో ఇలాంటి మాక్‌డ్రిల్ నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో అప్రమత్తత, ధైర్యం, సమయస్ఫూర్తి పెరుగుతాయన్నారు. అగ్ని ప్రమాదాలు ఎప్పుడు సంభవిస్తాయో చెప్పలేమని, ముందు జాగ్రత్తలు అత్యంత అవసరమన్నారు. కార్యక్రమంలో మాచర్ల అగ్నిమాపక సిబ్బంది ఎల్ఎఫ్ ఆర్ హుస్సేన్, వి.నాగేశ్వరరావు, ఎల్ఎఫ్ఏ వెంకటేశ్వర్లు, డ్రైవర్ పి.ఆంజనేయులు, ఫైర్‌మెన్‌లు బాలకృష్ణ, నాగిరెడ్డి, రాజశేఖర్, వీరాంజనేయులు, పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైకాపా ఒప్పిచర్ల గ్రామ కమిటీ అధ్యక్షునిగా ద్రోణాదుల శంకర్



**కారంపూడి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఒప్పిచర్ల గ్రామ కమిటీ వైసీపీ అధ్యక్షునిగా ద్రోణాదుల శంకర్ నియమితులయ్యారు. పార్టీలో క్రియాశీలక కార్యకర్తగా పనిచేస్తుండటంతో గ్రామ పార్టీ నాయకులు చర్చించి శంకర్‌ను అధ్యక్షునిగా నియమించారు. తన నియామకానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా వైసీపీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి, సీనియర్ వైసీపీ నాయకులు పంగులూరి వెంకట నరసయ్య, కారంపూడి మండల వైసీపీ అధ్యక్షులు కొంగర సుబ్రహ్మణ్యం, ఒప్పిచర్ల గ్రామ వైసీపీ పరిశీలకులు చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు వంకాయలపాటి పిచ్చయ్య, శ్రీనివాసరావు, పంగులూరి నరసింహారావులకు ధన్యవాదాలు తెలిపారు. శంకర్ నియామకం పట్ల పలువురు వైసీపీ నాయకులు, మండల వైసీపీ నాయకులు శంకర్‌ను అభినందించారు.

## మండాది వీరబ్రహ్మేంద్రస్వామికి ప్రత్యేక పూజలు



**వెల్దుర్తి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** మండల పరిధిలోని మండాది గ్రామంలో కొలువుదీరిన శ్రీపోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరుణాల మహోత్సవాన్ని పురస్కరించుకుని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సతీమణి శోభారాణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఉత్సవాల్లో ఆమె పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా గ్రామ పెద్దలు, కూటమి పార్టీల నాయకులు శోభారాణికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో ఆమె పాల్గొన్నారు. కార్యక్రమంలో యువనాయకుడు జూలకంటి అక్కిరెడ్డి, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టీటీడీకి ప్రత్యేక చట్టం...సీఎం ఆదేశాలపై హర్షం



**నరసరావుపేట, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త :** తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించి ప్రత్యేక చట్టం తేవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం పై తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు సౌరయ్య హర్షం వ్యక్తం చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. భవిష్యత్తులో తిరుమల తిరుపతి దేవస్థానానికి సంబంధించి తప్పు చేసిన వారిపై క్రిమినల్ చర్యలు తీసుకునేందుకు చట్టం తీసుకు రావాలని భావించటం సంతోషం అన్నారు. కల్తీ నెయ్యి వంటి అపచారాలు భవిష్యత్తులో జరగకుండా ఇటువంటి చట్టం ఎంతో దోహదపడుతుందన్నారు. దేశంలో అమృతసర్ స్వర్ణ దేవాలయానికి సైతం ప్రత్యేక చట్టం ఉందని ఈ సందర్భంగా నాగోతు సౌరయ్య గుర్తు చేశారు. ముఖ్యమంత్రి తీసుకునే ఇటువంటి నిర్ణయాలు, తిరుపతి పవిత్రతపై వారు చేసే ఆలోచనలు,దేవదేవుడు పట్ల తెలుగుదేశం పార్టీకి, కూటమి ప్రభుత్వానికి భక్తికి, చిత్తశుద్ధికి నిదర్శనం అన్నారు. ప్రత్యేక చట్టానికి సంబంధించి అధ్యయనం చేయడంతో పాటు త్వరలోనే అమల్లోకి కూటమి ప్రభుత్వం తీసుకు వస్తుంది అన్నారు. ఇప్పటికే కల్తీ నెయ్యికి సంబంధించి లోపాలు గుర్తించటం బాధ్యులైన వారిని శిక్షించేందుకు ప్రభుత్వం ఏకసభ్య విచారణ కమిటీని నియమించటం జరిగిందన్నారు. ఇందుకు సుప్రీంకోర్టు సైతం అనుమతి ఇవ్వటం హర్షించదగిన పరిణామం అన్నారు . అదేవిధంగా తిరుమల తిరుపతిలో అన్య మతస్తులు ప్రవేశానికి సంబంధించి డిక్లరేషన్ తప్పనిసరి చేస్తూ నిర్ణయం తీసుకోవడం ఆహ్వానించదగిన పరిణామం అన్నారు. తిరుమల తిరుపతి ప్రసాదంలో కల్తీ నెయ్యి వ్యవహారం పై వైయస్సార్సీపి పార్టీ నాయకులు చేస్తున్న అవాస్తవ ప్రచారాలు ఇప్పటికైనా నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ప్రతిరోజు తిరుపతి దేవాలయానికి సంబంధించి ఏదో ఒక అబద్దాన్ని ప్రజలలోకి తీసుకువెళ్లి అప్రతిష్ట పాలు చేసేందుకు ప్రయత్నించటం దుర్మార్గమన్నారు. వివేకవంతులైన ఆంధ్ర రాష్ట్ర ప్రజలు ఇటువంటి కుట్రలను గమనిస్తున్నారని, వారు వాస్తవాలను కచ్చితంగా తెలుసుకుంటారని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి నాగోతు సౌరయ్య నాయకులు పాల్గొన్నారు.

## మీ సమస్యలు మీ గ్రామంలోనే పరిష్కరిస్తాం : ఎమ్మెల్యే ప్రవీణ్

**పెదకూరపాడు,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** పొడపాడు గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పర్యటించారు. ప్రజల వద్దకు ప్రవీణ్ వంద రోజులు 100 గ్రామాలు కార్యక్రమం పొడపాడు గ్రామంలో నిర్వహించారు.మీసమస్యను మీ




గ్రామంలోనే పరిష్కరించేందుకు అన్ని శాఖల అధికారులతో మీ ముందుకు వచ్చామని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు.కార్యాలయాల చుట్టూ ప్రదక్షణ చేసే పని లేకుండా ఈకార్యక్రమంలో ఇచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటున్నా మన్నారు ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు ఏటుకూరు బ్రహ్మయ్య, మండల టిడిపి నాయకులు గ్రామ టిడిపి నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## లేగ దూడల ప్రదర్శన

**పెదకూరపాడు,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** లగడపాడు గ్రామంలో రాష్ట్రీయ గోకుల్ మిషన్ లో భాగంగా లెగా దూడల ప్రదర్శన నిర్వహించారు. ఈ



కార్యక్రమమును డాక్టర్ వై సుధాకర్ గ్రామ సర్పంచ్ నాగేశ్వరరావు గ్రామ పెద్దలు శివ రామకృష్ణ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో 34 మంది రైతులు పాల్గొన్నారు మోతం 53 దూడలు ప్రదర్శించారు. ఈ కార్యక్రమములో మంచి మేలు జాతి ముర్రా దూడలు ఒంగోలు దూడలు గుర్తించి 1,2, 3 బహుమతులు అందించారు. ఈ కార్యక్రమములో డాక్టర్ కె శివ సారథి ఎడి ఎవిహెచ్ పెదకూరపాడు, డాక్టర్ కె వెంకటరామయ్య ఎడి, ఎవిహెచ్ అమరావతి, డాక్టర్ వి రాము విఎస్ విడి గారపాడు, డాక్టర్ ఎస్ కె బషీర్ , విఎస్ విడి క్రోసూరు, డాక్టర్ కె శివకుమారి విఎస్, విడి 75 త్యాల్లూరు, డాక్టర్ టి ప్రభావతి, నరుకుళ్లపాడు, సిబ్బంది పాల్గున్నారు.

## మహిళా దినోత్సవ సభను జయప్రదం చేయండి

### -ఏపీజిఈఏ అధ్యక్షులు శిఖా శాంసన్

**క్రోసూరు( ఫిబ్రవరి 24, ప్రభాతవార్త ) :** మార్చి ఏడవ తేదీన విజయవాడలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేఆర్ సూర్యనారాయణ నేతృత్వంలో చిన వివిధ అంశాలపై నిష్ణాతులైన మహిళలయితే ప్రజెంటేషన్ తో పాటు పానెల్ వారీగా చర్చలు నిర్వహించటం జరుగుతుందన్నారు. వేద కాలం నుండి నేటి కాలం వరకు మహిళ ల నిరంతర యాత్ర, పని ప్రదేశంలో గౌరవం



జరిగే మహిళా సదస్సును జయప్రదం కోరుతూ మంగళవారం పల్నాడు జిల్లా క్రోసూరు మండలం, క్రోసూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో క్రోసూరు తాలూకా యూనిట్ అధ్యక్షులు శిఖా శాంసన్ ద్వారా ఆహ్వాన కరపత్రములను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా శాంసన్ మాట్లాడుతూ మహిళా ఉద్యోగులు ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం "మహిళా శ్రేయసే సమాజ పురోగతి, మహిళా సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది" అన్న నినాదాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళలకు సంబంధం కాపాడే చట్ట రక్షణలు మరియు ఇతర చట్టపరమైన హక్కులు, ఆధునిక సమాజంలో మహిళల సాధికారత, ఒత్తిడిని జయించి ఆరోగ్యంగా నిలిచిన మహిళలే నిజమైన విజేత స్వీయ సంరక్షణకై మార్గాలు, అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క విశిష్టత తదితర అంశాలపై ఛానల్ వారీగా చర్చలు నిర్వహించడం జరుగుతుందని ఏపిజిఈ ఏ క్రోసూరు తాలూకా యూనిట్ అధ్యక్షులు శిఖా శాంసన్ పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రెటరీ బండి రత్తయ్య, యూనియన్ నాయకులు శివుడు, నాగమల్లేశ్వరరావు, అంజమ్మ, ఫాతిమా, కామేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## 22ఎ కింద చేర్చిన భూములకు విముక్తి ముదావహం : యాగంటి

మాచర్ల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చిన తర్వాత గత వైసీపీ ప్రభుత్వంలో నిబంధనలకు విరుద్ధంగా 22ఎ కింద చేర్చిన భూములకు



విముక్తి కలిగించాలని నిర్ణయం తీసుకోవడం ముదావహమని టీడీపీ సీనియర్ నాయకులు యాగంటి మల్లికార్జునరావు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల నుంచి పేద, మధ్య తరగతి ప్రజల ఇళ్ల స్థలాలు, పంట భూములు 22ఎ కింద ఉండిపోయాయని, 2019లో వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత కూటమి నాయకుల మీద కక్ష సాధింపులో భాగంగా వారికున్న భూములనరు కూడా 22ఎ కింద చేర్చిన ఘనత వైసీపీ పార్టీదే అని వెల్లడించారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తాడేపల్లి ప్యాలెస్ పక్కన హెలిప్యాడ్ నిర్మాణానికి రైతు భూమి ఇవ్వనందున అధికార అహంకారంతో ఆ రైతు భూమిని 22ఎ కింద చేర్చి హెలిప్యాడ్ నిర్మించి వాడుకున్న ఘనత వైసీపీదే అన్నారు. ఇలాంటివి రాష్ట్రంలో వైసీపీ నాయకులు వారికి ఇష్టం లేని వ్యక్తుల వ్యవసాయ భూములను ఇళ్లస్థలాలను, కూటమి నాయకుల భూములను కక్ష సాధింపులో భాగంగా 22ఎ కింద చేర్చి ప్రజలను ఇబ్బంది పెట్టి మానసిక వేదనకు గురిచేశారన్నారు. 22ఎ భూములను నిబంధనల ప్రకారం తొలగించే అధికారం నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే ఆర్డీవో అధికారికి ఇవ్వడం రాష్ట్ర ప్రజలందరికీ చాల సౌకర్యమైన నిర్ణయమని యాగంటి వెల్లడించారు. సడలించిన నూతన నిబంధన ప్రకారం కూటమి ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని రాష్ట్ర ప్రజలందరికీ ఉపయోగపడేలా చేసి రాష్ట్ర ప్రజల అభిమానాన్ని పొందాలని రాష్ట్ర రెవెన్యూ అధికారులను యాగంటి కోరారు.

## కురుగుంట్ల పిచ్చిరెడ్డి మాస్టారుకు గోపిరెడ్డి నివాళి

రొంపిచర్ల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త : రొంపిచర్ల మండలానికి చెందిన ప్రముఖ ఉపాధ్యాయులు కురుకుంట్ల పిచ్చిరెడ్డి మాస్టారుకు మంగళవారం వైయస్సార్సీపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి నివాళులర్పించారు. పిచ్చిరెడ్డి మాస్టారు దశదిన కార్యక్రమంలో పాల్గొని వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రొంపిచర్ల మండలంలోని సంతగుడిపాడు గ్రామానికి చెందిన పిచ్చిరెడ్డి మాస్టారు సేవలు గ్రామ ప్రజలు ఎప్పుడు మరువలేరన్నారు. గ్రామానికి చెందిన ఎందరో విద్యార్థులను ఉన్నత స్థానాలలో ఎదిగేందుకు పిచ్చిరెడ్డి మాస్టారు మార్గదర్శక నిలిచారని తెలియజేశారు. సంతగుడిపాడు గ్రామంతో పాటు మండలంలో పలువురికి ఆయన సూచనలు సలహాలు అందించే వారిని తెలిపారు. తమ పార్టీ మండల కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహిస్తున్నకురుగుంట్ల శ్రీనివాస్ రెడ్డి తండ్రిగారైన కురుగుంట్ల పిచ్చిరెడ్డి (హెడ్ మాస్టర్) ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం



జరిగిందన్నారు. వారి ఆదర్శాలను కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తో పాటు,వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

### ఆర్టీసీ బస్టాండ్‌లో డాక్టర్ రామలింగారెడ్డి వైద్యశాల ఆధ్వర్యంలో

## ఉచిత నేత్ర వైద్య శిబిరం

**నరసరావుపేట టౌన్,ఫిబ్రవరి24 ప్రభాతవార్త :** నరసరావుపేట ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ లో మంగళవారం



మానవ సేవ చారిటబుల్ ట్రస్ట్, డాక్టర్ రామలింగ రెడ్డి మ్యాక్సీ విజన్ హాస్పటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. శిబిరాన్ని ఆర్టీసీ డిఎం బి. శ్రీనివాసరావు, జిల్లా ప్రజా రవాణా అధికారి అజిత కుమారి, డాక్టర్ శాంతిశ్రీ ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యులు, వారి సిబ్బంది ఆర్టీసీ డ్రైవర్స్, కండక్టర్స్, సిబ్బందికి, ప్రయాణికులకు నేత్ర పరీక్షలు నిర్వహించి, పలు సూచనలు చేశారు. హాస్పటల్ సీనియర్ వైద్యులు డాక్టర్ రామలింగారెడ్డి, డాక్టర్ చెంచు రెడ్డి కంటి చూపు పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేశారు. కంటి జబ్బుల పట్ల నిర్లక్ష్యంగా ఉండకూడదని హెచ్చరించారు. నరసరావుపేట పట్టణం తో పాటు పలు ప్రాంతాలలో డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్సీ విజన్ హాస్పిటల్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు వంకాయలపాటి రవి, సభ్యులు డాక్టర్ అబ్దుల్ సలాం, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

### కౌలు రైతుల డిమాండ్ల సాధనకు

## 30 గంటల దీక్షలతో పోరాటం

రొంపిచర్ల,ఫిబ్రవరి 24 ప్రభాతవార్త::ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకం కింద పెట్టుబడి సాయం అందించాలని, బడ్జెట్లో పెండింగ్ ప్రాజెక్టుల కోసం 15 శాతం నిధులు కేటాయింపు రాయితీ రుణాలు కౌలు రైతులకు ఇవ్వాలని ఏపి కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో సోమవారం గాంధీ పార్క్ ధర్నా చౌక్ వద్ద చేపట్టిన 30 గంటల నిరవదిక దీక్షలు మంగళవారంవిజయవంతంగా ముగిశాయి.ఈ సందర్భంగా సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి వై. రాధాకృష్ణ మాట్లాడుతూ పెట్టుబడి సాయం రూ 20 వేలు కౌలు రైతులకు ఇవ్వాలని రైతుల రక్షణ కోసం కొత్త కౌలు చట్టం తీసుకురావాలని గుర్తింపు కార్డులు, పంట రుణాలు, నష్టపరిహారాలు అందేలాచూడాలన్నారు. సీనియర్ నాయకులు గద్దె చలమయ్య మాట్లాడుతూ పల్నాడు, ప్రకాశం జిల్లాలను సస్యశ్యామలం చేసే వరికపూడిశెల ఎత్తిపోతల పథకం దశాబ్దాలుగా పెండింగ్ లోఉందన్నారు. వంకాయలపాటి శివ నాగరాణి మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా అధిక ధరలకు అమ్ముతున్నా ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు.రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి ఇస్తున్న భరోసాతో ఎటువంటి భద్రత రాదన్నారు.వ్యవసాయ శాస్త్రవేత్తల సిఫార్సులను పరిచయమైన పెట్టి వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని మండిపడ్డారు. కేరళ తరహా తరహా విధానాలు, స్వామి నాథన్ కమిటీ సిఫార్సులు అమలు, విమోచన చట్టం చేయాలన్నారు. నాయకులు జి.పిచ్చారావు, కామినేని రామారావు, జి రవిబాబు,కె.ఆంజనేయులు, ఎం.ఆంజనేయులు, పి.మహేష్, టి హనుమంతరావు, అమరలింగేశ్వరరావు, గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.



## నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



**నిజాంపట్నం, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త):** మండలంలోని కోసూరివారిపాలెం ఆర్అండ్బి రోడ్ నుంచి చింతరేవు వరకు నిర్మిస్తున్న రోడ్ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని జడ్పిటిసి నర్రా సుబ్బయ్య అన్నారు. మంగళవారం ఆయన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సకాలంలో సిసి రోడ్ నిర్మాణం పూర్తి చేయాలని కోరారు. రహదారి నిర్మాణం వల్ల రెండు గ్రామాల ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తెదెపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా వార్త



## 27న గుంటూరులో జాబ్ మేళా

**భట్టిప్రోలు(రేపల్లె), ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త):** జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదీ ఉదయం 10 గంటలకు గుంటూరులోని కలెక్టర్ బంగ్లా ఎదురు ఐటి అతిథిగృహంలో జాబ్ మేళా కార్యక్రమం జరుగుతుందని జాబ్స్ కోఆర్డినేటర్ డిఆర్డిఎ అధికారి సిహెచ్.అరుణ్ మంగళవారం తెలిపారు.కాఫీ డే సంస్థ 150 టీం సభ్యులను ఎంపిక చేసేందుకు ఇంటర్వ్యూలు జరుగుతాయని చెప్పారు.నెల జీతం రూ.15 వేల నుంచి రూ.17 వేల వరకు ఉంటుందని ఆయన పేర్కొన్నారు.అభ్యర్థులు తమ విద్యార్హత సర్టిఫికెట్లు,రేషన్ కార్డు, ఆధార్ కార్డు జిరాక్స్,ఫోటోలతో హాజరు కావాలని,పూర్తి వివరాలకు ఫోన్(7207218883)లో సంప్రదించాలని ఆయన కోరారు.

# ఇంటర్ పరీక్షలకు పటిష్ట బందోబస్తు

-పరీక్షా కేంద్రాల వద్ద భారీ బందోబస్తు
-ఎస్పీ బి.ఉమా మహేశ్వర్ ఆదేశాలతో రంగంలోకి పోలీసులు
-జిరాక్స్ సెంటర్లు బంద్.. కట్టుదిట్టమైన నిఘా..

**బాపట్ల, ఫిబ్రవరి 24. ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా మంగళవారం నుంచి ప్రారంభమైన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సర పరీక్షలు ప్రశాంతంగా సాగేలా పోలీస్ శాఖ పటిష్ట చర్యలు చేపట్టింది. జిల్లా ఎస్పీ బి. ఉమా మహేశ్వర్ఆదేశాల మేరకు ప్రతి పరీక్షా కేంద్రం వద్ద భారీ బందోబస్తును



ఏర్పాటు చేశారు. విద్యార్థులు ఎటువంటి ఆందోళన చెందకుండా, ఆహ్లాదకర వాతావరణంలో పరీక్షలు రాసేలా పోలీసులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్షల నేపథ్యంలో ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలోని డీఎస్పీలు, సీఐలు, ఎస్సైలు క్షేత్రస్థాయిలో పర్యటించారు. స్వయంగా పరీక్షా కేంద్రాలను సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ముఖ్యంగా పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ఉన్న జిరాక్స్ షాపులు, ఇంటర్నెట్ సెంటర్లు పరీక్షలు ముగిసే వరకు మూసివేసేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా నిఘా పెంచారు.పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు ఇతర ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్నట్లు పోలీస్ యంత్రాంగం తెలిపింది. పరీక్షలు పూర్తయ్యే వరకు ఇదే తరహాలో పటిష్ట బందోబస్తు కొనసాగుతుందని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

# సిఎంఆర్ఎఫ్‌తో ఆర్థిక ప్రయోజనం

**రేపల్లె, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని పేద,మధ్య తరగతి ప్రజల వైద్య ఖర్చుల నిమిత్తం అప్పుల సమస్య ఎదుర్కోకూడదనే ఆలోచనతో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక ప్రయోజనాన్ని చేకూరుస్తున్నదని రేపల్లె నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకుడు అనగాని శివప్రసాద్ చెప్పారు.రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆదేశానుసారం మంగళవారం రేపల్లె టిడిపి క్యాంప్ కార్యాలయంలో 29 మంది లబ్ధిదారులకు రూ.19 లక్షల 9 వేల 257 విలువైన సిఎంఆర్ఎఫ్ చెక్కులు,ఎల్ఓసిలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అనగాని శివప్రసాద్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యప్రమాణాలను పరిరక్షించేందుకు కూటమి ప్రభుత్వం లక్ష్యంతో పనిచేస్తున్నదని తెలిపారు.రేపల్లె నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ముఖ్యమంత్రి సహాయనిధి అందుతున్నదని ఆయన



చెప్పారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు జి.వి.నాగేశ్వరరావు, అజయ్‌కుమార్,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## భట్టి ప్రోలు రైతుబజారు ఏర్పాటుకు పరిశీలన

**భట్టిప్రోలు(రేపల్లె), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** భట్టిప్రోలు వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతుల బజారు ఏర్పాటు చేసేందుకు అవసరమైన



స్థలాన్ని మార్కెటింగ్ శాఖ ఇంజనీరింగ్ విభాగం డిఇ హరనాథ్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో ఒక రైతు బజారు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయించారన్నారు.మార్కెట్ యార్డు ఛైర్మన్ జి.జి.వి.పూర్ణకుమారి,వేమూరు శాసనసభ్యుడు నక్కా ఆనందబాబు సూచనల ప్రకారం భట్టి ప్రోలులో రైతు బజారు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.నియోజకవర్గ కేంద్రమైన వేమూరులో వ్యవసాయ మార్కెట్ యార్డు దూరంగా ఉందని, ప్రజలందరికీ అందుబాటుగా భట్టి ప్రోలు వ్యవసాయ మార్కెట్ యార్డు ఉన్నందున రైతుబజారుకు అవసరమైన స్థలం కొలతలు తీసుకోవడం జరిగిందని ఆయన వివరించారు.ప్రారంభంలో 10 నుంచి 15 దుకాణాల సముదాయాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు.అనంతరం ప్రజల డిమాండ్‌ను బట్టి దుకాణాల సముదాయాన్ని పెంపుదల చేస్తామన్నారు.రైతు బజారు దుకాణాల సముదాయం ఏర్పాటుకు అవసరమైన అంచనాలను రూపొందించి ప్రభుత్వానికి నివేదిస్తామని నిధులు విడుదలైన వెంటనే నిర్మాణ పనులు చేపడతామని హరనాథ్‌రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎఇ రాజారావు,వేమూరు మార్కెట్ యార్డు కార్యదర్శి ఆంజనేయసింగ్,సిబ్బంది పాల్గొన్నారు.

# రీ సర్వే విధుల్లో అలసత్వం వద్దు

-డిప్యూటేషన్లు తక్షణమే రద్దు చేయండి
-వీడియో కాన్ఫరెన్స్‌లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్ ఆదేశం

**బాపట్ల, ఫిబ్రవరి 24. ప్రభాతవార్త:** రాష్ట్రంలో భూ రీసర్వే జరుగుతున్న గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న ఉప తహసీల్దార్లు, సర్వేయర్ల డిప్యూటేషన్లను తక్షణమే రద్దు చేయాలని జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి



ప్రసాద్ స్పష్టం చేశారు. మంగళవారం రాష్ట్ర రాజధాని నుంచి రెవెన్యూ అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సర్వేయర్లు తప్పనిసరిగా కేటాయించిన గ్రామాల్లోనే ఉంటూ సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీలో జాప్యం జరగకూడదని, ఐవీఆర్ఎస్ ఫీడ్‌బ్యాక్‌లో ప్రభుత్వ సేవలు మెరుగ్గా ఉండేలా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రజలకు వాస్తవ లబ్ధి చేకూరేలా యంత్రాంగం పనిచేయాలన్నారు.రాష్ట్రంలో బాపట్ల జిల్లాకు 5వ స్థానంజిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి. మాట్లాడుతూ, ప్రస్తుతం జిల్లాలోని 10 గ్రామాల్లో రీసర్వే పనులు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు.జిల్లాలో మొత్తం 6,400 పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకోగా, ఇప్పటి వరకు 1,287 మందికి అందజేశామని తెలిపారు. మిగిలిన పుస్తకాలను సకాలంలో పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈకేవైసీ ప్రక్రియలో 68.32 శాతంతో బాపట్ల జిల్లా రాష్ట్రంలోనే 5వ స్థానంలో నిలిచిందని కలెక్టర్ వెల్లడించారు.ఈ సమావేశంలో సీసీఎల్ఏ ముఖ్య కమిషనర్ జయలక్ష్మి, జిల్లా నుంచి జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట, భూ రికార్డుల ఏడీ శేషగిరిరావు, కలెక్టరేట్ సెక్షన్ సూపర్వైజర్ షఫీ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీ వల్ల ప్రయోజనం

**నిజాంపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్తః** ఎన్ఆర్ఇజిఎస్ పథకం ద్వారా చేస్తున్న పనులలో అవినీతి జరగకుండా ఉండేందుకు సామాజిక తనిఖీ నిర్వహిస్తునా న్నరని డ్వామా పిడి విజయలక్ష్మి మ్మ అన్నారు. మంగళవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఎన్ఆర్ఇజిఎస్ సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎక్కడైనా అవినీతి





జరిగితే తనిఖీలో వెల్లడవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎపిడి పద్మా, సీనియర్ నాయకుడు మోపిదేవి హరనాథ్, జడ్పిటిసి నర్రా సుబ్బయ్య, ఎంపిడిఓ నాగలక్ష్మి, క్యూసి సతీష్, ఎస్ఆర్పి నాగరాజు, ఎపిఓ జయచంద్ర, టిఎ జాఫర్, ఫీల్డ్ అసిస్టెంట్లు, పాల్గొన్నారు.

## 28న మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

**రేపల్లె, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** పురపాలక సంఘం సమావేశపు హాలులో ఈ నెల 28వ తేదీ ఉదయం 11 గంటలకు కౌన్సిల్ సమావేశం జరుగుతుందని రేపల్లె మున్సిపల్ ఛైర్‌పర్సన్ కట్టా మంగ తెలిపారు.మంగళవారం ఆమె మాట్లాడుతూ సాధారణ సమావేశంలో 13 అంశాలపై చర్చించి ఆమోదించాల్సి ఉంటుందన్నారు.విధిగా కౌన్సిల్ సభ్యులు,కో ఆప్షన్ సభ్యులు,అధికారులు హాజరు కావాలని ఆమె కోరారు.

## అంబులెన్స్‌లకు సర్కారు ధరలే ఉండాలి

-రేట్ల పట్టిక పోస్టర్ ఆవిష్కరణ

**బాపట్ల, ఫిబ్రవరి 24. ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రైవేట్ అంబులెన్స్ యజమానులు ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారమే ఛార్జీలు వసూలు చేయాలని, అంతకు మించి నయాపైసా అదనంగా అడిగినా సహించేది లేదని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో అంబులెన్స్ రవాణా ఛార్జీల వివరాలతో కూడిన పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ అధిక ధరలు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి అంబులెన్స్‌లో ప్రభుత్వం నిర్ణయించిన ధరల పట్టిక స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలన్నారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా అధిక ఛార్జీలు



డిమాండ్ చేస్తే బాధితులు తక్షణమే 7702806804 అనే టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని కలెక్టర్ సూచించారు. వీటితో పాటు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారిలేదా సంబంధిత అధికారులకు కూడా రాతపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ విజయమ్మ, డిసిహెచ్ డాక్టర్ పద్మవతి, డిఆర్డిఎ పీడీ సింగయ్య మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## అమెరికాలో విద్య, ఉద్యోగవకాశాలు పెరుగుతాయి

**భట్టిప్రోలు(రేపల్లె), ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** భవిష్యత్‌లో విద్య,ఉద్యోగవకాశాలు అమెరికాలో పెరుగుతాయని నార్త్ అమెరికా ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి కె.జయరాం చెప్పారు.మంగళవారం



మండలంలోని పెదపులిర్రు పంచాయతీ శివారు గుత్తావారిపాలెంలో అమెరికా తానా మాజీ అధ్యక్షుడు నాదెండ్ల గంగాధర్ గృహంలో జరిగిన శుభ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కారణంగా భారతదేశ విద్యార్థులకు విద్యను అభ్యసించడం కఠినతమైందన్నారు.అలాగే ఉద్యోగవకాశాలు తగ్గాయని చెప్పారు.భారతదేశ యువత అధైర్యపడరాదని రానున్న రోజులలో విద్యార్థులకు విద్య,ఉద్యోగవకాశాలు ఆశాజనకంగా ఉంటాయని జయరాం తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ పరుచూరి ఆంజనేయులు,గుత్తా వెంకటరత్నం, నల్లూరి వెంకటరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిశీలించిన వైద్యాధికారి

**తెనాలి మున్సిపాలిటీ, ఫిబ్రవరి 24,(ప్రభాతవార్త):** పట్టణంలోని పద్మశాలి పేటలో ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ప్రయోగశాలను మంగళవారం పరిశీలించి, కీటక జనిత వ్యాధుల తీవ్రత , క్షేత్రస్థాయిలో సేకరించిన రక్తపూతల నమూనాలను వారంనకు రెండు పర్యాయములు ప్రయోగశాలకు పంపించుచున్నది లేనిది తదితర అంశములను క్షుణ్ణంగా పరిశీలించి తగు సూచనలు,సలహాలను ల్యాబ్ టెక్నీషియన్ కు తెలియజేయడం జరిగినదని వైద్యాధికారి డాక్టర్ దివి కిషోర్ కుమార్,పట్టణ సబ్ యూనిట్ అధికారి శ్రీకంఠ ఉమాకాంత్, యుఎల్ బి ఆరోగ్యవిస్తరణాధికారి అందె



బాలచంద్రమౌళి తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మలేరియా సూపర్వైజర్ దీపాల శ్రీనివాసరావు,ల్యాబ్ టెక్నీషియన్ ఆరె శ్రీవిద్య , డీఈవో శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## చదువులో వెనకబడి డి-గ్రేడ్ పిల్లల పట్ల శ్రద్ధ వహించాలి

**నిజాంపట్నం, ఫిబ్రవరి 24, ప్రభాతవార్తః** చదువులో వెనకబడిన విద్యార్థుల పట్ల ఉపాధ్యా



యులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని డిఇఓ డి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండలంలోని వివిధ జడ్పి ఉన్నతపాఠశాలలు, గురుకుల పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెబుతున్న పాఠ్యాంశాలు ఆర్థంకాకపోతే మరొసారి అడిగి తెలుసుకోవాలన్నారు. విద్యార్థులు శ్రద్ధగా చదవాలని కోరారు. డి గ్రేడ్ విద్యార్థుల ఇళ్ళకు వెళ్ళి విద్యార్థులతో, తల్లిదండ్రులతో మాట్లాడారు. సోమవారం రాత్రి నిజాంపట్నంలోని గురుకుల పాఠశాలలో బస చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇఓలు శోభాచంద్, శేషుగోపాలం, ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బాపట్ల వ్యవసాయ కళాశాలకు వర్సిటీ హోదా కల్పించాలి

**బాపట్ల, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** ఏడు దశాబ్దాల సుదీర్ఘ చరిత్ర కలిగిన బాపట్ల వ్యవసాయ కళాశాలను విశ్వవిద్యాలయ స్థాయికి పెంపొందించాలని 19651969 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సంఘం ప్రభుత్వాన్ని కోరింది. సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని, తమ సేవలను వినియోగించుకోవాలన్నారు. సమ్మేళనంలో భాగంగా కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి. ప్రసూన రాణితో పాటు డా. కె. సుశీల, డా. వి. సీతారాంబాబు,



మంగళవారం కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ముగింపు సభలో పూర్వ విద్యార్థులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. బాపట్ల వ్యవసాయ కళాశాల ఎందరో మేధావులను, శాస్త్రవేత్తలను దేశానికి అందించిందని కొనియాడారు. విశ్వవిద్యాలయ హోదా పొందేందుకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు, అర్హతలు ఈ కళాశాలకు ఉన్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. కళాశాల అభివృద్ధికి తమ వంతు డా. డి. రమేష్, డా. టి. శ్రీనివాసరావు తదితర అధ్యాపకులను పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. విద్యార్థుల్లో వ్యవస్థాపకత నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ.ఎల్. పియూనిట్ల ద్వారా అందిస్తున్న శిక్షణపై వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విభాగాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్న డాక్టర్ ప్రసూన రాణిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు డి. పాపిరెడ్డి, వెంకట్రామయ్య, రామమోహనరావు, పెద్దిరెడ్డి, నాగిరెడ్డి మరియు ప్రస్తుత అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపోల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసన

**రేపల్లె, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** ఆర్టీసీ డిపోలను ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టే కుట్రకు వ్యతిరేకంగా ఎన్ఎంయుఎ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మంగళవారం రేపల్లె ఆర్టీసీ డిపో ఎదుట ఆర్టీసీ కార్మికులు నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఉదయం 4 గంటలకు విధులను ప్రారంభించిన సమయం నుంచి ఎరుపు రంగు బ్యాడ్జీలు ధరించి మధ్యాహ్న సమయంలో ధర్నా చేశారు.ఆర్టీసీ ఆస్తుల ప్రైవేటీకరణను నిలిపివేయాలని, పినాకిల్ సంస్థకు డిపోల కేటాయింపు వలన కార్మికులకు ద్రోహం చేస్తున్నదని,ఆర్టీసీ డిపోలను ప్రైవేటీ వ్యక్తులకు అప్పగించరాదని,సిబ్బందిని మార్చడం ఆపండి,ఉద్యోగ భద్రత కల్పించాలని,నేషనల్ మజ్దూర్ యూనియన్ అసోసియేషన్ జిందాబాద్ అనే నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో రేపల్లె డిపో అధ్యక్షుడు జి.శ్రీనివాసరావు, డివిజన్ కార్యదర్శి కెఎస్.రావు,వాకా నారాయణ,రమణ, గోపి,శ్రీహరి, శ్రీధరరావు, అంజయ్య, అంతర్వేది, సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు రూ.1000 ప్రోత్సాహక బహుమతి అందజేత

**పెదనందిపాడు, ఫిబ్రవరి 24, (ప్రభాతవార్త)** పదవ తరగతి విద్యార్థులు కష్టపడి ఇష్టపడి చదివి పబ్లిక్ పరీక్షల్లో మంచి మార్కులు సాధించి తమ జీవితాలకు ఉత్తమమైన మార్గాలను ఎంచుకోని తాము చదువుకున్న పాఠశాలకు మంచి పేరు





తేవాలని.పెదనందిపాడు మాజీ జెడ్పిటిసి కొప్పర్రు నివాసి బత్తిని శారద అన్నారు. కొప్పర్రు జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో మంగళవారం ఆ పాఠశాలలో 100 హాజరైన విద్యార్థులకు గ్రామ పెద్దలు దాతలు జాష్టి రమేష్, మాజీ జడ్పీటీసీ బత్తిని శారద. శాఖమూరి సీతారత్నం. సురేష్ బాబు ఒక్కొక్క విద్యార్థికి ప్రోత్సాహక బహుమతులు కింద వెయ్యి రూపాయలు చొప్పున నగదు అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 16 నుంచి జరగబోయే పరీక్షల నిమిత్తం 10 వ తరగతి విద్యార్థులకు పలు సలహాలు సూచనలు అందించారు మంచి ప్రణాళిక తో చదివి మంచి స్కోర్ సాధించాలి అని మార్గ దర్శకత్వం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల కు రాబోయే 2నెలలకు మధ్యాహ్నం భోజనంలో ఉచితంగా పెరుగు అందిస్తామని బత్తిని శారదా పేర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని దొప్పలపూడి అరుణకుమారి మాట్లాడుతూ తమ పాఠశాల అభివృద్ధికి దాతలు ఇస్తున్న సహకారం మరువ లేనిదని. ఈ సందర్భంగా ప్రతి ఒక్క దాతకు తమ పాఠశాల తరుపున కృతజ్ఞతలు. ధన్యవాదములు తెలియ చేసారు.

## విద్యార్థులకు గాయిటర్ వ్యాధి పరీక్షలు

**రేపల్లె, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** పట్టణంలోని అర్బన్ హెల్త్‌సెంటర్ ఆధ్వర్యంలో 15వ వార్డు సంజీవయ్య ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మంగళవారం వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఎస్.రమేష్ మాట్లాడుతూ ఆహారంలో అయోడిన్‌తో కూడిన ఉప్పును తీసుకుంటే ప్రయోజనం ఉంటుందన్నారు. ప్రధానంగా ఆహారంలో అయోడిన్ లోపం ఏర్పడితే మెడ ముందు



భాగంలో ఉండే థైరాయిడ్ గ్రంధి అసాధారణంగా ఉబ్బుతుందని,పరిమాణం పెరిగే లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు.ఆహారం మింగడంలోనూ శ్వాస పీల్చుకోవడంలోనూ ఇబ్బందులు కలుగుతాయన్నారు.గాయిటర్ వ్యాధి పరీక్షలలో భాగంగా 27 మంది విద్యార్థుల నుంచి సేకరించిన శాంపిల్స్‌ను బాపట్ల వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయానికి పంపుతున్నట్లు రమేష్ చెప్పారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ప్రభాకర్, ఎఎన్ఎంలు,ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ వర్కర్లు,హెల్పర్ల నిరసన

**రేపల్లె, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** అంగన్‌వాడీలకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లిస్తూ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ మంగళవారం రేపల్లెలోని ఐడిసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట సిఐటియు,ఎఐటియుసి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ వర్కర్లు హెల్పర్లు రిలే నిరాహార దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా సిఐటియు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కె.ఝాన్సీ మాట్లాడుతూ అంగన్‌వాడీల సంక్షేమం విషయంలో ప్రభుత్వం మొండివైఖరి అవలంభిస్తున్నదన్నారు.అంగన్‌వాడీ కేంద్రాలకు సరఫరా చేసే ఫీడింగ్ క్వాలిటీ పెంచాలన్నారు.ఆన్‌లైన్‌లో పనిభారం తగ్గించాలని ఆమె డిమాండ్ చేశారు.ఎఐటియుసి బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వాణి మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యావసర ధరలకు



అనుగుణంగా వేతనాలు పెంచాలన్నారు.అంగన్‌వాడీ వర్కర్లు,హెల్పర్లు మోకాళ్ళ మీద నిలబడి నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో సిఐటియు బాపట్ల జిల్లా కోశాధికారి సిహెచ్.మణిలాల్,అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం నాయకులు ధనమ్మ,సుదీప్తి,అహల్య,ఎఐటియుసి నాయకుడు పి.బిక్షాలు,ఎస్.నిర్మల జ్యోతి,ఎన్.కృష్ణకుమారి,డి.జ్యోతి,సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

## అగ్నిప్రమాదాల నియంత్రణ పై అవగాహన

**రేపల్లె, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** పట్టణంలోని రామకృష్ణ ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో మంగళవారం రేపల్లె అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో అగ్నిప్రమాదాల నివారణ, ముందు జాగ్రత్త చర్యల గురించి అవగాహన కార్యక్రమం జరిగింది.గ్యాస్ లీకులు ఏర్పడి ప్రమాదం జరిగితే తీసుకోవాల్సిన చర్యల గురించి రేపల్లె



అగ్నిమాపక శాఖ అధికారి వెంకటేశ్వరరావు అవగాహన కల్పించారు.ప్రకృతి వైపరీత్యాల సమయంలో అవలంభించాల్సిన విధానాలను వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కుర్రా అవర్ణ,డాక్టర్ మహేష్,ఉపాధ్యాయులు,విద్యార్థులు,అగ్నిమాపక శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మదనపల్లె కృష్ణాలయంలో చోరీ

### రూ.25 లక్షల నగదు, వెండి కిరీటాలు అపహరణ

మదనపల్లె క్రైమ్, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: మదనపల్లె పట్టణం అనపగుట్ట వద్ద వెలసిన ప్రసిద్ధ శ్రీకృష్ణుడి ఆలయంలో సోమవారం అర్ధరాత్రి దుండగులు భారీ దోపిడీకి పాల్పడ్డారు. భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ సాక్షాత్తూ స్వామివారి ఆభరణాలనే ఎత్తుకెళ్లడం స్థానికంగా తీవ్ర సంచలనంగా మారింది. అర్ధరాత్రి దాటిన తర్వాత ఆలయ ప్రాంగణంలోకి ప్రవేశించిన దొంగలు, కట్టర్ల సహాయంతో గుడి తలుపులను ధ్వంసం చేశారు. లోపలికి ప్రవేశించి విగ్రహాలపై ఉన్న విలువైన ఆభరణాలను దోచుకున్నారు. పక్కా ప్లాన్‌తో వచ్చిన దుండగులు, తాము దొరికిపోకుండా ఉండేందుకు ఆలయంలోని సీసీటీవీ ఫుటేజ్ బాక్సులను సైతం వెంట తీసుకెళ్లిపోయారు. 3 కేజీల వెండి కిరీటాలు, 20 గ్రాముల బంగారు తాళి బొట్లు, 1 కిలో వెండి శంకు చక్రాలు, స్వామివారికి అలంకరించిన నామాలు, శటారి, శఠగోపం, పూజకు ఉపయోగించే పంచపాత్రలు, హుండీలు పగలగొట్టి అందులోని నగదు తీసుకెళ్లిపోయారు. ఉదయం ఆలయంలోకి వెళ్ళిన అర్చకుడు దొంగతనం జరిగిన విషయాన్ని గమనించి ఆలయ చైర్మన్ గురుశంకర్ యాదవ్‌కు, రెండో పట్టిన పోలీసులకు సమాచారం ఇచ్చారు. చోరీ విషయం తెలుసుకున్న సిఐ మహమ్మద్ రఫీ, ఎస్ఐ తమ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకున్నారు. జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబల్లి ఆదేశాల మేరకు క్లూస్ టీంను, పోలీస్ జాగిలాన్ని రప్పించారు. క్లూస్ టీం ఆలయంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలిముద్రలను సేకరించింది. పోలీస్ డాగ్ ఆలయ పరిసరాల్లో గాలించి, కొండ దిగువన ఉన్న ఇళ్ల మధ్యలో నుంచి సంతాన వెంకటేశ్వర స్వామి ఆలయం వద్దకు వెళ్లి ఆగింది. దీంతో దొంగలు ఆ మార్గంలోనే పరారై ఉంటారని పోలీసులు భావిస్తున్నారు. ఆలయంలోని బాక్సులు పోయినప్పటికీ, పరిసర ప్రాంతాల్లోని ప్రైవేట్ సిసి కెమెరాల ఫుటేజీని పోలీసులు జల్లెడ పడుతున్నారు.

## ముగ్గురు ఎర్రచందనం స్మగ్లర్లకు జైలు

తిరుపతి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి: శేషాచలం అటవీప్రాంతం నుండి అక్రమంగా ఎర్రచందనం తరలిస్తూ పట్టుబడిన ముగ్గురు స్మగ్లర్లకు ఐదేళ్ళు జైలుశిక్ష ఖరారు చేస్తూ ఆర్ఎస్ఎస్ కోర్టు న్యాయమూర్తి ఏ.నరసింహమూర్తి తీర్పునిచ్చారు. ఒక్కొక్కడికి రూ.3 లక్షలు జరిమానా విధించారు. పాకాల పోలీస్ స్టేషన్ పరిధిలో 2018 సంవత్సరంలో నమోదైన ఎర్రచందనం అక్రమ రవాణా కేసులో, జిల్లా పోలీసుల సమర్థవంతమైన దర్యాప్తు, గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ ఫలితంగా న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. ఈ కేసులో ముద్దాయిలు రామచంద్రాపురం మండలం ఎన్.ఆర్. కమ్మపల్లికి చెందిన కొడవాటి కంటి శేఖర్‌నాయుడు (రాజా)(40), తిరుచానూరు రోడ్‌కు చెందిన నక్క గౌతమ్(37), తిరుపతివాసి రఘు వెంకటేష్ (వెంకీ), (35)లపై నేరం రుజువు కావడంతో ముగ్గురుకు ఐదేళ్ళు కారాగార శిక్ష విధించారు.

## దేవాదాయ శాఖ ఎసి కె.శాంతి సస్పెన్షన్‌పై హైకోర్టు కీలకాదేశాలు

విజయవాడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి: దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ (ఎసి) కె.శాంతి తన సుదీర్ఘ సస్పెన్షన్‌ను సవాల్ చేస్తూ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. తన సస్పెన్షన్‌ను ఎత్తివేసి, తిరిగి విధుల్లోకి తీసుకునేలా ఆదేశాలివ్వాలని ఆమె కోర్టును ఆశ్రయించారు. ఈ వ్యాజ్యంపై విచారణ జరిపిన న్యాయమూర్తి జస్టిస్ డి.రమేష్, ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబరు 22 ప్రకారం నిర్ణయం తీసుకోవాలని దేవాదాయశాఖ ముఖ్య కార్యదర్శి, కమిషనర్‌లను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎలాంటి కారణం లేకుండా ఒక ఉద్యోగిని ఏడాదికి మించి సస్పెన్షన్‌లో కొనసాగించడం చట్టవిరుద్ధమని పిటిషనర్ తన వాదనలు వినిపించారు. తన సస్పెన్షన్‌ను నిరవధికంగా కొనసాగించాలని కమిషనర్ తీసుకున్న నిర్ణయాన్ని ఆమె సవాల్ చేశారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం, 2024 ఫిబ్రవరి 29న సాధారణ పరిపాలన శాఖ జారీ చేసిన జీవో నంబరు 22ను అనుసరించి తుది నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేస్తూ వ్యాజ్యాన్ని పరిష్కరించింది. విశాఖపట్నంలో భూ కుంభకోణాలతోపాటు ఉన్నతాధికారుల పట్ల దురుసుగా ప్రవర్తించారన్న ఆరోపణలపై కె.శాంతి గతంలో సస్పెన్షన్‌కు గురైన విషయం తెలిసిందే.


**హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్**

HeroHousing Finance

రిజిస్టర్డ్ ఆఫీస్: 09, కమ్యూనిటీ సెంటర్, బసంత్ లోక్, వసంత్ విహార్, న్యూఢిల్లీ-110057, ఫోన్: 011 49267000, టోల్ ఫ్రీ నం: 1800 212 8800, ఇ-మెయిల్: customer.care@herohfl.com వెబ్‌సైట్: www.herohousingfinance.com | CIN: U65192DL2016PLC30148 సంప్రదించు చిరునామా: A-6, మూడవ అంతస్తు, సెక్టార్-4, నోయిడా-201301.

**డిమాండ్ నోటీస్**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 ("చట్టం") సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 ("నిబంధనలు") యొక్క నిబంధన 3తో చదువబడే దాని యొక్క 13(2) సెక్షన్ క్రింద

ఇది ఇలా ఉండగా హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయినందున దిగువ సంతకందారు చట్టం క్రింద మరియు నిబంధనల యొక్క నిబంధన 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించబడిన అధికారాలను వినియోగిస్తూ చట్టం యొక్క 13(2) సెక్షన్ క్రింద, క్రింద తేదీగల సవివరమైన డిమాండ్ నోటీస్‌లు రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీత(లు), గ్యారెంటర్(లు) (అందరూ ఒకటిగా లేదా విడిగా "అప్పుగార్లు"గా రిఫర్ చేయబడుదురు) చట్టవారసుడు(లు) చట్టప్రతినిధి(లు) ఈ క్రింద జాబితాలో వారికి, సంబంధిత డిమాండ్ నోటీస్/లు పేర్కొనబడిన సొమ్ములను సంబంధిత నోటీస్/లు యొక్క తేదీ నుండి 60 రోజులలోపుగా క్రింద ఇవ్వబడిన వివరాల ప్రకారం చెల్లించవలసినదిగా సవివర డిమాండ్ నోటీస్‌లు ఇప్పటికే జారీ చేశారు. సదరు నోటీస్‌ల యొక్క కాపీలు రిజిస్టర్డ్ పోస్ట్ A.D. చే అందచేయబడినవి మరియు దిగువ సంతకందారుని వద్ద అందుబాటులో ఉన్నవి మరియు సదరు అప్పుగార్(లు)/చట్టవారసు(లు)/చట్టప్రతినిధి(లు) వారికి కోరిక కలిగి ఉంటే దిగువ సంతకందారుని నుండి సాధారణ కార్యాలయ వేళలలో ఏ పని రోజునైనా సంబంధిత కాపీని సేకరించుకోవచ్చును.

పై విషయానికి సంబంధించి, సదరు అప్పుగార్(లు)/చట్టవారసు(లు)/చట్టప్రతినిధి(లు)కు మళ్లీ ఒకసారి ఇందుమూలముగా సదరు అప్పుగార్(లు)చే ఎగ్జిక్యూట్ చేయబడిన ఏదైనా ఇతర డాక్యుమెంట్‌లు/రాతపత్రాలు మరియు రుణ ఒప్పందంతో చదువబడే, చెల్లింపు యొక్క తేదీ మరియు/లేదా రియలైజేషన్ వరకు కాలమ్ (d)లో క్రింద పేర్కొనబడిన సంబంధిత తేదీల నుండి క్రింద వివరించబడిన విధంగా తదుపరి వడ్డీతో కలిపి సంబంధిత పేర్ల వారి ఎదురుగా క్రింద ఇందులో సూచించబడిన సొమ్ము మొత్తాలను సంబంధిత నోటీస్/లు యొక్క తేదీ నుండి 60 రోజులలోపుగా HHFLకు చెల్లించవలసినదిగా ఇందుమూలముగా నోటీస్ మళ్లీ ఒకసారి ఇవ్వబడింది. రుణ బకాయి యొక్క తిరిగి చెల్లింపుకు సెక్యూరిటీగా, ఈ క్రింద పేర్కొనబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) సంబంధిత సదరు అప్పుగార్(లు)చే HHFLకు తనఖా పెట్టబడినవి.

| రుణ ఖాతా నం. | అప్పుగార్(లు)/చట్టవారసుడు(లు) చట్టప్రతినిధి(లు) యొక్క పేరు | క్రింది తేదీల నాటికి మొత్తం బకాయి (రూ)* | డిమాండ్ నోటీస్ తేది | NPA తేది |
|---|---|---|---|---|
| HHFGUNLAP 24000052386 | బిళ్ల రత్నాకరరావు, బిళ్ల నాగమణి | రూ.12,10,753/- 15-ఫిబ్రవరి-2026 నాటికి | 17.02.2026 | 04-02-2026 |
| సెక్యూర్డ్ ఆస్తులు/స్థిరాస్తులు/తనఖాపెట్టబడిన ఆస్తులు యొక్క వివరణ:- ఈ నివాస భవనం సత్తెనపల్లి రిజిస్ట్రేషన్ జిల్లా, పల్నాడు జిల్లా, సత్తెనపల్లి ఉప జిల్లా, ముప్పాళ్ళ మండలం, లెంకలకూరపాడు గ్రామం, డి.నెం. 53, అస్సెస్ట్ నెం. 665, డోర్ నెం. 4-34 వద్ద 145-2 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న మరియు దానిలో ఒక ఆర్.సి.సి. భవనం ఉన్న మొత్తం అదంతా. సరిహద్దులుచే: తూర్పు: తిరుపతి అన్నపూర్ణ ఆస్తి, దక్షిణం: రోడ్డు, పడమర: ఆస్తి బిళ్లా సుధారాణి, ఉత్తరం: రోడ్డు. | | | | |
| HHFGUNLAP 24000054642 | దేవరకొండ రాంబాబు, దేవరకొండ మౌనిక | రూ.16,74,551/- 15-ఫిబ్రవరి-2026 నాటికి | 17.02.2026 | 04-02-2026 |
| సెక్యూర్డ్ ఆస్తులు/స్థిరాస్తులు/తనఖాపెట్టబడిన ఆస్తులు యొక్క వివరణ:- 146-00 చదరపు గజాల విస్తీర్ణం లేదా 122.056 చదరపు మీటర్ల రెసిడెన్షియల్ భూమి కలిగిన డోర్ నం: 7-108 (డోర్ నెం: 7-109 ఆస్తి పన్ను రసీదు ప్రకారం) అసెస్‌మెంట్ నం.3109, RS నం.323-A15 తో ఉన్న మార్టూరు గ్రామం, మార్టూరు గ్రామ పంచాయతీ ప్రాంతం, మార్టూరు మండలం, బాపట్ల జిల్లా (గతంలో గుంటూరు జిల్లా) మరియు SRO, మార్టూరు పరిధిలో ఉన్నది. సరిహద్దులుగా: తూర్పు: బజార్, దక్షిణం: బజార్, పడమర: తుపాకుల అయ్యప్ప ఆస్తి, ఉత్తరం: దేవరకొండ శివమ్మ ఆస్తి. | | | | |

*సదరు సంబంధిత పైన పేర్కొన్న తేదీగల డిమాండ్ నోటీస్‌లో ప్రత్యేకంగా పేర్కొనబడిన విధంగా ఆ రేట్ వద్ద తదుపరి వడ్డీ, అదనపు వడ్డీతోపాటు, ఇన్సిడెంటల్ ఖర్చులు, ధరలు, ఛార్జీలు, వగైరా రియలైజేషన్ లేదా/మరియు చెల్లింపు యొక్క తేదీ వరకు అయినవి. సదరు అప్పుగార్(లు) ముందు పేర్కొనబడిన విధంగా HHFLకు చెల్లింపు చేయడంలో విఫలమైతే, HHFL సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద, పై సెక్యూర్డ్ ఆస్తి(లు)/స్థిరాస్తి(లు) వ్యతిరేకంగా చర్యకు ఉపక్రమిస్తుందని ఇందుమూలముగా తెలియజేయడమైనది. మరియు వర్తించే నిబంధనలు అన్నీ సదరు అప్పుగార్(లు)/చట్టవారసు(లు)/చట్టప్రతినిధి(లు) ధరలు మరియు పరిణామాలన్నింటికీ మొత్తం రిస్కుపై భరించవలసి ఉంటుందని తెలియజేయడమైనది.

సదరు అప్పుగార్(లు)/చట్టవారసు(లు)/చట్టప్రతినిధి(లు) సదరు చట్టప్రకారం పైన పేర్కొనబడిన సెక్యూర్డ్ ఆస్తి(లు) స్థిరాస్తి బదిలీ చేయడం/విక్రయం, లీజు లేదా ఏ విధంగానైనా, HHFL రాతపూర్వకంగా ముందస్తు అనుమతి లేకుండా చేయడానికి నిషేధింపబడినారు. ఏవ్యక్తి అయినా దీనికి విరుద్ధంగా వ్యవహరించినా లేదా చట్టం లేదా దానిలోని నిబంధనల పర్యాప్తను ఉల్లంఘించినా, ప్రోత్సహించినా చట్టం క్రింద ఏర్పాటు చేయబడిన విధంగా జైలు శిక్ష మరియు/లేదా పెనాల్టీ పొందడానికి బాధ్యవహుతారని తెలియజేయడమైనది.

తేది: 25.02.2026, ప్రదేశం: పల్నాడు, గుంటూరు

సం/- అధీకృత అధికారి, హీరో హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున


# మండలిలో మాటలయుద్ధం

- రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తోందంటూ వైసిపి సభ్యులు
- సోము వీర్రాజుపై బొత్స కామెంట్లు, తప్పుపట్టిన మంత్రి లోకేష్
- ఆధారాల్లేకుండా మాట్లొద్దని మంత్రి అనిత హితవు
- వైసిపి పాలనంతా ప్రతిపక్ష నేతలను అరెస్టు చేయడమే: అధికార పక్ష ఎమ్మెల్సీలు



సచివాలయం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: శాసనమండలి 9వ రోజు మంగళవారం ఉదయం 10గంటలకు రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు అధ్యక్షతన ప్రారంభమైంది. లఘు చర్చలో ఎమ్మెల్సీ భరత్ మాట్లాడుతూ రాష్ట్రంలో జంగిల్‌రాజ్ పాలన నడుస్తుందని ఆరోపించారు. వైసిపి నేతలపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారని, ఎపి పోలీసు వెబ్‌సైట్ ఎందుకు పనిచేయడం లేదని ప్రశ్నించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ తెచ్చిన దిశ యాప్ పేరు మార్చి ఇప్పుడు యాప్ అద్భుతంగా ఉందంటున్నారన్నారు. పోలీసులను అడ్డుపెట్టుకొని రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. రెడ్‌బుక్ రాజ్యాంగంతో శాంతి భద్రతలు క్షీణించాయని, ఫిర్యాదు చేసిన భాదితులపైనే రివర్స్ కేసులు పెడుతున్నారన్నారు. పెద్దిరెడ్డి, మిథున్‌రెడ్డి, పిన్నెల్లి రామకృష్ణారెడ్డిలపై ఎన్నికేసుల పెడుతున్నారో లెక్కే తెలియడం లేదన్నారు. ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ 2019-24 అరాచక పాలన మరిచిపోలేక ఇప్పుడూ అదే ఉందని వైసిపి సభ్యులు అనుకుంటున్నారన్నారు. జగన్ తన బాబాయ్‌ను వారే చంపి నారాసుర రక్తచరిత్ర అని దుర్మార్గంగా రాశారని గుర్తు చేశారు. గత ప్రభుత్వ హయాంలో జీవో నంబర్ 1 తెచ్చి సభలు, సమావేశాలు జరగకుండా అప్రజాస్వామికంగా వైసిపి సర్కారు వ్యవహరించిందన్నారు. అంగళ్ళలో చంద్రబాబుపై రాళ్ళదాడి చేసిందన్నారు. 1000మందిపై 307 సెక్షన్ కింద కేసులు పెట్టి 3నెలల పాటు వేధించి, హింసించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. డ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ ఎవరు చేశారో ప్రజలందరికీ తెలుసన్నారు. 74ఏళ్ళ చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి హింసించి వేధించారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో మాస్కు అడిగినందుకు డ్యాక్టర్ సుధాకర్‌ను వేధించి మరీ చంపిన ఘటనను ప్రజలు ఇంకా మర్చిపోలేదన్నారు. ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయేల్ మాట్లాడుతూ రాష్ట్రంలో నారా లోకేష్ తెచ్చిన రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందని కక్షపూరితంగా అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. గతంలో మద్యం తాగితే చనిపోయేవారు... ఇప్పుడు పాలు తాగితే చనిపోతున్నారన్నారు. ప్రభుత్వ దాడులకు భయపడి ప్రజలు ఊళ్ళు వదిలి పారిపోతున్నారని, పల్నాడు జిల్లాలోని గురజాలలో 3వేల మంది ఊళ్ళూ వదలి వెళ్లారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో తెలుస్తుందన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో చంద్రబాబు ఇంటివద్ద ఉన్న ప్రజావేదికను కూలగొట్టి తమ విధానాన్ని రాష్ట్ర ప్రజలకు అర్థమయ్యేలా చెప్పారన్నారు. గత ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎవరినైనా నామినేషన్ వేయనిచ్చారా అంటూ ప్రశ్నించారు. మీరు అమలుచేసింది బ్లూ బుక్ అనాలా, ఎల్లో బుక్ అనాలా.. ఏ రాజ్యాంగమనాలి అని నిలదీశారు. గత ప్రభుత్వంలో శ్రీరామచంద్రుడి శిరచ్ఛేదనం చేసినప్పుడు నేను వెళ్తే నా ఒళ్ళంతా హూనం చేశారనడంతో సభలో నవ్వులు పూశాయి. ఓ తల్లిని పలకరించేందుకు వెళ్తే వైసిపి సర్కారు నాపై కేసు పెట్టిందని, ఆ కేసు వాయిదాలకు ఇప్పటికీ తిరుగుతున్నా అన్నారు. ఎమ్మెల్సీ సోము వీర్రాజు వ్యాఖ్యలపై విపక్ష నేత బొత్స అభ్యంతరం వ్యక్తం చేశారు. అన్యాయులు, దురాగతాలకు నిరసనగా వాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించిన బొత్స అనంతరం సభ నుండి వాకౌట్ చేశారు. బొత్స వ్యాఖ్యలపై మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ గత సర్కారు హయాంలో చిలకలూరిపేటలో ప్రధాని సభలో కనీస భద్రత కల్పించలేదని, ప్రధాని మాట్లాడే సమయంలో మైకులు కూడా పనిచేయలేదని, భద్రతా పరంగా అనేక లోపాలున్నాయని కేంద్రం నోటీసు జారీ చేసిందని గుర్తుచేశారు. హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ ముడుపులు చేతులు మారుతున్నాయని వైసిపి సభ్యులు మాట్లాడటం సరైంది కాదని, పెద్దల సభలో ఏదేని ఆధారాలు ఉంటే మాట్లాడాలి. అధారాలు లేకుండా మాట్లాడకూడదని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులను చంపి శిరోముండనం చేసిన వారు ఇవాళ సభలో కూర్చున్నారన్నారు. రెడ్ బుక్ చూపించి ప్రజా నమ్మకాన్ని చూరగొని మరీ అత్యధిక స్థానాలు కూటమి ప్రభుత్వం కైవశం చేసుకుందని గుర్తచేశారు.



## అసెంబ్లీలో దివంగత మాజీ సభ్యులకు నివాళి

విజయవాడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల తొమ్మిదో రోజు మంగళవారం సభా కార్యక్రమాలు ప్రారంభం కాగానే ఇటీవల కన్నుమూసిన మాజీ ఎమ్మెల్యేలు, సీనియర్ రాజకీయ నేతలకు సభ నివాళి అర్పించింది. స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు మాజీ సభ్యుల మృతి పట్ల ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ సభలో సంతాప తీర్మానాలను ప్రవేశపెట్టారు. ప్రజా జీవితంలో వారు అందించిన విశేష సేవలను స్పీకర్ ఈ సందర్భంగా స్మరించుకున్నారు. పిడతల రాంభూపాల్ రెడ్డి (గిద్దలూరు), ఆసిఫ్ పాషా (విజయవాడ పశ్చిమ), డాక్టర్ గుంటి వెంకటేశ్వర ప్రసాద్(రైల్వేకోడూరు), మృతి పట్ల స్పీకర్ సంతాపం తెలిపారు. అలాగే, గంటెల సుమన(పాకరాపేట), గుండ అప్పలసూర్యనారాయణ (శ్రీకాకుళం), ఈలి వరలక్ష్మి (తాడేపల్లిగూడెం), ఎల్లవరం (ప్రస్తుత రంపచోడవరం) మాజీ ఎమ్మెల్యే రత్నాబాయి మృతి పట్ల సభ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. ఈ దివంగత నేతలందరూ చట్టసభల ద్వారా ప్రజలకు, రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేశారని స్పీకర్ కొనియాడారు. నేతల ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ సభలోని సభ్యులందరూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు.

## లస్కర్ల వ్యవస్థను చక్కదిద్దుతాం

### - మండలిలో మంత్రి నిమ్మల రామానాయుడు

సచివాలయం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: నీటి పారుదల రంగ సమర్థ నిర్వహణకు లస్కర్ల వ్యవస్థ చాలా కీలకమని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మండలిలో మంగళవారం సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా ఆయన ఈ విషయం చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చే నాటికి రాష్ట్రవ్యాప్తంగా 7224 మంది లస్కర్లకు గాను 1517మంది మాత్రమే పని చేస్తున్నారని తెలిపారు. లస్కర్ల పదవీ విరమణ అనంతరం ఆ పోస్టులు ఎప్పటికప్పుడు భర్తీ చేయకపోవడం వల్ల ఖాళీలు ఏర్పడ్డాయన్నారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ వేంటనే లస్కర్ల వ్యవస్థ ప్రాధాన్యాన్ని గురించి తక్షణ చర్యలు తీసుకున్నామ న్నారు. 2025-26ఏడాదికి ఆఖరి ఎకరం వరకు నీరు అందించాలనే లక్ష్యంతో 1033మంది లస్కర్లను ఔట్‌సోర్సింగ్‌లో తీసుకున్నామని చెప్పారు. గత ప్రభుత్వం లస్కర్ల భర్తీ మాట అటుంచి, వాళ్ళ జీతాలు బకాయిలు కూడా చెల్లించలేదన్నారు. ఆ బకాయిలు రూ.9.16 కోట్లను కూటమి ప్రభుత్వం చెల్లించిందని గుర్తుచేశారు. లస్కర్ల రోజువారి జీతం రూ.350నుంచి రూ.550లకు నేడు కూటమి ప్రభుత్వం పెంచిన విషయం సభా దృష్టికి తీసుకొచ్చారు. గతంలో నీటి తీరువా పన్ను వసూలు చేస్తేనే లస్కర్ల జీతాలు ఇచ్చే పరిస్థితి ఉండేదన్నారు. కానీ నేడు బడ్జెట్‌లో లస్కర్ల జీతాల కొరకు నిధులు కేటాయించామన్నారు. ఈ వ్యవస్థను చక్కదిద్దడంతో పాటు లాకులు షట్టర్లు, మరమ్మత్తులు కూడా చేయడం వల్ల ఫలితాలు బాగుంటాయని చైర్మన్ స్థానం లో ఉన్న మోషేన్ రాజు సూచించగా, ఆ సూచనను కూడా పాటిస్తామన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఐదేళ్ళలో ఓ అండ్ ఎం పనుల నిమిత్తం రూ.200 కోట్లు కూడా ఖర్చు చేయలేదన్నారు. అందువలనే ఎక్కడి కక్కడ షట్టర్లు లాకులు తుప్పు పట్టిపో యాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చిన మొదటి సంవత్సరంలోనే ఓఓ అండ్ ఎం పనుల కోసం రూ.780 కోట్లు మంజూరు చేశామని స్పష్టం చేశారు.

## వైసిపి పాలనలో అన్ని శాఖలకు తాళాలు: మంత్రి అచ్చెన్నాయుడు



విజయవాడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి: గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలోని అన్ని శాఖలకు తాళాలు వేసిన పరిస్థితి నెలకొందని, ముఖ్యంగా పశుసంవర్ధక శాఖను పూర్తిగా నిర్వీర్యం చేసి అభివృద్ధిని కుంటుపెట్టారని రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మంగళవారం అసెంబ్లీలో ఎమ్మెల్యేలు పశు వైద్యశాలల్లో సౌకర్యాల కొరత, వైద్యుల నియామకాలపై అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వైసిపి హయాంలో పశుసంవర్ధక శాఖలో అభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని, రైతులు, పశుపాలకులకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు కూడా అందించలేని దుస్థితి ఏర్పడిందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పశువుల చికిత్సకు అవసరమైన మందులు లేవు, ఆధునిక పరికరాలు లేవు, ఉన్న భవనాలు శిథిలావస్థలో ఉండగా, వాటిని చూసుకునే సిబ్బంది కూడా లేకుండా శాఖను నిరక్ష్యం చేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో పశుసంవర్ధక శాఖ ద్వారా మొత్తం 3176 కేంద్రాలు పనిచేస్తున్నప్పటికీ, గత ప్రభుత్వ నిరక్ష్యం వల్ల వీటిలో చాలా కేంద్రాలు పేరుకే పరిమితమయ్యాయని మంత్రి పేర్కొన్నారు. రైతుల విరాళాలతో నిర్మించిన పాత భవనాలను కూడా సంరక్షించలేక, వాటిని శిథిలావస్థకు నెట్టారని అచ్చెన్నాయుడు ఆరోపించారు.

## సునీల్ నాయక్ అరెస్ట్‌లో అనూహ్య పరిణామం

విజయవాడ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త ప్రతినిధి: బీహార్ క్యాడర్ ఐపిఎస్ అధికారి సునీల్ కుమార్ నాయక్ అరెస్ట్ విష యంలో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. ఆయనను ఎపి పోలీసులకు ట్రాన్సిట్ రిమాండ్ ఇవ్వడానికి పాట్నా కోర్టు నిరాకరించింది. సరైన పత్రాలు లేకపోవడం, ప్రక్రియలో లోపాలను కారణంగా చూపుతూ ఆయనను విడుదల చేయాలని ఆదేశించింది. 2024లో ఎపిలో దాఖలైన ఓ ఎఫ్ఐఆర్‌లో ఆయన పేరు ఉండటం ఆయన అరెస్టుకు కారణమైంది. 2005 బ్యాచ్ ఐపిఎస్ అధికారి సునీల్ నాయక్. ఎపిలో ఇంటర్ కేడర్ డెప్యుటేషన్‌పై పనిచేశారు. ప్రస్తుతం ఆయన పాట్నాలో బీహార్ ఫైర్ అండ్ హోం గార్డ్స్ ఐజిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. 2021లో తనను అరెస్ట్ చేసి, కస్టడీలో హింసించారని, హత్యాయత్నం చేశారని, అప్పటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లోక్ సభ సభ్యుడు, ఇప్పటి అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణంరాజు ఆరోపించారు. 2024లో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత వారిపై ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు ఆధారంగా ఐపిసి సెక్షన్ 307 కింద సునీల్ నాయక్ సహా మరికొందరు పోలీసులపై ఎఫ్ఐఆర్ నమోదైంది. అనంతరం సునీల్ నాయక్ తన మాతృ రాష్ట్రానికి తిరిగివెళ్లారు. ఎఫ్ఐఆర్ నమోదు కావడంతో ఆయనను అరెస్ట్ చేయడానికి ఎపి పోలీసులు బీహార్ వెళ్లారు. సోమవారం తెల్లవారుజామున 6 గంటల సమయంలో నాయక్‌ను ఆయన అధికారిక నివాసంలో అదుపులోకి తీసుకున్నారు. అనంతరం ట్రాన్సిట్ రిమాండ్ కోసం పాట్నా కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సునీల్ నాయక్‌ను అరెస్టు చేసిన పద్ధతిపై హోమ్ గార్డ్ సిబ్బంది ఆగ్రహం వ్యక్తంచేశారు.

## టిప్పర్ లారీ ఢీకొని ఒకరి మృతి

గూడూరు (నెల్లూరు), ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: గూడూరు పట్టణంలోని సాధుపేట సెంటర్ నుండి నారాయణ మినీ బైపాస్‌కు పోవు దారిలో రోడ్డుపై నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తిని టిప్పర్ లారీ ఢీ కొనడంతో ఆ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన సోమవారం రాత్రి చోటు చేసుకుంది. గూడూరు ఒకటవ పట్టణ ఎస్.ఐ మనోజ్ కుమార్ కథనం మేరకు మృతుడు అంబేద్కర్ నగర్‌కి చెందిన మంద శ్రీనివాసులు(31)గా గుర్తించామన్నారు. పనుల నిమిత్తం బయటకు వెళ్లగా టిప్పర్ లారీ ఢీకొనడంతో మృతి చెందాడు. మృతుడు గతంలో మున్సిపాలిటీ శానిటరీ వర్కర్‌గా పనిచేశారు. ప్రస్తుతం పెయింట్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారని తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. అనంతరం మృతదేహాన్ని గూడూరు ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం నిమిత్తం కుటుంబసభ్యులకు అప్పగించామన్నారు.

## మార్చి 3న కాణిపాకం ఆలయం మూసివేత

కాణిపాకం, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: పాక్షిక కేతు గ్రస్త చంద్రగ్రహణం సందర్భంగా కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి ఆలయాన్ని మార్చి 3న మూసి వేస్తున్నట్లు ఆలయ ఇఓ కె.పెంచల కిషోర్ తెలిపారు. మార్చి 3న మధ్యాహ్నం 3.20 గంటలకు చంద్ర గ్రహణం సంభవిస్తున్నట్లు తెలిపారు. దీనితో 9 గంటల ముందు ఉదయం 6.20 గంటల నుండి ప్రధాన ఆలయంతోపాటు పరివార ఆలయాలు శ్రీవీరాంజనేయస్వామి ఆలయం, శ్రీమణికంఠేశ్వరాలయం, శ్రీవరదరాజ స్వామి ఆలయంలను మూసివేస్తున్నట్లు తెలిపారు. దర్శనములతో పాటు ఆర్జిత సేవలను పూర్తిగా రద్దు చేసినట్లు తెలిపారు. తిరిగి గ్రహణా నంతరం రాత్రి ఆలయాలు తెరచి సంప్రోక్షణ, ఆలయశుద్ధి, పుణ్యాహావాచనం, గ్రహణ శాంతి అభిషేకం కార్యక్రమాలను ఏకాంతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 4న ఉదయం నుండి భక్తులకు స్వామివారి దర్శనాలు వుంటుందని ఇఓ పెంచల కిషోర్ తెలిపారు.

## మెడికల్ మాఫియాపై చర్యలేవీ?

సాలూరు (పార్వతీపురం మన్యం జిల్లా), ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: సాలూరు పట్టణ ఇంకా రూరల్ ప్రాంతాల్లో అనధికార వైద్య సేవలు నియమ నిబంధనలు దాటుతున్నా, ఆర్ఎంపి ఇంకా పిఎంపి అని చెప్పుకొనే సంచి వైద్యులు, అలాగే మెడికల్ మాఫీయాపై చర్యలు లేకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో మెడికల్ షాపులను తరుచు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు నిర్వహించి కేసులు ఇంకా మెడికల్ స్టోర్స్ సీజ్ చేసిన ఘటనలు చాలా ఉన్నాయి. అలాగే డ్రగ్ సర్టిఫికెట్ లేకపోయినా మెడికల్ స్టోర్స్ రన్ చేయడం ఇంకా పెద్ద విచిత్రం. అంతేకాకుండా రూరల్ ఏజెన్సీలో కాకుండా పట్టణంలో కూడా సంచి వైద్యులకు సూదిమందు, మందుబిల్లలు సప్లై చేయడమే కాకుండా మెడికల్ షాప్ ముసుగులో వైద్యం అందించి అమాయక పేషెంట్సను టార్గెట్ చేస్తు మెడికల్ మాఫీయ లక్షలు ఆర్జిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే మెడికల్ దందాపై జిల్లా డ్రగ్ నియంత్రణ అధికార యంత్రాంగం కొరడా ఝులిపించడం లేదని, ప్రస్తుతం అలాంటి తనిఖీలు తగ్గి పోయాయని సర్వత్రా అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఏజెన్సీ ప్రాంతాలలో ఆర్ఎంపి అలాగే పిఎంపి అనే సంచి వైద్యులు ప్రతిరోజూ గ్రామాలలో తిరుగుతూ గ్రామస్తులకు ఇంకా గిరిజన రోగులకు చికిత్స పేరుతో మందులు ఇస్తున్నారని పలువురు ఆక్షేపిస్తున్నారు. అలాగే సర్కార్ దవాఖాన పై భరోసా లేక ఇంకా ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లే స్తోమత లేని గ్రామస్తులు, గిరిజనులకు సంచి వైద్యులే పెద్ద డాక్టర్లుగా చెలామణి అవ్వడం చాలా విచారకరం. అందువలన వారి అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని అధిక సొమ్ము వసూల్ చేస్తున్నా వీరిపై చర్యలు లేకపోవడం గమనార్హం. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న మెడికల్ షాపులు ప్రిస్క్రిప్షన్ లేకుండా రోగులకు మెడిసిన్ ఇవ్వడం నేరమని తెలిసినా దందా సాగిస్తున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు అమాయక రోగులకు అధిక మోతాదు మందులు ఇవ్వడంతో ప్రాణాపాయం కలుగుతుందనే ఆరోపణలు వెలుగుచూస్తున్నాయి. ఇలా పేషెంట్లతో చెలగాటం ఆడుతున్న తప్పిదాలపై కఠిన చర్యలు తీసుకోవాలని పల్లె ప్రజలు కోరుతున్నారు.

**డ్రగ్ ఇన్‌స్పెక్టర్ వార్నింగ్:** సాలూరు టౌన్, ఇంకా గ్రామాల్లో ఉన్న మెడికల్ షాపుల్లో ఫార్మాసిస్టులు ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని, అలాగే ప్రభుత్వ నిబంధనల ప్రకారం మెడికల్ స్టోర్స్ నిర్వహించకపోతే మా దృష్టికి తీసుకురావాలని మన్యం జిల్లా ఇన్‌చార్జ్ డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఎన్.యుగంధర్ తెలిపారు. గతంలో టౌన్, రూరల్‌లో కొన్ని మెడికల్ షాపులపై కేసులు నమోదు చేసి యాక్షన్ తీసుకున్నామని క్లారిటీ ఇచ్చారు.

# తిరుమల సమాచారం



## భక్తులకు మరిన్ని సేవలకు కార్యాచరణ

తిరుమల, ఫిబ్రవరి 24 ప్రభాతవార్తప్రతినిధి: తిరుమలతోపాటు తిరుపతిలోని వివిధ విభాగాల్లో కొన్నేళ్ళుగా పేరుకుపోయిన నిరుపయోగమైన వస్తువులను, ఇనుప వస్తువులను ఇతరత్రా వాటిని తొలగించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి అధికారులను ఆదేశించారు. ఈ నిరుపయోగ వస్తువులు తరలించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన స్పష్టం చేశారు. తిరుమల పద్మావతి అతిథి గృహంలోని సుధర్మ సమావేశ మందిరంలో మంగళవారం ఆయన వివిధ విభాగాల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకయ్యచౌదరి మాట్లాడుతూ టిటిడిలోని అన్ని విభాగాల్లో ఉన్న నిరుపయోగ వస్తువులను గుర్తించి పదిహేనురోజుల్లో నివేదిక అందించాలని ఆదేశించారు. ఆరు నెలలకోసారి ప్రతి విభాగంలో ఈ నిరుపయోగ వస్తువులను తొలగించేందుకు షెడ్యూల్ రూపొందించాలన్నారు. వేలంద్వారా ఆ వస్తువులను ఎప్పటికప్పుడు విక్రయించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అభిప్రాయ సేకరణ (ఫీడ్ బ్యాక్) వ్యవస్థ అద్భుత ఫలితాలనిస్తోందని, దీన్ని ఇదేవిధంగా కొనసాగించాలని తెలిపారు. కళ్యాణకట్ట, లగేజ్ సెంటర్లపై ప్రత్యేక సమావేశం నిర్వహించి భక్తులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు కార్యాచరణ రూపొందించాలని అన్నారు. భక్తులు విరాళాలు అందించేందుకు వీలుగా తిరుమలలోని అశ్వినీ ఆసుపత్రిలో కూడా కియోస్క్ యంత్రాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆయన పలు ఇంజినీరింగ్ పనుల పురోగతిపై అదనపు ఇఒ చౌదరి సమీక్షి ం చారు. ఈ సమావేశంలో సిఇ సత్యనారాయణ, ఆలయ డిప్యూటీ ఇఒ లోక నాథం, వసతి కల్పన డిప్యూటీ ఇఒ భాస్కర్, రవాణ జిఎం శేషారెడ్డి, పిఆర్ఒ నీలిమ ఇతర విభాగాధిపతులు, అధికారులు




## వేడుకగా తిరుపతి నగర 896వ ఆవిర్భావ దినోత్సవం

తిరుపతి, ఫిబ్రవరి 24 ప్రభాతవార్తప్రతినిధి: ఒకప్పుడు చిన్న గ్రామంగా ఉన్న తిరుపతిని పూర్వకాలంలో వెంకటనాథపురం, గోవిందపట్నం అని పిలిచేవారని చారిత్రక ఆధారాలు సూచిస్తున్నాయి. తిరువెంగడం యాదవ రాజుల పాలనలో తిరుపతి అభివృద్ధి చెందిందని, నగరాన్ని సుసంపన్నంగా తీర్చిదిద్దినట్లు చరిత్ర చెబుతోంది. కాలక్రమేణా ఆధ్యాత్మిక, సాంస్కృతిక కేంద్రంగా వెలుగొందిన తిరుపతి ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిందని రాయలసీమ రంగస్థలం సంస్థ చైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, మేధావులు తెలిపారు. క్రీస్తుశకం 1118 సంవత్సరంలో తిరుపతి ఆవిర్భవించినట్లు కొన్ని శాసనాలు స్పష్టంగా తెలియజేస్తున్నా, పవిత్రక్షేత్రం తిరుపతి నగర పుట్టినరోజు వేడుకలు మంగళవారం ఉదయం అత్యంత వైభవంగా నిర్వహించారు. రాయలసీమ రంగస్థలం కళావేదిక ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. వందలాది మంది కళాకారులు పురాణ పురుషుల వేషధారణలో తిరునగర వీధుల్లో గోవింద నామసంకీర్తనలతో భజనలు, కోలా టాలు చేస్తూ విశేష ప్రదర్శనలు ఇచ్చారు. నగరమంతా ఆధ్యాత్మిక ఉత్సా హంతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో రాయలసీమ రంగస్థలం చైర్మన్ గుండాల గోపీనాథరెడ్డి, సంకీర్తన మండలి సభ్యులు వాసుదేవరెడ్డి, మునినాధ రెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, భాస్కరాచారి, అన్నారెడ్డి రాజశేఖర్, హరినాథ్, మిట్టపల్లి బ్రహ్మానందం, సిద్దవరం వెంకటాద్రి, అరుణ, విగ్రహాల కళ్యాణి పాల్గొన్నారు.

## ఆర్డిటి రక్షణకై పోస్టు కార్డు ఉద్యమం

### - వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి వెల్లడి



అనంతపురం సిటీ, ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: ఆర్డిటిని రక్షించుకోకపోతే ఆర్డిటికి వచ్చే నష్టమేమీ లేదని, నష్టపోయేది పేదలేనని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, కళ్యాణదుర్గం సమన్వయ కర్త తలారి రంగయ్య పేర్కొన్నారు. జిల్లా వైసిపి కార్యాలయంలో మంగళవారం వెంకటరామిరెడ్డి మీడియాతో మాట్లా డుతూ, ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏ రిజిస్ట్రేషన్ రెన్యూ వల్ చేయాలని డిమాండ్ చేస్తూ గతంలో పెద్ద ఎత్తున ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు కలిసి ఉద్యమాలు చేపట్టాయన్నారు. మతాన్ని బూచిగా చూపి ఆర్డిటిని అడ్డుకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఆర్డిటి పరిరక్షణ కోసం వైఎస్ఆర్‌సిపి ఆధ్వర్యంలో సేవ్ ఆర్డిటి పేరుతో లక్ష మందితో పోస్టు కార్డులను ప్రధానమంత్రి నరేంద్రమోడీకి పంపించనున్నట్లు తెలిపారు. తలారి రంగయ్య మాట్లాడుతూ మార్చి 10న కుందుర్పిలో సేవ్ ఆర్డిటి పేరుతో నాలుగు భాషల్లో ప్రధాని మోడీకి లక్ష పోస్టు కార్డులు పంపే కార్యక్రమాన్ని చేపట్టబోతున్నామన్నారు. ఆర్డిటి ఎఫ్‌సిఆర్ఏ రెన్యూవల్ చేపట్టాలని, బ్యాంకు ఖాతాల్లో ఉన్న నిధులపై ఫ్రీజ్ ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రికి పంపించనున్న పోస్టు కార్డులను విడుదల చేశారు. కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలమూరు శ్రీనివాస రెడ్డి, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మదన్‌మోహన్ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్, జడ్పిటిసి నాగరాజు, వైసిపి సీనియర్ నాయకులు ధనుంజయ్ యాదవ్ పాల్గొన్నారు.

## అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోండి

రామభద్రపురం (విజయనగరం జిల్లా), ఫిబ్రవరి 24 ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం అగ్రిగోల్డ్ బాధితుల గోడును అర్థం చేసుకొని తక్షణమే ఆదుకొని వారికి న్యాయం చేయాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అసోసియేషన్ అండ్ వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఆరికతోట గ్రామంలో జాతీయ రహదారి పక్కన ఉన్న 42ఎకరాల అగ్రిగోల్డ్ భూములను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ముప్పాళ్ళ మాట్లాడుతూ, 2005వ సంవత్సరంలో అగ్రిగోల్డ్ సంస్థ పేరుతో కేవలం రూ.5 లక్షలు పెట్టుబడి పెట్టి 8 రాష్ట్రాలలో ప్రజల వద్ద నుండి వేల కోట్ల రూపాయలు దోపిడీ చేశారని అన్నారు. ప్రజల వద్ద నుండి దోపిడీ చేసిన సొమ్ముతో 285 బినామి కంపెనీలు పెట్టారని ఆరోపించారు. అలాగే సుమారు 30వేల ఎకరాల వరకు భూములను కూడా వివిధ రాష్ట్రాల్లో కొనుగోలు చేశారని అన్నారు. ఆ భూములలో ఎర్రచందనం, జీడి, మామిడి టేకు తదితర పంటలు ఉన్నాయని తెలిపారు. 2014 సంవత్సరంలో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఆధ్వర్యంలో 24 ఎకరాల అగ్రిగోల్డ్ భూములను అటాచ్మెంట్ చేసి 10 లక్షల మందికి రూ.20 వేలు చొప్పున అగ్రిగోల్డ్ బాధితులు ఖాతాలలో జమ చేశారని గుర్తుచేశారు. ఇంకా 12 లక్షల మంది వరకూ బాధితులు ఉన్నారని, వారి బాధను కూడా ఈ ప్రభుత్వం అర్థం చేసుకొని వారి ఖాతాలలో కూడా డబ్బులు జమ చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వము చొరవ తీసుకొని అగ్రిగోల్డ్ సంస్థ భూములను కోర్టు పరంగా వేలం వేసి భాదితులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేసారు.

# ఘనంగా ఎస్ఎల్ఎం చైతన్య హై స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

## -అలరించిన విద్యార్థులు, చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు

**మంగళగిరి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** ద్వారకా నగర్ లోని ఎస్ ఎల్ ఎం చైతన్య హైస్కూల్లో హైస్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ గోపాలం శివన్నారాయణ నన్నపని నాగేశ్వరరావు , వల్లభనేని వాణి ముఖ్య అతిథులుగా విచ్చేశారు .గోపాలం శివన్నారాయణ




మాట్లాడుతూ, తల్లిదండ్రులు భారతమాత మనకు కావలసిన విద్య, వైద్యం,ఉపాధి వంటి అన్ని సౌకర్యాలను అందిస్తున్నారు కాబట్టి మనం ఈ ముగ్గురికి రుణపడి ఉంటామని ఈ ముగ్గురి సేవలను గుర్తు చేసుకుంటూ నిస్వార్థంతో నిజాయితీగా బ్రతకాలని హితవు పలికారు. నన్నపనేని నాగేశ్వరరావు మాట్లాడుతూ తల్లి బిడ్డలకు మంచి ఆహారాన్ని అందించాలని బయట దొరికే చిరుతిళ్లు జంక్ ఫుడ్స్ నుండి పిల్లలను దూరంగా ఉంచాలని అన్నారు. వల్లభనేని వాణి మాట్లాడుతూ ఎస్ ఎల్ ఎం చైతన్య విద్యార్థులు ఇంగ్లీష్ గ్రామర్ నందు మంచి నైపుణ్యం కలిగి ఉంటారని అన్నారు. నిర్మల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల వివి ప్రసాద్ మాట్లాడుతూ ఎస్ ఎల్ ఎం చైతన్య యాజమాన్యం పేద మధ్యతరగతి కుటుంబాలకు క్వాలిటీ విద్యను అందుబాటు ఫీజులతో అందిస్తోందని అటువంటి ఎస్ఎల్ఎం చైతన్య సంస్థలను ప్రోత్సహించాలని అన్నారు. నాలుగు దశాబ్దాల పాటు మంగళగిరిలో నాణ్యమైన విద్యను అందుబాటులోకి తెచ్చిన కొల్లి నాగేశ్వరరావు మాస్టారు, ఏపీ రెసిడెన్షియల్ స్కూల్ రిటైర్డ్ హెడ్ మాస్టర్ కొమ్మూరి పూర్ణచంద్రరావు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ రిటైర్డ్ మేనేజర్ జివెల్ రామ్మోహన్రావు, అనపర్తి జూనియర్ కళాశాల రిటైర్డ్ లెక్చరర్ బిట్ర ఉదయభాస్కర్, ఆర్యవైశ్య కళ్యాణ మండపం ప్రెసిడెంట్ మద్దుల ప్రసాద్, రిటైర్డ్ ఎంఈఓ సిహెచ్ జార్జి, వెటర్నరీ డాక్టర్ సురేష్, ఫిజియోథెరపీ డాక్టర్ వీరయ్య లను ఘనంగా సత్కరించారు . ఎస్ఎల్ఎం పూర్వ విద్యార్థి మద్దుల కిషోర్ (ఎన్నారై) వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం పదో తరగతి చదువుతున్న రేష్మి, ప్రణతి, సబిహాలకు పదివేల రూపాయలు బహుమతిని అందించారు. ఈ వార్షికోత్సవ వేడుకలలో విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి.

# దివంగత మోహనరావు నాటకరంగానికి చేసిన సేవలు చిరస్మరణీయం

**తెనాలి టౌన్, ఫిబ్రవరి24,(ప్రభాతవార్త):** సాంఘిక నాటకరంగంలో నటుడు బడుగు మోహన రావు చేసిన సేవలు చిరస్మరణీయ మని,పలువురు కళాకారులు మోహనరావు కళాసేవలను కొనియాడారు. ఇటీవల అనారోగ్యంతో అకాలమృతి చెందిన మోహనరావు సంతాప సభ పట్టణ రంగస్థల కళాకారుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం బుర్రిపాలెం రోడ్ లోని కళాకారుల భవనంలో మంగళవారం నిర్వహించారు. సంఘం వర్కింగ్



ప్రెసిడెంట్ గరికపాటి సుబ్బారావు సభకు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా సంఘ కార్యవర్గసభ్యులు, దివంగత మోహనరావు సంఘానికి చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. మోహనరావు కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.వందలాది నాటకాలను ప్రదర్శించి ఉత్తమనటునిగా అవార్డులు, రివార్డులు సొంతం చేసుకున్నారని వక్తలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షురాలు బుర్రా జయలక్ష్మి,గౌరవ అధ్యక్షులు ఆరాధ్యుల కోటేశ్వరరావు, కార్యనిర్వాహక అధ్యక్షులు గరికపాటి సుబ్బారావు, కార్యదర్శి ఆరాధ్యుల ఆదినారాయణ, కార్యనిర్వాహక కార్యదర్శి మధుకర్,కోశాధికారి మేరుగే రామలింగేశ్వర రావు, సంఘ సభ్యులు ఐనాల మల్లేశ్వరరావు, దేవరపల్లి భవాని,శుద్ధపల్లి శరత్, వెంకయ్య, పందిటి సుబ్బారావు,మేరుగ సంజీవరావు, గోవతోటి ఎలీషా,కనపర్తి బెన్ హర్, లక్ష్మీ మ్రతులసి, జ్యోతి,జయ మాధురి,పలువురు కళాకారులు పాల్గొన్నారు.

# చందూస్ సిల్వర్ కప్ క్రికెట్ చాంపియన్స్‌గా విజ్ఞాన్స్ యూనివర్సిటీ

## -అధ్యాపకుల టోర్నీలో మరోసారి విజ్ఞాన్ ఆధిపత్యం

**పొన్నూరు, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:** గుంటూరులోని జేకేసీ కళాశాల ఆధ్వర్యంలో అధ్యాపకుల కోసం ప్రతి ఏటా నిర్వహించే ప్రతిష్టాత్మక 29వ ఎడిషన్ చందూస్ సిల్వర్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌లో విజ్ఞాన్స్ యూనివర్సిటీ జట్టు విజేతగా నిలిచిందని యూనివర్సిటీ ఇంచార్జి వైస్ చాన్సలర్, ప్రొఫెసర్ కేవీ క్రిష్ణకిషోర్ మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన అభినందన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత నాలుగు ఎడిషన్లలో(2023, 2024,2026)మూడు సార్లు విజ్ఞాన్స్ యూనివర్సిటీ జట్టు విజేతగా నిలవడం విశేషమన్నారు. ఇది అధ్యాపకుల్లో క్రీడాస్ఫూర్తి, జట్టు సమన్వయం, క్రమశిక్షణకు నిదర్శనమన్నారు. స్థానిక జెకేసీ కళాశాల క్రికెట్ మైదానంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ జట్టు ఆర్‌కే ఇంజనీరింగ్ కళాశాల జట్టుపై 56పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన విజ్ఞాన్స్ యూనివర్సిటీ జట్టు నిర్ణీత 20ఓవర్లలో 9వికెట్ల నష్టానికి 164పరుగులు సాధించింది. జట్టు బ్యాట్స్‌మెన్‌లో గిరిధర్ 31పరుగులు,(33బంతుల్లో 2ఫోర్లు, 2సిక్స్‌లు), పూర్ణచంద్రరావు 20పరుగులు(8బంతుల్లో 3సిక్స్‌లు) చేసి జట్టుకు బలమైన స్కోర్‌ను అందించారు. ఆర్‌కే ఇంజనీరింగ్ కళాశాల బౌలర్లలో పందిరి అజయ్‌బాబు, హుస్సేన్‌లు చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం 165పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన ఆర్‌కే ఇంజనీరింగ్ కళాశాల జట్టు విజ్ఞాన్స్ బౌలర్ల దాడిని ఎదుర్కోలేక 14 ఓవర్లలో 108పరుగులకు



ఆలౌట్ అయింది. ఆ జట్టులో ప్రవీణకుమార్ 25 పరుగులతో(13బంతుల్లో 3ఫోర్లు, 1సిక్స్) రాణించారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ బౌలర్లలో మాదినేని లోకేష్ అద్భుత ప్రదర్శన కనబరచి 6వికెట్లు పడగొట్టగా, వడ్డల సురేష్ 2వికెట్లు సాధించి జట్టును విజయతీరాలకు చేర్చారు. టోర్నమెంట్‌లో ఉత్తమ బ్యాట్స్‌మెన్‌గా గిరిధర్(విజ్ఞాన్స్ యూనివర్సిటీ-132 పరుగులు), ఉత్తమ ఆల్‌రౌండర్‌గా మాదినేని లోకేష్(82పరుగులు, 13వికెట్లు) ఎంపికయ్యారు. విద్యా రంగంలోనే కాకుండా క్రీడా రంగంలో కూడా విజ్ఞాన్స్ యూనివర్సిటీ అధ్యాపకులు ప్రతిభ కనబరుస్తుండడం గర్వకారణమని తెలిపారు. చందూస్ సిల్వర్ కప్ విజేతలుగా నిలిచిన క్రికెట్ జట్టు సభ్యులను విజ్ఞాన్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య, ఇంచార్జి వీసి కేవీ క్రిష్ణకిషోర్, రిజిస్ట్రార్ పీఎంవీ రావు, డీన్లు, విభాగాధిపతులు, అధ్యాపక సిబ్బంది అభినందించారు.

# దళిత వృద్ధురాలిపై కులదూషణపై కఠినచర్యకై ఎంఆర్పిఎస్ డిమాండ్

**తెనాలి టౌన్, ఫిబ్రవరి24,(ప్రభాతవార్త):** దళిత వృద్ధురాలిపై కులదూషణకు పాల్పడిన న్యాయవాదిపై కఠినచర్యలు తీసుకోవాలని, ఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు కిన్నెర నాగరాజు డిమాండ్ చేశారు.స్థానిక ఐతనగర్ కి చెందిన దళిత మాదిగలంజా,అని మాల మాదిగలకు కేసులు తీసుకొని మిమ్మల్ని మెట్లు ఎక్కనివ్వటమే తప్పు అని దుర్భాషలు మాట్లాడి, నన్ను గొంతు పిసికి జుట్టు లాగి కింద పడేసేసి,మాఇంటిలో పాచి పని చేసే మీరు మామీద కంప్లైట్ చేస్తావా




వృద్ధురాలు పినపాటి శారద(మాదిగ)తన ఆస్తి విషయంపై కేసును న్యాయవాది గొడవర్తి భాస్కరరావుకు అప్పగించగా,ఆ కేసుకు సంబంధించి ఫీజును సుమారుగా3లక్షలు తీసుకొని సంబంధిత బాధ్యతారాహిత్యం గా వ్యవహరించి, ఆపోజిట్ వాళ్లతో లాలూచీపడి,వాళ్లతో చేతులుకలిపి వాళ్ళ దగ్గర డబ్బులు తీసుకొని,తన కేసును డిక్రీ చేయించాడని,గొడవర్తి భాస్కరరావు మా కేస్ కి డిక్రీ చేయించిన విషయము, మాకు కోర్టుద్వారా తెలిసిందని,దీనిపై భాస్కరరావు మీద తెనాలి బార్ అసోసియేషన్ కి మరియు ఆంధ్రప్రదేశ్ బార్ అసోసియేషన్ కి నాకు జరిగిన అన్యాయం గురించి ఫిర్యాదు చేశానని తెలిసి, న్యాయవాది గొడవర్తి భాస్కర్ రావు, నా భర్త ఇంట్లోలేని సమయం చూసి నన్ను చంపడానికి నా ఇంటికివచ్చి నా గొంతు పిసికి జుట్టు పట్టుకొని కొట్టి,ఏమే మాదిగ లంజా,నామీద బార్ అసోసియేషన్ లో కంప్లైంట్ చేస్తావా మాదిగలంజ, మా దొడ్లు కడగాలి ఇల్లు కడగాలి,నా బట్టలు ఉతకాలి,అని గొంతుమీద కాలేసి తొక్కుతూ ఉండగా నేను పెద్దగా కేకలు వేసేసరికి అతను అక్కడి నుంచి పారిపోవటం జరిగింది. సదరు విషయం తెనాలి పట్టణం రెండో పట్టణం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసు వారు నేనుఇచ్చిన కంప్లైంట్ మీద ఎస్సీ ఎస్టీ అత్యాచార చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గుంటూరు జిల్లా అధ్యక్షులు కిన్నెర నాగరాజు మాదిగ మాట్లాడుతూ, బాధిత కుటుంబానికి దళితుల పట్ల ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ నాయకత్వం అండగా ఉంటుందని భరోసా ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కో కన్వీనర్ ఉన్నం ధర్మారావు మాదిగ,లీగల్ సెల్ రాష్ట్ర అడ్వకేట్ చిలువూరు నాగరాజు మాదిగ,ఆనంద్, జనార్ధన్,యోబు,రమేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# రెండు చోట్ల ఓట్లు ఉంటే తొలగించాలి

**కొల్లిపర, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** ఓటర్లకు రెండు చోట్ల ఓటు హక్కు ఉంటే గుర్తించి తొలగించాలని ఆర్ఐ వంశీకృష్ణ చెప్పారు. మంగళవారం కొల్లిపర మండల రెవెన్యూ కార్యాలయంలో బిఎల్ఓల సమీక్షా సమావేశం



జరిగింది. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ ఓటర్లు ఎక్కడ నివాసం ఉంటే ఆ గ్రామంలో మాత్రమే ఓటు హక్కు కల్పించాల్సి ఉంటుందన్నారు.అర్హులైన వారందరికీ ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత బిఎల్ఓలపై ఉందన్నారు.2002 ఓటర్ల లిస్టుతో 2025 ఓటర్లతో మ్యాపింగ్ చేయాలన్నారు.ఓటర్ల చేర్పులు,మార్పులపై బిఎల్ఓలు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి యాప్ ద్వారా సరిచేయాలని ఆయన సూచించారు.

# రక్తదానంతో దీర్ఘకాలిక ఆరోగ్య ప్రయోజనాలు

## -రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ రవినాయుడు

**మంగళగిరి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** స్వచ్ఛందంగా రక్తదానం చేయడం వల్ల దీర్ఘకాలిక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని అంధ్రప్రదేశ్






రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్ ) చైర్మెన్ రవి నాయుడు అన్నారు. ప్రతి ఒక్కరూ రక్తదానాన్ని బాధ్యతగా తీసుకుని కీలక పరిస్థితుల్లో అవసరమైన వారికి ప్రాణధానం చేసేందుకు ముందుకు దావాలని కోరారు. మంగళవారం ఉదయం విజయ వాడ ఎన్టీఆర్ ట్రస్ట్ సహకారంతో ఎస్ఆర్ ఎం విశ్వవిద్యాలయంలో ఉచిత రక్తదాన శిబిరం జరిగింది. యూనివర్సిటీ ఉప కులపతి ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. శాప్ చైర్మన్ రవి కుమార్ ముఖ్య అతిధిగా హాజరై శిబిర నిర్వహణను పర్యవేక్షించారు. స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన విద్యార్థులు, ఉద్యోగులు, ఎన్ సీ సీ వాలెంటీర్ల ను పేరు పేరునా పలకరించి వారిని అభినందించారు. ఎక్కువ ముంది విద్యార్థులు రక్తదానం చేసేందుకు ముందుకు రావడం అభినంద నీయమని ఉపకులపతి ఆచార్య సతీష్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి పర్యవేక్షణలో కొనసాగుతున్న ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని శిబిర నిర్వహణ ఇన్చార్జ్ రవి కుమార్ పేర్కొన్నారు. డాక్టర్ జ్యోత్న దేవి డాక్టర్ పవన్ దగ్గరుండి రక్తదాన కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారని వివరించారు. ఒక్కొక్క దాత నుంచి 350 మిల్లీలీటర్ల రక్తాన్ని సేకరించి భవిష్యత్తులో బాధితుల అవసరార్థం వినియోగి స్తామని పేర్కొన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ ముత్తం 410 మంది విద్యార్థులు, ఉద్యోగులు రక్త దానం చేశారని నిర్వాహకులు వివరించారు. ఈ సందర్భంగా హెచ్ డీఎఫ్సీ బ్యా బ్యాంకు సహకారంతో సమకూర్చిన కప్, ప్రశంసా పత్రాలను రక్త దాతలకు అందజేశారు. డాక్టర్ జ్యోత్స, డాక్టర్ పవన్, ఎసీఆర్ ఎం వర్సిటీ అసోసియేట్ డైరెక్టర్ రేవతి, కార్యక్రమ ఇన్ చార్జి రవి శాప్ ఛైర్మన్ రవి నాయుడును శాలువాతో సత్కరించి జ్ఞాపికను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ప్రేమ్ కుమార్, ఎన్సీసీ, ఎన్.ఎస్.ఎస్. వాలెంటీర్లు పాల్గొన్నారు.

# ఎన్నారైలో ఘనంగా ఎంబీబీఎస్ బ్యాచ్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**మంగళగిరి, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీ, హాస్పిటల్‌లో 2020-2026 ఎంబీబీఎస్ బ్యాచ్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మొత్తం 193 మంది ఎంబీబీఎస్ విద్యార్థులు పట్టాలు అందుకుని వైద్య వృత్తిలోకి అడుగుపెట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లావు రత్తయ్య హాజరై ఎం బీ బీఎస్ విద్యార్థులకు డాక్టర్ పట్టాలను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా లావు రత్తయ్య మాట్లాడుతూ వైద్య వృత్తి ఒక సేవామార్గమని, నైతిక విలువలు, సేవాభావంతో ముందుకు సాగాలని సూచించారు. ఎన్ఆర్ఐ అడ్మినిస్ట్రేటర్ మండవ విష్ణువర్ధన్ రావు మాట్లాడుతూ సమాజానికి నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీ ఎప్పుడూ ముందుంటుందని తెలిపారు. పట్టభద్రులైన విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తూ సంస్థకు కీర్తి తీసుకురావాలని ఆకాంక్షించారు.కళాశాల యాజమాన్యం పట్టభద్రులను అభినందిస్తూ, సమాజానికి ఉత్తమ వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించింది. కార్యక్రమం ఆనందోత్సాహాల మధ్య ముగిసింది. ఈ



కార్యక్రమంలో డీన్ డాక్టర్ లక్ష్మీ, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ వెంకటేశ్వరరావు, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కుమార్ చౌదరి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఫణీంద్ర, ఇతర విభాగాధిపతులు, అధ్యాపక వర్గం తదితరులు పాల్గొన్నారు.

# ఛలో కలెక్టర్ కార్యక్రమం జయప్రదం చేయాలి

**కొల్లిపర, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త:** పంచాయతీ కార్మికుల జీతాలు పెంచాలని,టెండర్లు రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 27వ తేదీ నిర్వహించే ఛలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా



నాయకుడు ములకా శివసాంబిరెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం కొల్లిపరలో ఏర్పాటు చేసిన పంచాయతీ కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు చెల్లిస్తున్న విధంగా పంచాయతీ కార్మికులు ఎన్ఎంఆర్గ్రీన్ అంబాసిడర్లకు రూ.21 వేల జీతం చెల్లించాలని డిమాండ్ చేశారు.ప్రతి నెలా 5వ తేదీ లోపు జీతాలు చెల్లించాలన్నారు. తక్షణమే జీతం బకాయిలను మంజూరు చేయాలని ఆయన కోరారు.కార్మికులకు గుర్తింపు కార్డులు,ఇపిఎఫ్,ఇఎస్ఐ గ్రాట్యూటీ పెన్షన్ సెలవులు అమలు చేయాలని కోరుతూ గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు పాల్గొనాలని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు కె.చంద్రశేఖరరావు ,శేషయ్య ,సీతమ్మ,ఏసుపాదం,రమణ,గోపి,చంటి,పూర్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా పాలనలో పశుసంవర్ధక శాఖ నిర్వీర్యం

## -తెలుగు రైతు సేన అధ్యక్షులు విజయకుమార్

**వట్టిచెరుకూరు, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** గత వైసిపి ఐదేళ్ల పాలనలో పశుసంవర్ధక శాఖను పూర్తిగా నిర్వీర్యం చేసిందని తెలుగు రైతు సేన అధ్యక్షులు చిరుకూరి విజయకుమార్ అన్నారు. మండలం లోని పుల్లడిగుంట గ్రామం లో మంగళవారం తెలుగు రైతు సేన అధ్యక్షులు విజయకుమార్ ప్రభాత వార్త ప్రతినిధితో మాట్లాడు తూ..గత ప్రభుత్వంలోని నాయకులు వారి స్వార్థం కోసం, వారిపై ఉన్న కేసుల భయంతో అప్పటి కేంద్ర ప్రభుత్వానికి ఊడిగం చేస్తూ పాడి పరిశ్రమను అతలాకుతలం చేశారని విమర్శించారు. రైతులకు ఆర్థికంగా అండగా నిలబడే పాడి రంగాన్ని గుజరాత్ కంపెనీకి దారాదత్తం చేసి చేతులు దులుపు కున్నారని మండి పడ్డారు. ఆంధ్ర ప్రదేశ్లోని డైరీరంగంపై ఉక్కుపాదం మోపి, పాడి రైతుల అభివృద్ధిని క్షీణదశకు తీసుకువచ్చారని అన్నారు. కూటమి ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి పాడి పరిశ్రమను అభివృద్ధిలో దూసుకు పోయేలా చేస్తూ రైతులకు ఆర్థికంగా చేయూతను అందిస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గ్రామంలో పశువైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ, పశుగ్రాసాలను ఉచితంగా అందించే ప్రణాళిక చేయడం శుభ పరిణామం అన్నారు. గత వైసిపి పాలనలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పనిచేస్తున్న పశువైద్యశాలలు అలంకారప్రాయంగా ఉన్నాయని, పశువుల మందులు, పరికరాలు, సిబ్బంది లేరని విమర్శించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పశుసంవర్ధక శాఖ పునరుజ్జీవనానికి చర్యలు తీసుకుంటుందని చెప్పారు.రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్ని శాఖలకు తాళాలు వేసిందని వివరించారు. ముఖ్యంగా పశుసంవర్ధక శాఖను పూర్తిగా నిర్వీర్యం చేసి అభివృద్ధిని పూర్తిగా అనారోగ్యం పాలు చేసిందని విమర్శించారు. వైసీపీ హయాంలో రైతులు, పశుపోషకులకు అవసరమైన కనీస మౌలిక సదుపాయాలు కూడా అందించలేని దుస్థితి మన కళ్ళతో చూసామని గుర్తుచేశారు. వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా నూతనంగా ఒక్క



ప్రభుత్వ పశు వైద్యశాలను నిర్మించిన దాఖలాలులేవని తెలియజేశారు. కొన్నిచోట్ల పశు చికిత్సకు ఉన్న వైద్యశాలలు శిథిలావస్థకు చేరినా అటువైపు కన్నెత్తి చూసినా దాఖలాలు లేవని, పశువులు అనారోగ్యానికి గురైతే వాటిని చూసే సిబ్బంది కూడా లేకుండా పశుసంవర్ధక శాఖను నిరక్ష్యం చేశారని మండిపడ్డారు. . శిథిలావస్థలో ఉన్న భవనాల స్థానంలో కొత్త భవనాల నిర్మాణానికి ఆర్ఐడిఎఫ్ నాబార్డ్, ఈఎస్విహెచ్ది నిధుల సహకారంతో ఇప్పటివరకు సుమారు 450 పైగా భవనాల కూటమి ప్రభుత్వం నిర్మించిందని వివరించారు. కొత్త భవనాలకు రూ.265 కోట్లు శిథిలావస్థకు చేరిన వైద్యశాలల మరమ్మత్తుకు రూ.37.40 కోట్లు అవసరమని మంగళవారం జరిగిన శాసనసభ సమావేశాల్లో వ్యవసాయం, పశుసంవర్ధక శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు వెల్లడించడం చాలా సంతోషంగా ఉందన్నారు. వైసీపీ ప్రభుత్వంలా పశుసంవర్ధకశాఖను నిర్వీర్యం చేయడకుండా, రైతులు, పశు పోషకులకు ఉపయోగపడే విధంగా పశుసంవర్ధక శాఖను బలోపేతం చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళుతుందని వెల్లడించారు.

# గ్రామాల్లో బాల్యవివాహాల నిరోధంపై అవగాహన కల్పించాలి

## -ఏపిఎం జోయిబాబు

**పొన్నూరు, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:** గ్రామాల్లో బాల్యవివాహాల నిరోధంపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని ఏపిఎం జోయిబాబు సూచించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన పారిశుధ్యం తదితర అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించడం, హానికర చెత్తను విడగొట్టడం వంటివాటిపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరాన్ని ఆయన గుర్తు



గ్రామ సమైక్య సభ్యుల శిక్షణా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో ఆరోగ్యం, పోషణ, ఆహారము, పారిశుధ్యం తదితర అంశాలపై ప్రతి కుటుంబంలో, సంఘంలో సమావేశాలు నిర్వహించి చైతన్య పరచి ప్రతి అంశంలో మార్పు తెచ్చే విధంగా చూడాలన్నారు. మంచి పోషకాహారం, బాల్యవివాహాలు, చేశారు. శిక్షణ పొందిన శిక్షకులు గ్రామాల్లో సత్ఫలితాలు వచ్చే విధంగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ మహేశ్వరి, మండల సమైక్య అధ్యక్షురాలు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు కిరణ్, పరిమళ, విజయబాబు, మండల సమైక్య అకౌంటెంట్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ అండగా ఉంటుంది

## -వైకాపా సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ

**పొన్నూరు, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని ఆ పార్టీ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ అన్నారు. మండల పరిధిలోని మాచవరం గ్రామానికి చెందిన



వైసీపి నాయకురాలు అన్నే సరిత కుమారుడు ప్రహ్లాద్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నాడు. ఈ విషయం తెలుసుకొన్న అంబటి మురళీకృష్ణ ప్రహ్లాద్‌ను పరామర్శించారు. రోడ్డు ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకొన్నారు. ధైర్యంగా ఉండాలని అన్నే సరితకు ధైర్యాన్నిచ్చారు. పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. అంబటి వెంట పలువురు నాయకులు, కార్యకర్తలున్నారు.

# సేవ్ బేబి పునర్విక కార్యక్రమం

**పొన్నూరు, ఫిబ్రవరి 24,ప్రభాతవార్త:** జనసేన పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం సేవ్ బేబి పునర్విక అంటూ ప్రజలు, ప్రయాణీకులు, దాతల



నుంచి విరాళాలు సేకరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పట్టణంలోని గుంటూరు బస్టాండ్,ఎస్పీపీరోడ్డు,గాంధీబొమ్మ సెంటర్, మార్కెట్ సెంటర్, రేపల్లె బస్టాండ్ సెంటర్, రైల్వే స్టేషన్ రోడ్డు, జీబీసి రోడ్డు, తదితర ప్రాంతాల్లో బిక్షాటన చేసి పునర్విక వైద్య చికిత్స కోసం ప్రజల వద్ద నుంచి సహాయాన్ని కోరారు. జనసేన పార్టీ కార్యదర్శి దేశంశెట్టి సూర్య నేతృత్వంలో పలువురు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని పునర్విక వైద్య సహాయం కోసం అర్థించారు. పునర్వికకు సహాయం చేసేందుకు ఆబాలగోపాలం కార్యక్రమంలో పాల్గొని తమ వంతు సహాయాన్ని అందించారు.

# దురుద్దేశ పూరిత ఆరోపణలు తగదు

**గుంటూరు విద్య ఫిబ్రవరి 24 ప్రభాతవార్త:** కొన్ని పత్రికల్లో తనపై వచ్చిన ఆరోపణలను ఖండిస్తున్నానని దురుద్దేశ పూరిత ఆరోపణలు తగదని శ్రీ వజ్ర బాబు ఒక ప్రకటన లో పేర్కొన్నారు. ఆ వార్తల్లో పేర్కొన్న అంశాల్లో ఎలాంటి వాస్తవం లేదని ఆయన స్పష్టం చేశారు.తన సోదరుడు డైమండ్ బాబు రాజకీయాల్లో ఉన్నప్పటికీ, ఆయనతో తనకు ఎటువంటి వ్యక్తిగత లేదా ఆర్థిక సంబంధాలు లేవని వజ్ర బాబు తెలిపారు. కుటుంబ పరంగా కూడా ఎలాంటి లావాదేవీలు జరగలేదని ఆయన పేర్కొన్నారు. గతంలో డైమండ్ బాబు గుంటూరు డిప్యూటీ మేయర్‌గా పనిచేసినప్పటికీ, తాను ఒక్కరోజు కూడా నగరపాలక సంస్థ కార్యాలయ మెట్లు ఎక్కలేదని స్పష్టంచేశారు.అలాగే, తన వద్ద డ్రైవర్‌గా పనిచేసే వ్యక్తికి సాలెం రాజు అనే వ్యక్తితో వ్యక్తిగత విభేదాలు ఉన్నాయని తెలిపారు. ఆ వ్యక్తిగత కక్షల నేపథ్యంలో ఉద్యోగిగా ఉన్న తనను వివాదంలో ఇరికిస్తే కొందరికి లాభం ఉంటుందని భావించి, తన పేరును ఉద్దేశపూర్వకంగా ఈ వివాదంలోకి లాగారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

# వైకుంఠపురం దేవస్థాన దుకాణాలకు బహిరంగవేలం

**తెనాలి మున్సిపాలిటీ ఫిబ్రవరి 24(ప్రభాతవార్త):** తెనాలి పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం వైకుంఠపురం నందు,మంగళవారం దేవస్థానానికి చెందిన 10 వ్యాపార దుకాణ సముదాయాలకు,ఈ టెండర్లు,సీల్డ్ టెండర్లు మరియు బహిరంగవేలం నిర్వహించారు.దేవాదాయ ధర్మాదాయశాఖ,తెనాలి తనిఖీదారు వారి సమక్షంలో నిర్వహించిన ఈ బహిరంగ వేలంలో,ఈటెండర్లు ఏమీ దాఖలుకాలేదని,సీల్డ్ టెండర్ లో 1)తాత్కాలిక పెండ్లి మండపాలు మరియు లైటింగ్,2)సెల్ ఫోన్ డిపాజిట్ కౌంటర్ లకు మరియు బహిరంగవేలంలో 1)కేటరింగు 2)దేవస్థాన ఆవరణలో ఫోటోలు తీసుకునే లైసెన్స్ హక్కులను, గతసంవత్సరం కంటే హెచ్చుమొత్తంలో పాడుకోవటం జరిగిందని, దేవస్థాన కార్యనిర్వాహణాధికారి వి. అనుపమ ఒక ప్రకటనలో తెలిపారు.

# సోనాట కొత్త బ్రాండ్ ఫిల్మ్ వాచ్ అవుట్ ఫర్ అజ్

**విజయవాడ, ఫిబ్రవరి 24, ప్రభాతవార్త :** లక్ష్యం, వేగం మరియు ఆత్మవిశ్వాసంతో నడిచే తరాన్ని సోనాట యొక్క కొత్త బ్రాండ్ ఫిల్మ్, వాచ్ అవుట్ ఫర్ అజ్ వేడుక జరుపుకుంటున్నట్లు టైటాన్ కంపెనీలో అనలాగ్ వాచీల చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ రంజని కృష్ణస్వామి తెలిపారు. హీరోలను వారు ఎక్కడి నుండి వచ్చారో కాదు, వారు ఎంత దూరం వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారనే దాని ద్వారా నిర్వచిస్తారన్నారు.

# పారిశుద్ధ్యపనుల పర్యవేక్షణలో పట్టణ ఆరోగ్యశాఖాధికారి

**తెనాలి మున్సిపాలిటీ ఫిబ్రవరి 24(ప్రభాతవార్త):** మున్సిపల్ ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మొవ్వ ఏసుబాబు మంగళవారం పట్టణంలోని 4 వ వార్డులో జరుగుతున్న ప్రత్యేక పారిశుధ్య పనులను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.బీసీ కాలనీ,పరుచూరువారి వీధి,దానబోయిన వారీ వీధి, నరేంద్ర దేవ్ కాలనీ తదితర ప్రాంతాల్లో జరుగుతున్న కాలువ పూడికతీత పనులను పరిశీలించారు.కాలువలో ఉన్న సిల్ట్ ను ఎప్పటికప్పుడు తీయించి మురుగునీటి పారుదలకు ఆటంకం లేకుండా చూడాలని ఆయన సిబ్బందిని ఆదేశించారు. కాలువలలో నుండి తీసిన సిల్ట్ పోగులను వెంటనే తరలించాలని సిబ్బందికి తెలియజేశారు.మురుగు కాలువలో చెత్త ఇతర వ్యర్థాలు వేయవద్దని,చెత్త ను తడిచెత్త,పొడిచెత్తగా వేరు చేసి పురపాలకసంఘ సిబ్బందికి అందించాలని స్థానికులను ఆయన కోరారు.ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ అనుపమ,పారిశుధ్యసిబ్బంది పాల్గొన్నారు.



25-02pg10 12 GNT_25-02pg10.qxd 24/Feb/26 11:39 PM Page 1






# తిలక్! తొందరపడకు

## ఛేజ్ మాస్టర్ కావాలంటే కోహ్లీలా ఆడు: కైఫ్

*వెస్టిండీస్ చేతిలో జింబాబ్వే చిత్తుగా ఓడింది. కరేబియన్ల నెట్ రన్‌రేట్ 5కు పైగా ఉంది. మరోవైపు టీమిండియాపై నెగ్గిన సౌతాఫ్రికా 3.8 నెట్ రన్‌రేట్ కలిగివుంది. ఈ పరిస్థితుల్లో సూర్యసేన సెమీస్ అవకాశాలు మిణుకుమిణుకు మంటున్నాయి. వెస్టిండీస్, జింబాబ్వేలపై విజయాలు సాధిస్తేనే సెమీస్ ఛాన్స్. ఫస్ట్ డౌన్‌లో వచ్చే తిలక్ వర్మ బాధ్యతగా 20 ఓవర్ల వరకూ ఆడాలని మాజీలు సూచిస్తున్నారు.*

**చెన్నై:** హైదరాబాదీ స్టయిలీష్ బ్యాట్స్‌మన్ తిలక్ వర్మ పొట్టి క్రికెట్‌లో టీమిండియా నమ్మకమైన బ్యాట్స్‌మెన్‌గా ఎదిగాడు. దుబాయ్‌లో జరిగిన ఫైనల్లో పాకిస్థాన్‌ను ఉతికిఆరేసి ఒంటిచేత్తో ఆసియాకప్‌ను అందించాడు. టీ20 ప్రపంచకప్‌లోనూ తిలక్ మార్కు ఇన్నింగ్స్‌లను ఫ్యాన్స్ ఆశించారు. దాన్ని నిలబెట్టుకునేలాగా మొదటి నాలుగు మ్యాచ్‌లు ఆడాడు. అమెరికాపై 25 రన్స్, నమీబియాపై 25 రన్స్, పాకిస్థాన్‌పై 25 రన్స్, నెదర్లాండ్స్‌పై 31రన్స్.. ఇలా నాలుగు మ్యాచ్‌ల్లో 106 రన్స్ సాధించాడు. ఇవన్నీ కూడా తొలి వికెట్ తొందరగా పడినపుడు టీమిండియా ఇన్నింగ్స్‌ను నిలబెట్టినవే. కాకపోతే వాటిని బిగ్‌స్కోర్లుగా మలచలేకపోయాడు. సౌతాఫ్రికాపై సూపర్8 మ్యాచ్‌లో ఓపెనర్ ఇషాన్ కిషన్ డకౌట్ అయిన పరిస్థితుల్లో తిలక్ ఆడిన షాట్ విమర్శలపాలవుతోంది. ఇదే ఓటమికి నాంది పలికిందన్నది సునీల్ గవాస్కర్‌తో గొంతుకలిపే వారి వాదన.

నిజానికి ఫస్ట్ డౌన్ లో బ్యాటింగ్‌కు వచ్చే తిలక్ వర్మకు సొంత స్టయిల్ ఉంది. కోహ్లీలా ఫైటింగ్ స్పిరిట్ కనబరుస్తుంటాడు. అటాకింగ్ ప్లేతో పలు విజయాలు అందించాడు. సౌతాఫ్రికాపై చక్కని రికార్డు ఉంది. ఏడాదిన్నర కిందట సఫారీ బౌలర్లను వారి సొంతగడ్డపై ఉతికి ఆరేశాడు. సెంచూరియన్, జోహాన్నెస్ బర్గ్ టీ20ల్లో శతకాల మోత మోగించాడు. వరుస ఇన్నింగ్స్‌లో రెండు సెంచరీలు చేసిన ఏకైక ఇండియన్‌గా నిలిచాడు. అందుకేనేమో సౌతాఫ్రికాపై ఆడడాన్ని తిలక్ ఎంజాయ్ చేస్తుంటాడు. సౌతాఫ్రికాతో మ్యాచ్ అంటే ఓ కాన్ఫిడెన్స్. ఆ కాన్ఫిడెన్స్‌తోనే కాబోలు తొలి ఓవర్లో ఇషాన్ కిషన్ ఔట్ అయినా ముందుకు వచ్చి భారీ షాట్ ఆడే ప్రయత్నం చేశాడు. పొడగరి పేసర్ యాన్సెన్‌ను టార్గెట్ చేయబోయి వికెట్ కీపర్ చేతికి దొరికాడు. వరుసగా విఫలమవుతున్న ఓపెనర్ అభిషేక్ శర్మతో జత కడుతూ తిలక్ వర్మపై వేటు వేసి.. రిజర్వ్ బెంచ్‌లో ఉన్న సంజూ శాంసన్‌కు అవకాశం ఇవ్వాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి.

బాధ్యతగా ఆడాల్సిన తిలక్ వర్మ..ఇలా ఆడడంపై ఒకవైపు విమర్శలు వస్తున్నా..అతని సపోర్ట్ చేసేవారూ లేకపోలేదు. మాజీ క్రికెటర్ మహ్మద్ కైఫ్.. తిలక్‌ను ఆటతీరును సమర్థిస్తూనే ఆలా ఆడాల్సింది కాదన్నాడు. తిలక్ తొందరపడకు.. ఛేజ్ మాస్టర్ కావాలంటే కోహ్లీలా ఆడు అంటూ విలువైన సలహా ఇచ్చాడు. ఛేజ్ మాస్టర్ అవ్వాలంటే.. 20 ఓవర్ల వరకూ ఆడాలన్నాడు. జట్టులో అభిషేక్, ఇషాన్, సూర్యకుమార్, హార్దిక్ పాండ్య, రింకూ సింగ్ రూపంలో అటాకింగ్ గేమ్ ఆడేవాళ్లు ఉన్నప్పుడు.. చివరివరకూ నిలబడేది ఎవరు? ఈ బాధ్యతను తిలక్ తీసుకోవాలని కైఫ్ వెల్లడించాడు. కైఫ్ సూచనను మిగతా మ్యాచ్‌ల్లో అమల్లోకి తెచ్చి తిలక్ భారీ స్కోర్లు సాధించాలని అతని ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.



# పాక్ ధమాల్

## హ్యారీ బ్రూక్ సూపర్ సెంచరీ - సెమీస్‌లో ఇంగ్లాండ్



**కొలంబో:** టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్‌ను మరో ఓటమి వెక్కిరించింది. గెలిస్తేనే నిలిచే మ్యాచ్ లో ధమాల్‌మంది. ఫర్హాన్ తప్పిస్తే బ్యాటింగ్ దంతా వైఫల్యమే. మరోవైపు హ్యారీ బ్రూక్ సూపర్ సెంచరీతో ఇంగ్లాండ్ రెండు వికెట్లతో నెగ్గింది. వరుస రెండు విజయాలతో సూపర్8 గ్రూప్-2 నుంచి సెమీస్ బెర్త్ ఖాయం చేసుకుంది.

పాకిస్థాన్ నిర్దేశించిన 165 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన ఇంగ్లాండ్‌ను ఆరంభంలో షహీన్ అఫ్రిది బెంబేలెత్తించాడు. ఓపెనర్లు ఫిల్ సాల్ట్(0), జాస్ బట్లర్(2), జాకబ్ బెతెల్(8) లను పదునైన బంతులతో అవుట్ చేశాడు. దీంతో ఇంగ్లాండ్ 35 రన్స్‌కే 3 వికెట్లు కోల్పోయింది. మిస్టరీ స్పిన్నర్ ఉస్మాన్ తారీక్ కూడా వస్తూనే టామ్ బాంటన్(2)ను అవుట్ చేశాడు.

### బ్రూక్స్ కెప్టెన్ ఇన్నింగ్స్

ఒకవైపు వికెట్లు పడుతున్నా మరో ఎండ్‌లో హారీ బ్రూక్స్ కెప్టెన్ ఇన్నింగ్స్ ఆడాడు. ధాటిగా ఆడుతూ సామ్ కుర్రాన్ అండగా స్కోరును వంద పరుగులు దాటించాడు. కుర్రాన్(16) కూడా తారీక్ చేతికి చిక్కాడు. మరోవైపు బ్రూక్స్ పాక్ బౌలర్లపై సిక్స్‌లు, ఫోర్లతో చెలరేగుతూ 28 బంతుల్లో హాఫ్‌సెంచరీ, 50 బంతుల్లో సెంచరీ సాధించాడు. టీ20ల్లో బ్రూక్స్ మొదటి శతకం అందుకున్నాడు. అతని ఇన్నింగ్స్‌లో 10 ఫోర్లు, నాలుగు సిక్స్‌లు ఉన్నాయి. క్రీజ్‌లోకి వచ్చిన విల్ జాక్స్ కూడా బ్యాట్ ఝుళిపించాడు. బ్రూక్స్‌ను షహీన్ క్లీన్ బౌల్డ్ చేశాడు. మరో ఎండ్‌లో 28 రన్స్ చేసిన జాక్స్‌ను, ఓవర్టన్‌ను నవాజ్ అవుట్ చేయడంతో మ్యాచ్ ఉత్కంఠ రేపింది. జోఫ్రా అర్చర్ బౌండరీతో ఇంగ్లాండ్ మరో 5 బంతులుండగానే గెలుపొందింది.

అంతకుముందు టాస్ నెగ్గి బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ ఆరంభంలో తడబడింది. సయీమ్ అయూబ్(7)ను మూడో ఓవర్లో అర్చర్, తరువాతి ఓవర్లో కెప్టెన్ సల్మాన్ ఆఘా(5)ను డాసన్ అవుట్ చేశారు. 27 పరుగులకే రెండు వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడ్డ పాక్‌ను ఓపెనర్ షాహిబ్‌జాదా ఫర్హాన్ ఆదుకున్నాడు. బాబర్ ఆజమ్‌తో కలిసి మరో వికెట్ కోల్పోకుండా 50 మార్కు దాటించాడు. పవర్ ప్లేలో కేవలం 46 పరుగులు మాత్రమే వచ్చాయి. క్రీజ్‌లో కుదురుకున్నాక ఇద్దరూ బ్యాట్ ఝుళిపించారు. పది ఓవర్లకు పాక్ స్కోరు 70కు చేరుకుంది. ఆఖరుకు 46పరుగుల మూడో వికెట్ జోడీని ఓవర్టన్ విడదీశాడు. చక్కని బంతితో బాబర్ ఆజమ్(24 బంతుల్లో 25రన్స్)ను క్లీన్ బౌల్డ్ చేశాడు. మరోవైపు ఫర్హాన్ దాటిగా ఆడుతూ విల్ జాక్స్ బౌలింగ్‌లో ఓ సిక్స్, ఓ సింగిల్‌తో అర్ధసెంచరీ పూర్తి చేశాడు. జోరు మీదున్న ఫర్హాన్‌ను 16వ ఓవర్లో ఓవర్టన్ యార్కర్ బంతితో బోల్తా కొట్టించాడు. అతను చేసిన 63 పరుగుల్లో రెండు సిక్స్‌లు, 7 బౌండరీలు ఉన్నాయి. ఫకర్ జమాన్ 16 బంతుల్లో 25 రన్స్, షాదబ్ ఖాన్ 11 బంతుల్లో 23 రన్స్ ధాటిగా ఆడే ప్రయత్నంలో అవుటయ్యారు. స్లాగ్ ఓవర్లలో పాక్ మరిన్ని వికెట్లు కోల్పోవడంతో నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లకు 164 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ బౌలర్లలో డాసన్ మూడు వికెట్లు.. జోఫ్రా అర్చర్, ఓవర్టన్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. ఈ ఓటమితో పాక్ సెమీస్ ఆశలు దాదాపు గల్లంతయ్యాయి. చివరి మ్యాచ్ శ్రీలంకతో ఆడనుంది.

# తొలి వన్డేలో భారత్ విమెన్స్‌కు షాక్



**బ్రిస్బేన్:** ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్‌ను భారత అమ్మాయిలు ఓటమితో ఆరంభించారు. టీ20 సిరీస్ నెగ్గిన జోష్‌ను తొలి వన్డేలో కొనసాగించలేకపోయారు. బ్రిస్బేన్ వేదికగా జరిగిన తొలి వన్డేలో 6 వికెట్లతో ఆస్ట్రేలియా నెగ్గింది. 3 వన్డేల సిరీస్‌లో 1-0 ఆధిక్యంలో నిలిచింది.

టాస్ నెగ్గి మొదట బ్యాటింగ్‌కు దిగిన భారత్ విమెన్స్ టీమ్ ఆరంభంలో తడబడింది. ప్రతిక రావల్ (0), షెఫాలీ వర్మ(4) వరుస బంతుల్లో పెవిలియన్‌కు చేరారు. జేమీ రోడ్రిగ్(9) కూడా తొందరగానే అవుట్ కావడంతో భారత్ 52 పరుగులకే మూడు వికెట్లు కోల్పోయింది. ఈ దశలో స్మృతి మంధాన (58), కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ (53) బాధ్యతాయుతమైన హాఫ్ సెంచరీలతో జట్టును ఆదుకున్నారు. వీరిద్దరి అవుట్ తర్వాత మరోసారి భారత్ వేగంగా వికెట్లు కోల్పయింది. లోయర్ ఆర్డర్‌లో కాశ్వీ గౌతమ్(43) 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో మెరుపు ఇన్నింగ్స్ ఆడడంతో 200 మార్కు దాటింది. 48.3 ఓవర్లలో 214 పరుగులకు ఆలౌటైంది. ఆ తర్వాత భారత్ మళ్లీ వరుస క్రమంలో వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఆఖర్లో కశ్వీ గౌతమ్ (43) మెరుపు ఇన్నింగ్స్ ఆడటంతో భారత్ 200 పరుగుల మార్కును దాటగలిగింది. ఆస్ట్రేలియా బౌలర్లలో యాష్ గార్డనర్ 3 వికెట్లతో రాణించింది.

215 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 38.2 ఓవర్లలోనే 4 వికెట్లు కోల్పోయి అందుకుంది. ఓపెనర్లు అలిస్సా హీలీ (50), ఫోబ్ లిచ్‌ఫీల్డ్ (32) అద్భుత ఆరంభాన్నిచ్చారు. అనంతరం బెత్ మూనీ (76 నాటౌట్) అద్భుతమైన బ్యాటింగ్‌తో జట్టును గెలుపు తీరాలకు చేర్చింది. భారత బౌలర్లలో శ్రీ చరణి రెండు వికెట్లు, దీప్తీ శర్మ, క్రాంతి తలా వికెట్ సాధించారు.

## రంజీట్రోఫీ ఫైనల్ : పటిష్ట స్థితిలో జమ్ము కశ్మీర్

# శుభమ్ అజేయ సెంచరీ



**హుబ్లీ:** తొలిసారి రంజీ ఫైనల్ చేరి చరిత్ర సృష్టించిన జమ్ముకశ్మీర్ అదే జోరు కనసాగిస్తోంది. హుబ్లీలో ఆరంభమైన రంజీ ట్రోఫీ ఫైనల్లో 8సార్లు ఛాపియన్‌ను సమర్థంగా ఎదుర్కొంది. శుభమ్ పండిర్ అజేయ శతకంతో తొలి రోజు ఆటముగిసేసరికి జమ్ము కశ్మీర్ 2 వికెట్లు కోల్పోయి 284 పరుగులు చేసింది.

టాస్ నెగ్గి మొదట బ్యాటింగ్‌కు దిగిన జమ్ము కశ్మీర్ ఆరంభంలోనే కమ్రాన్ ఇక్బాల్ వికెట్ కోల్పోయింది. ఈ వికెట్ ప్రసిధ్ కృష్ణ పడగొట్టాడు. మరో ఓపెనర్ యావర్ హసన్, శుభమ్ పండిర్ సమర్థంగా కర్ణాటక బౌలర్లను ఎదుర్కొన్నారు. ఇద్దరూ చెరో అర్ధసెంచరీతో జమ్ము కశ్మీర్ స్కోరును 150 మార్కు దాటించారు. అయితే 139 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి మరోసారి ప్రసిధ్ కృష్ణ తెరదించాడు. యావర్‌హసన్ 150బంతుల్లో 88రన్స్ చేశాడు. అతని స్థానంలో క్రీజ్‌లోకి వచ్చిన కెప్టెన్ పరాస్ డోగ్రా(9) కొద్దిసేపటికే గాయంతో రిటైర్డ్‌హర్ట్‌గా వెనుదిరిగాడు. అబ్దుల్ సమద్ అండగా మరో వికెట్ పడకుండా శుభమ్ పండిర్ స్కోరును ముందుకు నడిపాడు. ఈ క్రమంలో శుభమ్(221 బంతుల్లో 117) సూపర్ శతకంతో ఆకట్టుకోగా, సమద్(67 బంతుల్లో 52) అర్ధశతకంతో క్రీజ్‌లో కొనసాగుతున్నాడు. జమ్ము కశ్మీర్ కోల్పోయిన రెండు వికెట్లు కూడా ప్రసిధ్ కృష్ణ పడగొట్టాడు.



# పసిడి తాకట్టురుణాలు రూ.162.7 లక్షలకోట్లు!

**ముంబయి, ఫిబ్రవరి 24:** భారతీయుల్లో బంగారం తాకట్టురుణాలవైపు ఎక్కువ మొగ్గుచూపిస్తున్నారు. సాంప్రదాయంగా లాకర్లలో నిక్షిప్తంచేసుకోవడం మానివేసారు. ఇపుడు బంగారం ధరలు శరవేగంగాపెరగడంతో తాకట్టుపై రుణాలు తీసుకోడానికే ఆసక్తిచూపుతున్నారు. తక్షణమే రుణసదుపాయం చేతిలోకి నగదు వచ్చిపడుతుండటం నెలవారీ వాయిదాల్లోకూడా చెల్లించుకుంటుండటంతో బంగారంరుణాల మార్కెట్ భారీగా పెరిగింది. మూడోత్రైమాసికంలో బంగారం తాకట్టురుణాలు రివ్వున పైకి ఎగిసాయి. వార్షిక పద్ధతిలోచూస్తే 90.3శాతం పెరిగినట్లు క్రిఫ్ హైమార్క్ సర్వేలో తేలింది. గోల్డ్‌రష్‌గా మారుతున్న ఈరుణాలు మరింతగా పెరుగుతున్నాయి. ఈ రుణ పోర్టుఫోలియో ఈ ఏడాది 162.7 లక్షలకోట్లుగా ఉంది. కుటుంబీకులవద్ద ఉన్న ఆభరణాలనుంచి కొత్త అన్వేషణలకు కూడా తాకట్టురుణాలే తీసుకుంటున్నారు. దీనికితోడు బ్యాంకులు కూడా రక్షిత భద్రత ఉన్న రుణాలకే ప్రాధాన్యం ఇస్తుండటంతో ఇవి భారీగాపెరిగాయి. జిఎస్టీ హేతుబద్ధీకరణతోపాటు పండగలసీజన్ కూడా ఇందుకు తోడయింది. అలాగే వాహనఫైనాన్సింగ్‌కూడా భారీగా పెరుగుతోంది. టూవీలర్ ఫైనాన్సింగ్ 46.7శాతంపెరిగినట్లు తెలుస్తోంది. ఆటోరుణాలు త్రైమాసికం వారీగాచూస్తే 22.1శాతంపెరిగాయి. పండగలసీజన్‌లోనే 14.7శాతంపెరిగింది. ఐదులక్షలకుపైబడిన రుణాలు మొత్తం బంగారంతాకట్టురుణాల్లో 36.5శాతంగా ఉనానయి. గత ఏడాదికంటే 24శాతంపెరిగాయి. ఇకగృహరుణాలపరంగాచూస్తే సగటు రుణం 33 లక్షలుగా ఉంది. హైఎండ్ ఆస్తులకోసం అయితే రూ.75 లక్షలవరకూ ఉన్నాయి. హోమ్‌లోన్‌పరంగా అయితే ప్రైవేటు బ్యాంకులే ఎక్కువ వాటా ఉన్నాయి. బిగ్‌హౌస్ లోన్ కేటగిరీలో ప్రైవేటు బ్యాంకులు 50.3శాతం గా ఉన్నాయి. గోల్డ్ రుణాల్లోకూడా 45.8శాతం వాటాతో ఉన్నట్లు తేలింది.

## ప్రభుత్వరంగ సంస్థల ఐపిఒలద్వారా రూ.1.79 లక్షలకోట్లు టార్గెట్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24:** ప్రభుత్వరంగ సంస్థల్లో వాటాలను ఐపిఒ ద్వారా విక్రయించి 2030 నాటికి మొత్తం రూ.1.79 లక్షలకోట్లు సమీకరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రైవైటీకరణ వ్యవస్థనుంచి పక్కకు తొలగి ఇపుడు తాజాగా ఐపిఒలు జారీచేయాలనినిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వసంస్థల్లోని ఆస్తులను మానిటైజ్‌చేయడంద్వారా వచ్చే నాలుగేళ్లలో 183.7 బిలియన్ డాలర్లు సమీకరించేందుకు నీతి ఆయోగ్ ప్రణాళిక రూపొందించింది. ఇందుకోసం కొన్ని ప్రభుత్వశాఖలను కూడా ఎంపికచేసింది. రైల్వేలు, విద్యుత్, పెట్రోలియం, సహజవాయువు, ఏవియేషన్, బొగ్గురంగాల్లో ముందు ఐపిఒలు తీసుకువచ్చేందుకు నీతి ఆయోగ్ నిర్ణయించింది. ప్రధాని నరేంద్రమోడీ రెండో విడతగా ప్రతిపాదించినన ఆలుగేళ్లప్రణాళికలో భాగమే ఈ ఐపిఒలని చెపుతోంది. తొలివిడతగా 2024-25లో 5.3 లక్షలకోట్లు సమీకరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ఆరులక్షలకోట్ల లక్ష్యంలో 90శాతం సాధించింది. అతకుముందు ప్రైవేటీకరణద్వారా నిధుల సమీకరణలో ప్రభుత్వం సవాళ్లు, సమస్యలు ఎదుర్కొంది. అందుకోసం ఇటీవలే నగదీకరణ కార్యక్రమాన్ని ప్రారంభించినా అనుబంధసంస్థల్లో మాత్రమే చేయగలిగింది. ఇపుడు ఐపిఒ రూటులో అయితే నిధుల సమీకరణ లక్ష్యం నెరవేరుతుందన్న భావనతో ఐపిఒమార్గాన్ని అనుసరిస్తోంది. 2024 సార్వత్రిక ఎన్నికల తర్వాత ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణను ప్రభుత్వం వాయిదా వేసింది. కొత్తప్లాన్‌ప్రకారం ఏడు రైల్వే కంపెనీల్లో ఐపిఒలద్వారా 2030 నాటికి రూ.83,700 నిధులు సమీకరించుకోగలుగుతామని ధీమాగా ఉంది స్టాక్ మార్కెట్ లిస్టింగ్స్‌ద్వారా కూడా ఈ ఆర్థికసంవత్సరంలో రూ.17 వేలకోట్లు సమీకరించే లక్ష్యంతో ఉంది. విద్యుత్‌సంస్థల అనుబంధ సంస్థలు కూడా రూ.31 వేల కోట్లు వచ్చేనాలుగేళ్లలో సమీకరించాలి.




## అసలు, వడ్డీ సహా కుంభకోణం మొత్తం చెల్లించిన ఐడిఎఫ్‌సి బ్యాంకు

### రూ.583 కోట్లు జమచేసామని బ్యాంకు ప్రకటన

**ముంబయి,ఫిబ్రవరి 24:** ఐడిఎఫ్‌సిలోని ఛండీగర్ శాఖల్లో ప్రభుత్వ విభాగాలఖాతాల్లో జరిగిన రూ.590 కోట్ల మోసానికి సంబంధించి బ్యాంకు ముందు ప్రిన్సిపల్ మొత్తం, వడ్డీతో సహా రూ.583 కోట్లు చెల్లించినట్లుప్రకటించింది. హర్యానా ప్రభుత్వశాఖల ఖాతాలన్నింటినీ ఉపసంహరించుకునేందుకు నిర్ణయించడంతో బ్యాంకు ముందు తనవంతు బాధ్యతగా తమ వద్ద జరిగిన మోసానికి సంబంధించిన మొత్తంతోపాటు వడ్డీనికూడా ఆయా ఖాతాలకు జమచేసింది. బ్యాంకు షేర్లు ఈ రీఫండ్‌తో కొంతమే రికవరీ అయ్యాయి. ముందురోజు 16శాతం క్షీణించిన షేర్లు రికవరీ వార్త వెలువడటంతో వెంటనే రికవరీ అయ్యాయి. బ్యాంకు పరంగా మొత్తం 100శాతం ప్రిన్సిపల్, వడ్డీ మొత్తాలను చెల్లించామని తెలిపారు. హర్యానా ప్రభుత్వం అంచనావేసిన 583 కోట్లు వెంటనే చెల్లించినట్లు స్టాక్ ఎక్స్ఛేంజికి ఇచ్చిన ఫైలింగ్‌తో తెలిపింది. ఈ వారాంతంలోనే రూ.590 కోట్లు ఛండీఘర్‌బ్రాంచ్‌లోజరిగిందని గుర్తించింది. హర్యానా ప్రభుత్వ ఖాతాల్లోనే ఈమోసం జరిగింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం నివేదికలు, బ్యాంకు ఖాతాల్లో మొత్తాలు పొంతన లేకపోవడంతో వెంటనే సంబంధిత నలుగురు సిబ్బందిని సస్పెండ్‌చేసింది.

## దేశంలో నాలుగు దశాబ్దాల్లో పదిరెట్లు పెరిగిన తలసరి ఆదాయం

**ముంబయి, ఫిబ్రవరి 24:** దేశంలోప్రజల తలసరి ఆదాయం గడచిన నాలుగు దశాబ్దాల్లో పదిరెట్లుపెరిగింది. 1981లో 274 డాలర్లు మాత్రమే ఉన్న తలసరి ఆదాయం 2024 నాటికి 2700 డాలర్లకు పెరిగిందని ఆర్‌బిఐ డిప్యూటి గవర్నర్ పూనమ్ గుప్తా తెలిపారు. జిడిపికంటే వేగంగా తలసరి ఆదాయం పెరుగుతోంది. స్వల్పస్థాయినుంచి 1991నాటికి 306 డాలర్లుగాచేరిందని, ఆ తర్వాత 2024 నాటికి ఒక్కసారిగా పదిరెట్లుపెరిగి 2700 డాలర్లుగా నమోదయిందని గుప్తా వెల్లడించారు. అభివృద్ధి అధ్యయనకేంద్రం (సిడిఎస్)లో జరిగిన 14వ వ్యవస్థాపక దినోత్సవం ప్రసంగంలో పూనమ్ గుప్తా పాల్గొని ప్రసంగించారు. సంస్థ సిడిఎస్‌ను 1970లో కెఎన్‌రాజ్ అనే ప్రొఫెసర్ ఏర్పాటుచేసారు. 1981నుంచి చూస్తే తలసరి ఆదాయం వృద్ధికి 23 ఏళ్లుపట్టిందని, 22 ఏళ్లకాలంలోచూస్తే ఐదురెట్లుపెరిగిందని, చివరకు ఒక్కసారిగా 2700 డాలర్లకు చేరుకుని పదిరెట్లకుపెరిగిందని గుప్తా వెల్లడించారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ ప్రకటించిన ఆర్థిక నివేదికలో తలసరి ఆదాయం 2025 నాటికి 2818డాలర్లు.

## రూ.4 లక్షలకోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి భారీ నష్టాల్లోముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబయి, ఫిబ్రవరి 24:** అమెరికా వాణిజ్య విధానాలపై తాజాగా తలెత్తిన ఆందోళనలతో దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాలను చవిచూశాయి. గత నాలుగు రోజుల్లో ఎన్నడూ లేనంతగా అమ్మకాల ఒత్తిడి పెరగడంతో సూచీలు కుప్పకూలాయి. బ్యాంకింగ్, ఇన్‌ఫ్రా, ఐటీ రంగ షేర్లలో భారీ అమ్మకాలు జరగడంతో సెన్సెక్స్ 1,068.74 పాయింట్లు నష్టపోయి 82,225.92 వద్ద ముగిసింది. మార్కెట్లలో ఇన్వెస్టర్ల సంపద రూ.4 లక్షలకోట్లకు క్షీణించింది. మెటల్స్, ఎఫ్ఎంసిజి రంగాలు మాత్రమే సానుకూలంగాముగిసాయి. నిఫ్టీ 288.35 పాయింట్లు తగ్గి 25,424.65 వద్ద స్థిరపడింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్తగా 15 శాతం తాత్కాలిక టారిఫ్‌లు విధిస్తామని హెచ్చరించడంతో ప్రపంచ వ్యాప్తంగా వాణిజ్య ఉద్రిక్తతలు మళ్లీ రాజుకునే ప్రమాదం ఉందని ఇన్వెస్టర్లు గమనించారు. గతంలో ఆయన విధించిన టారిఫ్‌లు చట్ట విరుద్ధమని అమెరికా సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ, ట్రంప్ తాజా హెచ్చరికలు చేయడంతో అంతర్జాతీయ మార్కెట్ల సెంటిమెంట్ దెబ్బతింది. దీని ప్రభావం భారత మార్కెట్లపై కూడా ప్రతికూలంగా పడింది. ఈ అమ్మకాల ఒత్తిడిలో ఐటీ షేర్లు అత్యధికంగా నష్టపోయాయి. అమెరికా టెక్నాలజీ వ్యయంపై ఆందోళనలు, బలహీనమైన గ్లోబల్ సంకేతాలతో నిఫ్టీ ఐటీ ఇండెక్స్ 4.74 శాతం పతనమై 30,053.50 వద్ద ముగిసింది. ట్రేడింగ్ సమయంలో ఈ సూచీ రెండేళ్ల కనిష్ఠ స్థాయిని కూడా తాకింది. ఐటీ తర్వాత రియాల్టీ రంగం 2.54 శాతం నష్టపోయింది.



అయితే, మెటల్ ఇండెక్స్ మాత్రం మార్కెట్ పతనంలోనూ కాస్త మెరుగ్గా నిలిచింది. విశ్లేషకుల ప్రకారం, నిఫ్టీకి 25,500-25,600 స్థాయి కీలక నిరోధకంగా ఉంది. దీనిపైన నిలదొక్కుకుంటేనే మార్కెట్ పుంజుకునే అవకాశం ఉంటుంది. ఒకవేళ 25,300 స్థాయికి దిగువకు పడిపోతే, అమ్మకాల ఒత్తిడి మరింత పెరగవచ్చని భావిస్తున్నారు.

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అనిశ్చితి, ఏఐ టెక్నాలజీపై ఆందోళనల కారణంగా మార్కెట్లు సమీప భవిష్యత్తులో అస్థిరంగానే కొనసాగవచ్చని నిపుణులు అంచనా వేసారు. బిఎస్ఇ మిడ్‌క్యాప్‌సూచీ 0.21శాతం క్షీణిస్తే

స్మాల్‌క్యాప్ సూచీ 0.51శాతం పెరిగింది. డాలరుతో రూపాయి మారకం విలువలు కూడా 90.95 రూపాయలుగా కొనసాగింది. ఎంసిఎక్స్‌లో పసిడి ఫ్యూచర్స్ ఏప్రిల్ సెటిల్‌మెంట్‌వి 0.48శాతం దిగజారి రూ.160,810గా కొనసాగింది. కమోడిటీ మారెనకట్లలో బ్రెంట్ ముడిచమురు 16 సెంట్లు క్షీణించి బ్యారెల్‌కు 71.65 డాలర్లుగా కొనసాగింది.

# వాణిజ్యం

## బోర్డు ఛైర్మన్ ఎంపికపై నోయెల్‌టాటా అభ్యంతరం!



**ముంబయి, ఫిబ్రవరి 24:** టాటాసన్స్ బోర్డు మంగళవారం నాటి కీలక సమావేశంలో ప్రస్తుత ఛైర్మన్‌న టరాజన్ చంద్రశేఖరన్‌కు మూడోసారి పగ్గాలు అప్పగించడంపై అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి. టాటాసన్స్ వైస్‌ఛైర్మన్, టాటా ట్రస్టుల ఛైర్మన్ నోయిల్ టాటాస ్వయంగా అభ్యంతరం వ్యక్తంచేసినట్లు తేలింది. 120 బిలియన్ డాలర్ల గ్రూపులో టాటాట్రస్టులే 66.4శాతం వాటాలతో ఉన్న సంగతి తెలిసిందే. లవణం నుంచి సాఫ్ట్‌వేర్, సెమికండక్టర్స్, ఎయిర్‌లైన్స్ ఆటోమొబైల్స్ సర్వస్వం విస్తరించిన ఈగ్రూపులో ఇపుడు అత్యున్నత పదవిపై అంతర్గత పోరాటం పెరిగింది. సహజసాంప్రదాయం ప్రకారం టాటాసన్స్ వాటాదారులు, బోర్డు ఉన్నతస్థాయిలో ఉన్న ఛైర్మన్ వంటి వారికి పునర్నియామకం, లేదా పదవీకాలం పొడిగింపు వంటివి ఏడాదికి ముందే ప్రకటిస్తాయి. ఎందుకంటే గ్రూపు సుస్థిరత నిరంతరాకంగా కొనసాగేందుకు వీలుగా ముందుగానే ప్రకటిస్తారు. అంతేకాకుండా వచ్చే కొత్తవారికి స్థిరపడేందుకు ఆయన వ్యూహాలు అమలుచేసేందుకు వీలుగా తగినంత వ్యవధి ఉంటుంది. ఇపుడు తాజాగా నోయల్ టాటా అభ్యంతరం అనూహ్యమలును తిప్పింది. బోర్డు ఇందుక సంబంధించి సవరణ క్లాజ్‌లను ఉపయోగిస్తోంది. టాప్ ఎగ్జిక్యూటివ్‌లకు 65 కే రిటైర్‌మెంట్ వయసు అని చెపుతోంది. చంద్రశేఖరన్‌కు ఒకవేళ మూడోసారి వస్తే 2032వరకూ కొనసాగుతారు. అప్పటికి ఆయన వయసు 70 ఏళ్లు పూర్తవుతాయి.

ఇపుడు గతంలో రతన్ టాటాకు ఎదురయిన సవాళ్లే ఇపుడు ఎదురవుతున్నాయి. సైరస్‌మిస్త్రీని తొలగించిన తర్వాత రతన్‌టాటా తప్పనిసరిగా బోర్డులోకి వచ్చారు. ఇపుడు తాజాగా మళ్లీ అదేపరిస్థితి వచ్చింది. కీలకం నిర్ణయం తీసుకునేందుకు మరికొంత వ్యవది పట్టే అవకాశం ఉందని బోర్డు సభ్యుల అంచనా. టాటాసన్స్ నికర ఆదాయం కూడా క్షీణించింది. రూ.43,893 కోట్లనుంచి 2025లో రూ.26,231.74 కోట్లకు తగ్గింది. డివిడెండ్ ఆదాయం ఎక్కువగా టిసిఎస్‌నుంచే వస్తోంది. 36,149.05 కోట్లకు పెరిగింది.

బోర్డు ఈసారి ఎక్కువ డివిడెండ్‌ను కూడాప్రకటించింది. ప్రతి వాటాకు రూ.64,900 ప్రకటించింది. అంతకుముందు ఏడాది రూ.35 వేలుగా మాత్రమే ఉంది. ఈనిర్ణయాలు కూడా ఇపుడు బోర్డు ఛైర్మన్ పదవి ఎంపికలో కీలకం అవుతున్నట్లు అంచనా.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14